ఆదివారం వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం

నేటి మీ కపిల్ చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
10-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 279 పేజీలు: 16 వెల: 6.50


# పేదల ఇంటివద్దకే వైద్యసేవలు

**5 కోట్ల మంది ప్రజల హెల్త్ కార్డులు ఆన్‌లైన్**

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికే 'సంజీవని'**

**శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం**

**సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రం ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



ఆదివారం శంకర ఆస్పత్రిలో ఐ కేర్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్థంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రాబోయే రోజుల్లో ఆరోగ్యం విషయంలో ప్రపంచానికి ఎపి ఒక రోల్ మోడల్‌గా ఉంటుందనే అభిప్రాయాన్ని సిఎం చంద్రబాబు వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు శంకర్ కంటి ఆసుపత్రి చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం సంజీవని పథకాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది హెల్త్ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. ఈ పథకం ద్వారా ప్రతి పేదవాని ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకూ దాదాపు 32,000 వైద్య శిబిరాలను నిర్వహించి 30 లక్షల మందికి కంటి శస్త్రచికిత్సలు చేసిన ఘనత శంకర కంటి ఆసుపత్రికి దక్కుతుంది. భవిష్యత్తులో వైద్యసేవలను అందరికీ చేరువచేసే విధంగా కృషి చేస్తాం" అన్నారు. >>2


ఆదివారం పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయిన దృశ్యం

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**బీహార్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మంత్రి**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బిజెపి ఎన్నికల ప్రచార కర్త ధర్మేంద్ర ప్రధాన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాట్నాలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీహార్‌లో ఎన్‌డిఎ విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో ప్రధాన్ కీలక పాత్ర వహించారు. ఇప్పుడు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు. బీహార్‌లో మరోమారు ఎన్‌డిఎ సర్కారును గెలిపించేందుకు ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషిని మంత్రి లోకేష్ >>2

## ఎస్ఐ, కానిస్టేబుళ్ల భర్తీకి ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్‌ఇన్స్పెక్టర్(ఎస్ఐ) పోస్టుల భర్తీకి సంబంధించి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వాడ్రేవు వినయచంద్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసు శాఖలో స్పెషల్ పోలీసు విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అనుమతిని ఇవ్వాలని కోరుతూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ప్రభుత్వానికి లేఖ రాసారు. ఈ అంశాన్ని పరిశీలించిన తరువాత సిఎం చంద్రబాబు ఆర్థిక శాఖకు సంబంధిత లేఖను పంపించారు. ఈ శాఖ అన్ని >>2

## అమరావతిలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

**మొత్తం 3.50 కి.మీ దూరం**

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రాజధాని నుండి మహానగరం విజయవాడకి నేరుగా కనెక్టివిటి ఏర్పాటు చేసే చర్యల్లో భాగంగా దీనిని చేపట్టనున్నారు. మొత్తం 3.50 కిలోమీటర్ల దూరం కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇందులో అమరావతి నుండి విజయవాడ వైపు మొదటి ర్యాంపు 232 మీటర్ల దూరం ఉండనుంది. గుంటూరు వైపు నుండి అమరావతికివచ్చే రెండోర్యాంపు 280 మీటర్లదూరం నిర్మించనున్నారు. విజయవాడ నుండి అమరావతివైపు మూడోర్యాంపు 115 మీటర్లదూరం నిర్మిస్తారు. 2.46 కిలోమీటర్ల దూరం ఎలివేటెడ్ >>2


కుంకీ ఏనుగుకు ఆహారం తినిపిస్తున్న డి. సిఎం పవన్ కళ్యాణ్

## మియావకీ ఫారెస్ట్ ప్లాంటేషన్‌కు శ్రీకారం

**ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రం సందర్శన**

**కుంకీ ఏనుగుల ప్రదర్శనను తిలకించిన డి. సిఎం పవన్**

**కుంకీల బాధ్యత చూసే మావటీలకి రూ.50 వేలు బహుమానం**

**పలమనేరు, నవంబరు 9 ప్రభాతవార్త:** మదపుటేనుగుల దాడుల నుంచి పంట పొలా లను, మనుషులను రక్షించేందుకు ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చిన కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం సందర్శించారు. చిత్తూరు >>2

# దేశ వ్యాప్తంగా ఐసిస్ దాడులు?

**గుజరాత్‌లో ముగ్గురు టెర్రరిస్టులు అరెస్టు**

**నిందితుల్లో ఒకరు హైదరాబాద్ వాసి**



**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** గుజరాత్‌లో ఎటిఎస్ పోలీసులు చేబట్టిన యాంటిటెర్రరిస్ట్ ఆపరేషన్‌లో ముగ్గురు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టయ్యారు. ఈ సందర్భంగావీరినుంచి తుపాకులు, తూటాలు, రసా యన బాంబుల తయారీకి అవసరమైన సామాగ్రిని జప్తు చేశారు. అరెస్టయిన నిందితుల్లో ఒకడు హైదరాబాద్‌కు చెందిన ఎంబిబిఎస్ వైద్యుడు కావడం గమనార్హం. ఈ ముగ్గురు ఉగ్రవాదులు దేశ వ్యాప్తంగా పలు నగరాలలో ఉగ్రవాద దాడులకు కుట్రపన్నినట్లు గుజరాత్ పోలీసుల విచారణలో తేలింది.

మధ్య ప్రాచ్య దేశాలు, యూరప్, అమెరికాలో కొన్నేళ్ల క్రితం విధ్వంసాలు సృష్టించి అమాయకులను చంపిన ఐసిస్ ఉగ్రవాదుల కదలికలు భారత్ లో మళ్లీ కలకలంరేపాయి. ఐఎస్ఐ ఉగ్రవాదులు కొంతకాలంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్ కేంద్రంగా రహస్య కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు గుర్తించి దీనిపై గుజరాత్ పోలీసులకు సమాచారం అందించాయి. దీనిపై ఏడాదిగా నిఘావుంచిన గుజరాత్ యాంటిటెర్రరిస్టు స్క్వాడ్ (ఎటిఎస్) పోలీసులు ఆదివారం నాడు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ (35), ఉత్తరప్రదేశ్‌కు చెందన ఆజాద్ సులేమాన్ షేక్ (20), మహమ్మద్ సుహెల్ (23)లు అరెస్టయ్యారు. వీరి వద్ద నుంచి రెండు గ్లాక్ పిస్టళ్లతో పా టు ఒక బెరెటా పిస్టల్, 30 తూటాలు, బాంబుల తయారీ కోసం సేకరించిన నాలుగులీటర్ల ఆముదం నూనె, పది లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ క్యాన్‌ను జప్తు చేశారు. కాగా ఈ ముఠాకు హైదరాబాద్ వైద్యుడు నాయకుడుగా తేలింది. రసాయన బాంబులను తయారు చేయడంలో ఇతను సిద్ధహస్తుడుగా తేలింది. ఇతను చైనా నుంచి ఎంబిబిఎస్ పట్టా తీసుకున్నట్లు గుజరాత్ ఎటిఎస్ పోలీసులు తేల్చారు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అబూ ఖాజా తన దేశ ంతో ఆసియా దేశాలలో కార్యకలాపాల కోసం ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ కొరసాన్ ప్రావిన్స్ (ఐఎస్‌కెపి) పేరిట ఓ సంస్థను స్థాపించి ఉగ్రవాద కార్యకలాపా లు సాగిస్తున్నాడు. ఈ సంస్థలో ఆఫ్ఘనిస్తాన్‌తో పాటు పాక్‌కు చెందిన యువకులు వున్నారని గుజరాత్ ఎటిఎస్ పోలీసుల విచారణలో తేలింది. మొ దట పక్కా సమాచారంతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను అరెస్టు చేయగా అతని సెల్‌ఫోన్‌లోని సమాచారం ఆధారంగా యుపికి చెందిన మిగతా ఇద్దరిని పట్టుకు న్నారు. కాగా పట్టుబడ్డ ముగ్గురు నిందితులు పాకిస్తాన్ సరిహద్దులో గల రాజస్తాన్‌లో పోలీసుల నిఘా తక్కువగా వుండే ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా పాక్ నుంచి ఆయుధాలు తెప్పిస్తున్నట్లు తేలింది. అక్కడి నుంచి అహ్మదాబాద్, ఢిల్లీ, లక్నోలకు వీరు ఆయుధాలను సర ఫరా చేసినట్లు తేలింది. ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. కాగా గుజరాత్‌లో ఈ ఏడాది ఐసిఎస్ ఉగ్రవాదు లు అరెస్టవడం ఇది రెండవసారి గత జూలై నెలలో ఒక మహిళ సహా నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టయ్యారు. గుజరాత్‌లో అరెస్టయిన ఉగ్రవాదుల్లో ఒకడు హైదరాబాద్ వాస్తవ్యుడు అవడంతో హైదరాబాద్‌లో కలకలం రేగింది. దీనిపై సిటీ పోలీసులు ఆరా తీస్తున్నారు. గుజరాత్ పోలీసులతో మాట్లాడి అతని వివరాలు సేకరించి అతని కుటుంబం గురించి ఆరా తీస్తున్నారు. ఈ వైద్యుడితో పాటు ఇతని అనుచరులు ఇద్దరిపై హైదరాబాద్‌లో ఏమైనా కేసులున్నాయేమోనని ఆరా తీస్తున్నారు. కాగా డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ నగర శివార్లలోని రాజేంద్రనగర్‌లో గల ఫోర్ట్ వ్యూ కాలనీలో వుంటున్నట్లు తేలడంతో అతనుండే ఇంట్లో ఆదివారం రాత్రి పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని పత్రాలను పోలీ సులు జప్తు చేసినట్లు తెలిసింది.

## నేడు కేబినెట్ భేటీ

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరుగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చజరిగే అవకాశ మున్నట్లు తెలిసింది.

ముఖ్యంగా ఈనెల 14,15 తేదీల్లో విశాఖ పట్టణంలో జరుగనున్న సిఐఐ సమ్మిట్ విజయవంతం చేయడం, పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి తీసుకువచ్చే అంశంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

అలాగే ఈనెల8న జరిగిన ఎస్ఐపిబిలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రి వర్గ సమావేశంలో ఆమోదం తెలపడం, గ్రామ వార్డు సచివాలయాలను విజన్ యూని ట్‌లుగా ఉపయోగించుకోవాలని కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించిన సిఎం, ఇందుకుసంబంధించిన కార్యాచరణ గురించి మంత్రివర్గ సమావేశంలో మంత్రులకు దిశా నిర్దేశం చేసే అవకాశమున్నట్లు సమాచారం.

వీటితో పాటు మొంథా తుపాన్‌లో జనాభానష్టం లేకుండా నియంత్రించడం, నష్టాన్ని తగ్గించ గలగడం లాంటి అంశాలను కూడా చర్చించే అవకాశం ఉంది.

మంత్రి వర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులకు మార్గనిర్దేశనం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సద్దుమణిగిన ప్రచారం

**బీహార్‌లో 122 నియోజకవర్గాల్లో రేపు పోలింగ్**

**వివిధ రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ సీట్లకు ఉపఎన్నికలు**

**గెలుపుపై అన్ని పార్టీల ధీమా.. 14న ఫలితాలు**

**న్యూఢిల్లీ, నవంబరు 9:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 8 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఉప ఎన్నికకు సంబంధించి ఆదివారం సాయంత్రం 5గం.లతో ప్రచారం ముగిసింది. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోట, అంటా(రాజస్థాన్), ఘాట్‌షిలా (జార్ఖండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), టర్న్ టరన్ (పంజాబ్), దంపా (మిజోరం), నుపాడ (ఒడిశా) అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉప ఎన్నికతోపాటు, బీహార్‌లో రెండో విడతలో 122 అసెంబ్లీ నియోజకవర్గాలలో మంగళవారం పోలింగ్ జరుగనుంది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి ఈ నెల 11న 20 జిల్లాల పరిధిలోని మిగతా 122 సీట్లకు ఓటింగ్ జరగనుంది. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈసారి అధికార ఎన్‌డిఎ, మహాకూటమి మధ్య గట్టిపోటీ నెలకొంది. అధికార, ప్రతిపక్ష కూటములు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఎన్‌డిఎ తరఫున ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, పలువురు బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిరంగసభల్లో పాల్గొన్నారు. మహాకూటమి నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రియాంకా గాంధీ, ఆర్‌జెడి అగ్రనేత, మహాకూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో బీహార్‌తోపాటు ఆయా ప్రాంతాల్లో మంగళవారం పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే పోలింగ్‌కు సంబంధించిన యంత్ర సామాగ్రిని ఎన్నికల నిర్వహణ అధికారులు, పోలింగ్ సిబ్బందికి అందజేశారు. సోమవారం సాయంత్రానికల్లా తమతమ పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు.



10-11pg2exHMNWJQE.qxd/p:10-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1





ఆదివారం అంగోలాలోని లువాండ చేరిన రాష్ట్రపతి ముర్ముకు అక్కడి సైనికాధికారులు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# ఫారెస్ట్ ప్లాంటేషన్‌కు శ్రీకారం

>> జిల్లా, పలమనేరు నియోజకవర్గం, ముసలమడుగు వద్ద ఉన్న శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ఆయన ఏనుగుల శిక్షణ, సంరక్షణ తదితర అంశాలను స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులతోపాటు గతంలో ఇదే శిక్షణ కేంద్రంలో ఉన్న మూడు కుంకీలు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాయి. శిక్షణలో కుంకీ ఏనుగులు చూపుతున్న మెలకువలు, ఇటీవల జరిగిన ఆపరేషన్ల తీరును అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. క్రమబద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్ కళ్యాణ్‌కి సెల్యూట్ చేశాయి. అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకువచ్చేది ఏనుగుల చేత ప్రదర్శింపజేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపు టేనుగుల గుంపు, నివాసాలు, పంట పొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్యక్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ఓ ప్రత్యేకంగా మత్తు ఇచ్చి వాటి కోపాన్ని ఎలా అణిచివేస్తారు అన్నది మావటీలు పవన్ కళ్యాణ్‌కి చూపించారు. మత్తు ఇచ్చే ఇంజెక్షన్ గన్‌ను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు చేసిన ప్రదర్శనలు ఉప ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏనుగులకు ఆయన స్వయంగా బెల్లం ఆహారం అందించారు. అనంతరం గజరాజుల ఆశీర్వచనం తీసుకున్నారు.

**ముసలమడుగు ఏనుగుల క్యాంపు ప్రారంభోత్సవం**

అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ముసలమడుగులో ఏర్పాటుచేసిన నూతన ఏనుగుల క్యాంపును డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాదిరాయి వేశారు. సౌరశక్తితో పనిచేసే వేలాడే అటవీ ఏనుగుల నిరోధక కంచె నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమిపూజ చేశారు.

**మియావకీ తరహా ప్లాంటేషన్‌కి శ్రీకారం**

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచడం ద్వారా అడవిని పెంపొందించే మియావకీ తరహా ప్లాంటేషన్‌కు, ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్ర వద్ద డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఉసిరి మొక్కను నాటి పవన్ కళ్యాణ్ ఈ దట్టమైన అడవుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీటరకు ఒక్కటి చొప్పున నాటిన మియావకీ ప్లాంటేషన్‌ను స్వయంగా మొబైల్‌లో వీడియో తీసుకున్నారు. మధ్యన పొదలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**మావటీలకి ఉప ముఖ్యమంత్రి రూ.50 వేలు బహుమానం**

కర్ణాటక ప్రభుత్వం నుంచి కుంకీ ఏనుగులను స్వీకరించేటప్పుడు వీటిని జాగ్రత్తగా చూసుకుంటామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ విధంగానే పలమనేరు ఎలిఫెంట్ క్యాంపులో మావటీలు.. కుంకీల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు. వారి పని తీరు మెచ్చుకుంటూ, పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు రూ.50 వేలు బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, అనంతపురం, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్లు యశోద బాయి, చిత్తూరు డిఎఫ్ఓ సుబ్బురాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్‌పై దాడులకోసం పాక్‌లో రహస్య ఆర్మీ!

**న్యూఢిల్లీ, నవంబరు 9:** భారతదేశంలో దశాబ్దాలుగా జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల వెనుక పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)లోని ఓ రహస్య విభాగం కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఎస్-1 అనే కోడ్ పేరుతో పనిచేస్తున్న ఈ యూనిట్, 1993 ముంబై వరుస పేలుళ్ల నుంచి ఇటీవల జమ్మూకశ్మీర్‌లోనిపహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వరకు అనేక దుశ్చర్యలకు సూత్రధారి అని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఎస్1 అంటే సబ్ వెర్షన్ 1. పాకిస్థాన్‌లో సరిహద్దు ఉగ్రవాదాన్ని నడిపించే అతిపెద్ద శక్తి ఇదేనని తెలుస్తోంది. ఈ రహస్య విభాగానికి పాకిస్థాన్ సైన్యానికి చెందిన ఒక కల్నల్ స్థాయి అధికారి నాయకత్వం వహిస్తుండగా, గాజీ 1, గాజీ 2 అనే కోడ్ పేర్లతో ఇద్దరు అధికారులు క్షేత్రస్థాయి ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. ఇస్లామాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ యూనిట్ కార్యకలాపాలకు అవసరమైన నిధులను ఎక్కువగా మాదకద్రవ్యాల విక్రయం ద్వారానే సమకూర్చుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎస్1 యూనిట్‌లోని సిబ్బంది అన్ని రకాల బాంబులు, ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ల (ఐఇడి) తయారీలో నిపుణులు. చిన్నపాటి ఆయుధాలను వాడటంలోనూ వీరికి పూర్తి నైపుణ్యం ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని చాలా ప్రాంతాలకు సంబంధించిన సమగ్రమైన మ్యాప్‌లు వీరి వద్ద ఉన్నాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

గత 25యేళ్లుగా ఈవిభాగం చురుగ్గా పనిచేస్తున్నప్పటికీ, దీని పూర్తి కార్యకలాపాల స్వరూపాన్ని భారత భద్రతా ఏజెన్సీలు ఇటీవలే డీకోడ్ చేయగలిగాయి. కేవలం భారత్‌లో దాడులు చేయడమే లక్ష్యంగా పనిచేసే ఎస్-1, పాకిస్థాన్‌లోని జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి అన్ని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగిఉంది. ఈ యూనిట్ సిబ్బంది ఉగ్రవాద శిక్షణా శిబిరాల్లో పొడవాటి గడ్డాలు పెంచి, స్థానిక సంప్రదాయ దుస్తులు ధరించి ఉగ్రవాదులతో కలిసిపోతారు. తాము ఎస్-1 విభాగానికి చెందిన వారమన్న విషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచుతారు. శిక్షణ తీసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు కూడా తమ ట్రైనర్లు ఎవరనేది తెలియకుండా జాగ్రత్త పడతారు. గడిచిన రెండు దశాబ్దాల్లో ఎస్1 వేలాది మంది ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# పేదల ఇంటివద్దకే వైద్యసేవలు

>> **దృష్టిని ప్రసాదిస్తూ మానవాళికి అద్భుతమైన సేవ..**

మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతుంది కాబట్టే....కంచి పీఠం దేశ వ్యాప్తంగా కంటి ఆస్పత్రులను స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆది నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది. అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్వహించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుండగా 2,576 పడకలు ఉన్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2003 నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 9లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థ్యంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. శంకర యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ 'గిఫ్ట్ ఆఫ్ విజన్' కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శనమని సిఎం చంద్రబాబు కొనియాడారు.

**పేదలకు సేవ చేసే సంస్థలకు ఎల్లప్పుడూ సహకారం..**

జగద్గురు శ్రీఆదిశంకరాచార్య ఆకాంక్ష ... ఉచితంగా పేదరికంలేని సమాజమేలక్ష్య ... గంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ. రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి శంకర కంటి ఆస్పత్రిసేవలను స్వాగతిస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు.

**కంచి కామకోటి పీఠం సేవలు అద్భుతం..**

ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగానూ పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోందన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సిఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసు కున్నారు. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీకి సిఎం చంద్రబాబు నాయుడు ముకుళిత హస్తాల నమస్కరించి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం సిఎం చంద్రబాబుకు శాలువా తంజావూరు పెయింటింగ్‌ను ఆస్పత్రి నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ

>> అభినందించారు. బీహార్‌లో మరోమారు ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు కాగలదన్న నమ్మకాన్ని లోకేష్ వ్యక్తంచేశారు. ఇక ఆయన మీడియాతో మాట్లాడుతూ బీహార్ బిజెపి ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. 'గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బిజెపి గెలుపులో ప్రధాన్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్, కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

## డిసిఎం పవన్ కాన్వాయ్ తగిలి మహిళకు గాయాలు



**పలమనేరు, నవంబరు 9, ప్రభాతవార్త:** చిత్తూరుజిల్లా పలమనేరులో కుంకీ ఏనుగుల శిక్షణకార్యక్రమంలో పాల్గొన్న డిసిఎం పవన్ కళ్యాణ్ తిరుగుప్రయాణంలో కాన్వాయ్‌లో కారు ఓ మహిళకు తగిలింది. ఆదివారం ఉదయం ఏకంగా ఆ కారుచక్రం మహిళ కాలుపై వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. పలమనేరు పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. పవన్ తిరుగుప్రయాణంలో ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున గుమికూడారు. అక్కడ వారినిపోలీసులు అదుపుచేయలేక హేమలత అనే మహిళకు తగిలి కాలుకి బలమైనగాయాలయ్యాయి. సెక్యూరిటీ సిబ్బంది తోసేయడంతో ఆమె కాలు విరిగింది. పలమనేరు ఆస్పత్రిలో ఆమె కాలుకి శస్త్రచికిత్స చేసివైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## ఉత్తర్వులు జారీ

>> అంశాలను క్షుణంగా పరిశీలించిన మీద ఎస్ఐ పోస్టులు 26, కానిస్టేబుళ్ల పోస్టులు 291 ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతినిస్తూ జీవో జారీ చేసింది. ఇక పోలీసు శాఖ ఈ దిశలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

10-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
షష్ఠి రా.10.13
పునర్వసు సా.6.54, విశాఖ కార్తె
వర్జ్యం : రా.2.44-తె.4.18
దు.ప.12.16-1.02
2) మ.2.33-3.19
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. మిత్రులతో ఏర్పడినమాట పట్టింపులు తీరుతాయి.

**వృషభం:** ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు.

**మిథునం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు పొందుతారు వస్తులాభం. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**కర్కాటకం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**సింహం:** ఋణబాధల నుండి విముక్తి పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది.

**కన్య:** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**తుల :** పొదుపు పథకాలు విజయ వంతంగా పూర్తిచేస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. గృహం కొనుగోలు యత్నాలు చేస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయోదాయకం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం:** రాజకీయ రంగాలలోని వారికి ప్రభుత్వ పరంగా ఆహ్వానాలు అందుతాయి. కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**కుంభం:** ముఖ్య వ్యవహారాలన్ని గౌరవ మర్యాదలకు, ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు. సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**మీనం:** మీ శత్రు వర్గం యొక్క పురోగతి తాత్కాలికమేనని గుర్తించండి. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించవచ్చు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం పెదకాకాని శంకర ఆసుపత్రిలో శ్రీ విజయేంద్ర సరస్వతిస్వామి ఆశీస్సులు తీసుకుంటున్న సిఎం చంద్రబాబు

# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం!

>> కారిడార్ ఏర్పాటు చేస్తారు. దీనిలో రైల్ ఓవర్ బ్రిడ్జి 99.6 మీటర్లు ఉండనుంది. మొత్తం ప్రాజెక్టులో ఒక మేజర్, ఒక మైనర్ వంతెనలు ఉండనున్నాయి. రెండోచోట్ల వాహనాలకు వీలుగా అండర్‌పాస్‌లు కల్పిస్తారు. ఒకచోట ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్ నిర్మించనున్నారు. ఉండవల్లి సమీపంలోని కొండవీటి వాగు లిఫ్ట్ సమీపంలో ప్రారంభమయ్యే ఈ కారడార్ మణిపాల్ ఆస్పత్రి వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారితో కలవనుంది. ఈ మేరకు ఆర్వీ అసోసియేట్స్ రూపొందించిన మాస్టర్‌ప్లానులో పొందుపరిచారు.

దీని ప్రకారం ఉండవల్లి సమీపంలోని కొండవీటివాగు లిఫ్టు సమీపంలో ఉన్న గుంటూరు పంపింగ్ స్టేషన్ ట్యాంకు వెనుకభాగం నుండి కారిడార్ ప్రారంభమవుతుంది. ఇక్కడ దీనికి జంక్షన్ ఏర్పాటు చేయనున్నారు. అక్కడ నుండే రెండోవైపు ప్రస్తుతం కొండవీటివాగుకు కృష్ణాపశ్చిమ కాలువ దగ్గర నిర్మించిన గేట్ల పక్కనే మరో స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనికోసం ఇటీవల పిల్లర్లు కూడా వేశారు. ఈ బ్రిడ్జి కెఎల్‌రావు కాలనీ వైపు పాత జాతీయ రహదారిపై దిగుతుంది. దీనికోసం అక్కడ నివాసాలు ఖాళీ చేయాలని ఇటీవల మున్సిపల్ అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. కృష్ణా పశ్చిమ కాలువపై ఉండవల్లి వద్దనున్న వంతెన మీదుగా నిర్మాణం జరుగుతుంది. సీతానగరం కొండకు దక్షి ణ భాగానికి ఆనుకుని బోట్‌యార్డు మీదుగా. కొల్‌కతా చెన్నై ట్రంక్‌రైల్వే లైను దాటుకుని కారిడార్‌ను నిర్మించనున్నట్లు మాస్టర్ ప్లానులో చూపించారు. దీనికోసం అక్కడ ఆర్ఓబి నిర్మించనున్నారు. అనంతరం ఎన్‌టిఆర్ కట్టమీదుగా మణిపాల్ ఆస్పత్రి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై కలుపనున్నారు. దీనికోసం అక్కడ ట్రంపెట్ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు త్రీఆర్మ్ రోడ్డు నిర్మిస్తారు. దీనిలో ఒకటి విజయవాడ వైపుకు, రెండోది గుంటూరువైపుకు అనుసంధానం చేయనున్నారు.

# రాష్ట్రానికి అతిపెద్ద ఆర్థిక వనరు వ్యవసాయమే: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతు సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబు మీడియాతో నేడు ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం ఇతర అంశాలపై మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు, రాష్ట్రానికి,దేశానికి వ్యవసాయమే అతిపెద్ద ఆర్థిక వనరు అనే విషయం ప్రభుత్వం విస్మరించదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. రైతుకు ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరగాలి. 2014-2019 మధ్య కాలంలో వ్యవసాయ రంగం జిఎస్‌డిపిలో 16.6 శాతం వృద్ధి రేటు సాధించింది. గత ఐదేళ్ల పాలనలో 10 శాతానికి తగ్గిపోయింది. 2024-25లో 15.45 శాతానికి పెంచాం. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు రోడ్డున పడ్డారు. రబీలో 48 లక్షల ధాన్యం కొనుగోలుకు రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లించి రూ. 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు క్లియర్ చేశాం. 2024 -25లో 55 లక్షల 79 వేల టన్నుల ధాన్యాన్ని రూ. 12,857 కోట్లకు కొనుగోలు చేశాం. 8 లక్షల రైతులకు 24 గంటల్లోనే వారి అకౌంట్లకు నగదు జమ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో టెక్నాలజీ వినియోగించి ఇటీవల తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. విపత్తుల్లో నష్టపోయిన రైతులకు 2014-19లో హెక్టారుకు రూ. 20 వేలు అందిస్తే గత ప్రభుత్వం దాన్ని రూ. 17 వేలకు తగ్గించింది. ఎన్డీయే ప్రభుత్వం రాగానే రూ. 25 వేలకు పెంచాం. మూడేళ్లు పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టినవారు విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 95 శాతం పంట బీమా చెల్లించాం. మామిడికి రూ. 240 కోట్లు అదనంగా గిట్టుబాటు ధర ఇచ్చాం. పొగాకుకు రూ. 273 కోట్లు ఖర్చుచేశాం. కోకోరైతుకు రూ. 14 కోట్లు ఇచ్చాం. కాఫీకి 50 కేజీల చొప్పున ఎకరాకు రూ. 5 వేలు ఇచ్చాం. మిర్చికి రూ. 130 కోట్లు, టమాటాకు రూ. 12 కోట్లు, ఉల్లి దెబ్బ తిన్న చోట హెక్టారుకు రూ. 50 వేల చొప్పున రూ.100 కోట్లు వ్యయం చేశామని ముఖ్యమంత్రి వివరించారు. సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయి. గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశాం. రాయలసీమలో కరువును జయించాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ, మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కౌలు రైతులు అధైర్యపడొద్దు. ఆత్మహత్యలు చేసుకోవద్దు. అన్ని విధాలా ఆదుకుంటాం. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూచించారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి, ఎగుమతులకు అనుగుణంగా ఉన్న పంటలనే సాగు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. పంటల డిమాండును ముందే అంచనావేసి అందుకు అనుగుణంగా సాగుచేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసామన్నారు.రైతులు ప్రధానంగా కేంద్రం ప్రారంభించిన పూర్వోదయ పథకాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చంద్రబాబు శనివారం చర్చించారు. పూర్వోదయ మిషన్‌లోభాగంగా వ్యవసాయ అనుబంధరంగాల్లో రూపొందించాల్సిన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలి. ప్రధాన పంటలతో పాటు అంతరపంటల ద్వారా కూడా రైతుల ఆదాయం రెట్టింపు చేయొచ్చు. మన వాతావరణంలో పండించగలిగే పంటల్ని అధ్యయనంచేసి, వాటిపై రైతులకు అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి రైతునూ పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు.. ఈ విధంగా చేసినట్లయితే ఏ విధమైన పంటనష్టం వాటిల్లదని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈమేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని అన్నారు. వీటికి కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. ఉద్యానరంగ రైతులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇలా అందరికీ కలిసొచ్చేలా ఓ వర్క్‌షాప్ నిర్వహించే ఆలోచన జరుగుతుందన్నారు. అన్ని రకాలైన ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలన్నారు.,.

రాష్ట్రంలో ఆక్వాకల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రణాళికను సిద్దం చేస్తున్నట్లు సీఎం తెలిపారు.ఆక్వా ఉత్పత్తుల సాగు అంతకు రెట్టింపయ్యేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతు సేవాకేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి, రైతులకు అవగాహన కల్పించేలా కేంద్రాల్లోని సిబ్బందిని సన్నద్ధం చేయాలన్నారు.

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్9:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. బరిలో ఉన్న అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేందుకు ఇక ఓటరు తీర్పే మిగిలి ఉంది. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మొత్తం 58 మంది పోటీ పడుతున్న ఈ ఉపఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. సాధారణ ఎన్నికల్లో కంటే ఈ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈనెల 11న జరిగే పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికలఅధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరిగాయి. కాంగ్రెస్ తరఫున సిఎం ఎ.రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలంతా విస్తృతంగా ప్రచార చేశారు. బిఆర్‌ఎస్ నుంచి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం చేశారు. బిజెపి నుంచి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు,నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు.

# బీహార్ అభివృద్ధికి యువత ఎన్డీయేను గెలిపించాలి

**గుంటూరు, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది. బీహార్ సర్వతో ముఖాభివృద్ధికి మరోమారు బీహార్ యువత ఎన్డీయేను గెలిపించాల్సిందిగా ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నా వెళ్లిన లోకేష్... అక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుతమైన భారతీయుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్‌లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైందన్నారు. బీహార్ యువత మరోమారు ఎన్డీయేని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చానని తెలిపారు. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్డీయేని గెలిపించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో 'ఒక్క ఛాన్స్' పేరుతో వైఎస్సార్సీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. దానివల్ల మారాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని బీహార్ యువతకు విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు.

బీహార్ అభివృద్ధి కోసం ఎన్డీయేను మరోమారు గెలిపించాలని, బీహార్‌లో మూడు కారణాల వల్ల ఎన్డీయేని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. లీడర్ షిప్ ట్రాక్ రికార్డు - స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్డీయేని గెలిపించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీహార్ రూపురేఖలు మార్చేశారని, బీహార్‌లో నాని (నరేంద్ర మోడీ జీ, నితీష్ కుమార్ జీ) నాయకత్వం ఉందన్నారు. ఎపిలో నరేంద్ర మోడీ, నాయుడు నాయకత్వం ఉందని తెలిపారు.

విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారని, ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దదని పేర్కొన్నారు. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ఆయన లక్ష్యమన్నారు. రెండో విషయానికొస్తే... డబుల్ ఇంజన్ సర్కారు - బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల

## 'ఒక్కఛాన్స్' పేరుతో ఎపి నష్టపోయింది

**బీహార్‌లో అటువంటి పరిస్థితి రావద్దు: మంత్రి లోకేష్**

కేంద్రబడ్జెట్‌లో భారీగా నిధులు లభిస్తున్నాయని. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోందన్నారు. అంతేగాక కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారమేర్పడుతుంది. చివరగా మూడో కారణం..ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యమన్నారు. గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయని, బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారని, అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తు న్నారన్నారు. బీహార్‌లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోందని, ఆచరణ సాధ్యం కాని హామీలను బీహార్ యువత నమ్మవద్దన్నారు. ఎన్డీయే భాగస్వామిగా చెబుతున్నామని. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారతజాతి బలోపేతమవుతుందన్నారు. ప్రధాని మోడీ బీహార్ రూపురేఖలు మార్చేశారన్నారు. సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూఖ్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీష్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్'పై అధికారులకు శిక్షణ

## రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) - 2026 అమలు కోసం ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్ తెలిపారు. ఆయన అన్ని జిల్లాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ప్రధాన ఎన్నికల అధికారి, సాంకేతిక బృందంతో కలిసి 2022 రోల్‌తో 2025 ఓటర్ల మ్యాపింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎపి స్వాన్ నెట్‌వర్క్ ద్వారా ఇఆర్‌ఓఎస్, ఎఇఆర్‌ఓఎస్, బిఎల్‌ఓలు, సూపర్ వైజర్లకు సంబంధిత ఇఆర్‌ఓ/ఎఇఆర్‌ఓ కార్యాలయాల నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 11, 12, 13, 14 తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. 11న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు, 12న కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, ఎన్‌టిఆర్, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాలకు, 13న గుంటూరు, బాపట్ల,పల్నాడు, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, 14న కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎన్నికల అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో ఆయా ఎన్నికల అధికారులు వారివారి స్థానాల్లో తప్పనిసరిగా వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని వివేక్ తెలిపారు.

10-11Pg3exHMNWJQE.qxdo/p:10-11Pg3exHMNWJQE.qxd 1/1/02 7:42 AM Page 1



# మాజీ పోలీసు అధికారుల చుట్టూ పరకామణి వివాదం!

### నేడు సిఐడి విచారణకు ఇద్దరు సిఐలు, ఒక ఎస్‌ఐ

### కర్త,కర్మ,క్రియలెవరనేది నేడు వెలుగుచూసే అవకాశం



**తిరుపతి,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవునికి భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించే తిరుమలలోని పరకామణిలో 2023లో విదేశీకరెన్సీ చోరీ కేసు వివాదంలో ఇప్పుడు పూర్వ తిరుమల పోలీస్ అధికారులను సిఐడి విచారణ చేయనుంది. ఈ చోరీ కేసులో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత నిందితుడ్ని అరెస్టుచేయకుండా 41ఎ నోటీస్ ఇచ్చి పంపడం వెనుక ఉన్న కారణాలు ఏంటనే కోణంలో విచారణ సాగనుందనేది తెలుస్తోంది. సాధారణంగా చిన్నదొంగతనం చేస్తేనే నిందితుడ్ని అరెస్ట్‌చేసి జైలుకు పంపే పోలీసుఅధికారులు ఏకంగా టిటిడి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేసిన కేసులో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించాల్సి వచ్చిందనేది ఇప్పుడు సర్వత్రా అనుమానం వ్యక్తమవుతోంది. దీంతో అప్పట్లో టిటిడిలో ఉన్న ఓ ఉన్నతాధికారి, సివిఎస్‌ఒ, పరకామణి ఏవిఎస్‌ఒలతోబాటు గతంలో తిరుమల వన్‌టౌన్ సిఐగా పనిచేసిన జగన్మోహన్‌రెడ్డి, టూటౌన్ సిఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ లక్ష్మీరెడ్డిలను హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. నేడు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి గృహంలో పోలీస్ అధికారులను సిఐడి పలు ప్రశ్నలు సంధించి సమాచారం రాబట్టనుంది. నిందితుడైన సివి రవికుమార్ చోరీచేస్తూ పట్టుబడిన ఉదంతంలో గత ఏవిఎస్‌ఒ సతీశ్‌కు మార్ లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకోవడం వెనుక దాగివున్న అసలు కథను ఇప్పుడు గుట్టు విప్పడానికి చూస్తున్నారు. గత రెండురోజుల క్రిందట నిందితుడు సివి రవికుమార్ అతని కుటుంబసభ్యులను సమగ్రంగా సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీ,డిఎస్పీల బృందం వేర్వేరుగా విచారణ చేపట్టి అనేక కోణాల్లో సమాధానాలు రాబట్టింది. ఆ సమాధానాలతో ఇప్పుడు పోలీస్ అధికారులను విచారణ చేస్తున్నారు.ఇప్పటికే రవికుమార్ వినియోగించిన సెల్‌ఫోన్‌నంబర్‌పై ,అతని కుటుంబసభ్యుల ఫోన్‌కాల్స్‌పై, వాట్సాప్ ఛాటింగ్‌లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాల వివరాలు, ఆస్తుల క్రయవిక్ర యాలకు సంబంధించిన అన్ని రికార్డులను సిఐడి స్వాధీనం చేసుకుని పరిశీలిస్తోంది. 2023లో హుండీకి సమర్పించుకునే విదేశీ కరెన్సీని రవికుమార్ చేతివాటం చూపి చోరీచేశాడనే కోణంలో గత ఏవిఎస్‌ఓ ఫిర్యాదుపై నమోదైన 24/2023 ఎఫ్ఐఆర్ కేసును తిరిగి పునర్విచారణ చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. అలాగే పూర్వ ఏవిఎస్‌ఓ సతీశ్‌కు నోటీసులు పంపి విచారణ చేయడానికి సిఐడి రంగం సిద్ధం చేసుకుంటోంది. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగించి రాజీచేసుకున్నారనేది ,తదనంతరం జరిగిన లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, ఎవరికి ఎంత ముట్టిందనేది ఇప్పుడు సిఐడి నిగ్గుతేల్చాల్సిన విషయం. ఏళ్లతరబడి పరకామణిలో పనిచేసిన రవికుమార్ ఎంత కాలంగా ఈ తతంగం నడిపించాడు, భారీ మొత్తంలో దేవుని సొమ్మును చోరీచేసికెళ్ళాడనేది రెండవవిడత విచారణలో తేల్చనున్నారు. నేడు పోలీస్ అధికారులను విచారణ చేయనున్న సిఐడి బృందం ఆ తరువాత కేసు రాజీ వెనుక ఉన్న పాత్రధారులు ఎవరనేది, ఏమేరకు చేతులుమారి, ఎందరు లబ్ధిపొందారనేది తేలిపోనుంది. తీగలాగితే డొంక కదలనుందనేది టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.

# ఇళ్ల దరఖాస్తులకు గడువు 30 వరకు పొడిగింపు

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సొంతిల్లు లేని పేదలకు శాశ్వత గృహాలను అందించే క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత కలిగిన వారికి ఇళ్లు మంజూరు చేయడానికి వీలుగా దరఖాస్తు గడువును మరింత పొడిగించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. దీనిలో భాగంగా వీటికి అదనపు సాయం ప్రకటించింది. మరోవైపు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఇళ్లకి అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. దీనికి తొలుత కేంద్రం ఈనెల 5 వరకు మాత్రమే గడువు ఇచ్చింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ కోరిక మేరకు నెలాఖరు వరకు పొడిగించింది. తద్వారా మరో మూడు వారాలపాటు దరఖాస్తుకు అవకాశం ఉంది. దీనివల్ల మరింత మందికి మేలు జరగనుంది. ఈ పథకంలో అర్బన్, మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఉన్న వారికి కేంద్రం తోపాటు, రాష్ట్రం కలిపి రూ. 2.89 లక్షలవరకు ఇస్తున్నాయి. ఇందులో ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ నిధులు కలిపి ఉన్నాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి కేవలం రూ. 1.59 లక్షలు మాత్రమే వస్తుంది. పీఎంఏవై ద్వారా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోడానికి సిద్ధంగా ఉన్నవారి వివరాలను యాప్‌లో నమోదు చేయిస్తున్నారు.ప్రభుత్వం గడువు పెంచడంతో అర్హులైన వారందరికీ మేలు జరుగుతుంది. ఇది కాకుండా గ్రామీణ పరిధి కింద ఇళ్లు నిర్మించుకోడానికి 298 మంది సిద్ధంగా ఉన్నారు. యూపీఏ కింద దరఖాస్తు చేసుకున్నవారికి అనుమతులు రావాల్సి ఉంది. అర్హత కలిగి ఉన్న ఎవరన్నా పీఎంఏవైను సద్వినియోగం చేసుకోవచ్చు. ఎలాంటి పరిమితులు లేవు. అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తులను గృహ నిర్మాణ సంస్థ, సచివాలయాల్లో అందించవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ఇళ్ల లేని పేదలు సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను కలిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. సొంత స్థలంలో ఇంటి పట్టా తీసుకుని ఉండాలి. లేదంటే ఈనెలాఖరులోపు అందించేలా ఉండాలి. నివాస స్థలంలో లబ్ధిదారు ఫొటో తీసుకోవాల్సి ఉంటుంది. ఇళ్లు లేనట్లు, ఉన్నట్లయితే పాడైపోయిన ఇంటి ఫొటో జత చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగత వివరాల కింద పేరు, లింగం, ఆధార్ కార్డు నంబర్, చరవాణి నంబరును పూరించాలి. బ్యాంక్ ఖాతా నంబర్, పేరు నమోదు. నరేగా జాబ్ కార్డు నంబరు వివరాలు అందించాలి. ఆధార్ నంబర్‌ను ఉపయోగించే అధికారం ఇవ్వడానికి సమ్మతి పత్రం అప్‌లోడ్ చేయాలి. పీఎంఏవై ఐడీ, ప్రాధాన్యత ఎంపికను ఉపయోగించాలి. ఆపై నమోదు చేసుకోవడానికి ఎంచుకోండి అనే ఐచ్ఛికం వద్ద క్లిక్ చేయడం. ఈ ప్రకియను ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా పూర్తి చేసుకునే సౌలభ్యం ఉంటుంది.

# ఆరోగ్య ఆంధ్రా సాకారానికి ప్రభుత్వం కృషి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ: రక్త నాళాల జబ్బులపై అవగాహన అవసరం

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వ్యాధులు గురించి, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే ఆనందంగా స్వర్ణాంధ్రను సాధించవచ్చని తెలిపారు. వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాస్క్యులర్ వాక్ థాన్ ను ఆదివారం నగరంలో నిర్వహించారు. విజయవాడ గవర్నర్ పేట ఐఎంఏ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా విచ్చేసారు. వాక్ థాన్ ను ప్రారంభించారు. ఈ వాక్ బీఎస్ ఎన్ఎల్ ఆఫీస్ వరకు అక్కడి నుంచి తిరిగి ఐఎంఏ హాల్ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాస్క్యులర్ వ్యాధులు, సర్జరీలు గురించి అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. వాస్క్యులర్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కలిగే ఇబ్బందులు గురించి వాక్ థాన్ ద్వారా వివరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవగాహన




వాస్క్యులర్ వాక్‌థాన్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

కల్పిస్తే వారు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు దీని గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రముఖ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ కిరణ్ మాకినేని మాట్లాడుతూ వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా లో 800 మంది వరకు సభ్యులు ఉన్నారని చెప్పారు. నేడు దేశవ్యాప్తంగా 22 ప్రాంతాల్లో అంప్యూటేషన్ ఫ్రీ ఇండియా నినాదంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ ను నిర్వహించినట్లు తెలిపారు. వందలో ఎనభై అంప్యూటేషన్ లు మనం మందులు వాడటం, జాగ్రత్తలు పాటించడం, రక్తనాళాలకు చికిత్స చేయడం ద్వారా నివారించవచ్చని అన్నారు. మధుమేహం ఉన్నవారిలో స్పర్శ తగ్గుతుందని, రక్త ప్రసరణ కూడా తగ్గవచ్చని తెలిపారు. న్యూరోపతి, వాస్క్యులోపతి, డయాబెటిస్ ఉంటె కాలు పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. వీరు వైద్యుల సలహా మేరకు నడుచుకుంటే ఆ ప్రమాదం నుంచి బయటపడొచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస్కులర్ సర్జన్ లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సెకండరీ ఆస్పత్రులకు 227మంది స్పెషలిస్ట్ వైద్యులు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,నవంబరు 9,ప్రభాతవార్త:** అవసరాల మేరకు 142ఆస్పత్రుల్లో ఇన్ సర్వీసు పిజీ వైద్యుల పోస్టింగ్‌లు 35మంది చొప్పున గైనకాలజిస్టులు,జనరల్ మెడిసిన్ వైద్యులను నియమించినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవల్ని అందించడంలో కీలకపాత్ర వహించే సెకండరీ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీర్చే విధంగా 227మంది పిజి పూర్తి చేసిన వైదు ్యలు విధుల్లోకి రానున్నట్లు తెలిపారు. ఆస్పత్రులు,సబ్జెక్టుల వారీగా ఈ తాజా పోస్టి ంగ్ వివరాలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు.అదనంగా కమ్యూనిటీ హెల్ ్త సెంటర్లకు 155మంది స్పెషలిస్టులు, 100 పిహెచ్‌సిల్లో 155మంది స్పెషలిస్టు వైద్యులు త్వరలో విధుల్లో చేరనున్నారు. 33ఏరియా ఆస్పత్రుల్లో 60మంది,7జిల్లా ఆస్పత్రుల్లో 10మంది,2ఎంసిహెచ్ ఆస్పత్రుల్లో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులకు కౌన్సిలింగ్ ద్వారా పోసి ్టంగ్ లిచ్చారు. మొత్తం 227మందిలో 35మంది చొప్పున గైనకాలజిస్టులు,జనరల్ మెడిసిన్ స్పెషలిస్టులు,30మంది జనరల్ సర్జరీ వైద్యులు, 26మంది మత్తు వైద్యులు,25మంది పిల్లల వైద్యనిపుణులు,18మంది ఎముకల వైద్యులు, 17మంది రేడియాలజిస్టులు,15మంది కంటి వైద్య నిపుణులు,9మంది ఇన్ఎన్‌టి స్పెషలిస్టులు సెకండరీ ఆస ్పత్రుల్లో సేవలందించనున్నారు. సెకండరీ ఆస ్పత్రుల్లో స్పెషలిస్టుల కొరత తీర్చే దిశగా జరిగిన పోస్టింగ్‌ల పట్ల మంత్రి సత్యకు మార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు.మొత్తం 243సెకండరీ ఆస్పత్రులుండగా 142ఆస్పత్రుల్లో 227మంది సె ్పషలిస్టులు నియమితుల య్యారు.వీరిలో పిల్లల వైద్యులు, రేడియాల జిస్టు, చర్మవ్యాధి నిపుణుడు, పాథా లజిస్ట్ ఉన్నారు.7పిహెచ్‌సీలు, 6ఏరియా ఆస్పత్రుల్లో ముగ్గురు చొప్పున స్పెషలిస్టుల్ని నియమించారు. 31సిహెచ్‌సిలకు ఇద్దరు చొప్పున మరో 13ఏరియా ఆస్పత్రులకు ఇద్దరేసి,2జిల్లా ఆస్పత్రు లకు ఇద్దరు చొప్పున సె ్పషలిస్టులను నియమించడం జరిగింది.

మరో 97ఆస్పత్రులకు ఒక్కరేసి నిపుణులను కేటాయించారు. 2022- 23ఇన్ సర్వీసు డాక్టర్లుగా వివిధ పిజీ కోర్సుల్లో చేరిన మొత్తం 257మంది పిహెచ్‌సి డాక్టర్లు తాజాగా పిజీ కోరు ్సల్ని పూర్తి చేయగా వారిలో 227మందిని సెకండరీ ఆస్పత్రుల్లో నియమిం చారు.తగు ఖాళీలు లేనందున మిగిలిన 30మందిని డిఎంఈ ఆస్పత్రుల్లో ట్యూటర్లుగా నియమించబడ్డారు.

# ఒకరికి కొడుకు..మరొకరికి తండ్రి

### విద్యుదాఘాతంతో రెండు కుటుంబాల్లో విషాదం

### ఇరగవరం మండలంలో అలముకున్న విషాదఛాయలు

**తణుకు, నవంబరు 9 ప్రభాతవార్త:** ఆ ఇంటికి ఉన్న ఎకైక వారసుడు, చేతికి అంది వచ్చాడు. ఆసరాగా ఉంటాడనుకుంటున్న తరుణంలో ఆ కొడుకు చనిపోయాడనే చేదువార్త ఒక కుటుంబాన్ని విషాదంతో నింపింది. వివరాల్లోకి వెళితే ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కరిపెద్ది సింహాద్రి అప్పన్న (53) వరికోత యంత్రాలతో ఆయా ప్రాంతాలకు తిరుగుతూ కోతలు కోయిస్తూ జీవనంసాగిస్తుంటారు. అయితే అదే మండలానికి చెందిన గెడ్డం సందీప్ (20) గత కొద్ది నెలల నుంచి సింహాద్రి వద్ద వరికోత యంత్ర డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కాకినాడజిల్లా పరిసర ప్రాంతాల్లో కోతలు కోసేందుకు ఐసర్ వ్యాన్ పై కోత యంత్రం వేసుకొని ఆదివారం బయలుదేరారు. ఈ క్రమంలో గండేపల్లి మండలం రామ య్యపాలెం వద్ద వాహానానికి విద్యుత్తు తీగలు అడ్డువస్తున్నాయని వాటిని తప్పించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే సింహాద్రి అప్పన్న, సందీప్ మృతిచెందారు. రాపాకకు చెందిన గెడ్డం సందీప్‌కు నాన్న లాజరు, అమ్మ ప్రేమలత. ఉన్నారు. నాన్న స్థానికంగా వ్యవసాయం పనులు చేసే స్తుండగా, అమ్మ ఉపాధి నిమిత్తం గల్ఫ్ ప్రాంతం వెళ్లారు. సందీప్‌కు ఇద్దరు అక్కలు పెద్ద అక్కకు వివాహం కాగా, రెండో అక్క డిగ్రీ చదువుతున్నారు. సందీప్ పదో తరగతి అనంతరం చదువు నిలిపివేసి డ్రైవర్‌గా చేరారు. కరిపెద్ది సింహాద్రి అప్పన్నకు భార్య విజయలక్ష్మీ, ఇద్దరు కుమా రులు వీరస్వామి, వెంకటరమణ ఉన్నారు. పెద్ద కుమారుడు ఇటీవల అమెరికాకు వెళ్లేందుకు సిద్ధపడుతుండగా, చిన్న కుమారుడు వెంకటరమణ బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు.

**శోకసంద్రలో గ్రామాలు:**

ఒకరు కొడుకును, మరొకరు తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉన్న ఒక్కగానొక్క వారసుడు తమను విడిచి వెళ్లిపోతే మా కష్టార్జితం ఎవరికంటూ తన తండ్రి, మరో పక్క గల్ఫ్ లో ఉన్న తల్లి గుండెలు బాదుకుంటున్నారు.

అస్తమాను తిట్టుకుంటూ, కొట్టుకుంటూ ఇద్దరు అక్కల ముద్దుల తమ్ముడు ఇకలేడు అనే వార్త వినగానే గుండెలు బాదుకుంటూ నువ్వు మమ్మల్ని విడిచి ఎక్కడికి వెళ్లిపోయావురా, మేము ఎవరితో గోడవపడాలి అంటూ గుండెలు పగిలేలా రోధిస్తున్న వారిని చూసి గ్రామస్తులు కన్నీటిపర్యాంతమయ్యారు. మరో పక్క చేతికొచ్చిన కొడుకులు దగ్గరుండి పెళ్లిచేయాల్సిన తండ్రి వెళ్లిపోతే ఎవరు పట్టించుకుంటారు మమ్మల్ని అంటూ ఆ కుటుంబికులు రోధిస్తున్నారు.

## హిందాల్కో ఏర్పాటుతో యాపిల్ గ్లోబల్ సప్లై చైన్ లోకి ఏపి: మంత్రి లోకేష్

### వేగవంతమైన అనుమతులతోనే ఈ ఘనత

**విజయవాడ,నవంబరు 9,పభాతవార్త ప్రతినిధి:** ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన హిందాల్కో ఇండస్ట్రీట్ రాష్ట్రానికి రావడం మన ఎలక్ట్రానిక్స్ ఎకో సిస్టంలో కీలక మలుపని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో ఏపీ భాగస్వామి కానుందని తెలిపారు. కుప్పంలో రూ.586 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్ ఏర్పాటుతో 613 మందికి ప్రత్యక్షంగా, మరెందరికో పరోక్షంగా,ఉద్యోగాలు,ఉపాధి లభించనున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు ఇస్తున్న వేగవంతమైన అనుతమతులు,ప్రోత్సాహాల కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. బెంగుళూరుకు 120 కి.మీ. చెన్నైకి 200 కి.మీ దూరంలో వ్యూహాత్మక స్థానంలో కుప్పం ఉంది. భవిష్యత్తులో స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ స్మార్ట్‌ఫోన్లు,ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీలో గ్లోబల్ తయారీ కేంద్రంగా మారనుంది. 2027మార్చి నాటికి ఈ యూనిట్ నుంచి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.




## కూటమి సర్కార్ చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి?

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, నవంబరు 9,ప్రభాతవార్త:** అసలు ఏపీలో పరిపాలన జరుగుతుందా? అంటూ కూటమి సర్కార్ వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఫైర్ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ ఉద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. మెరుగైన పీఆర్సీ ఇస్తామని, ఉద్యోగులకు ఐఆర్ ఇస్తామన్న హామీని గాలికి వదిలేసిందన్నారు. ఏడాదిన్నర గడిచినా ముఖ్యమంత్రి చంద్రబాబు పీఆర్సీ ఊసు ఎత్తడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 2023లో 12వ పీఆర్సీ ఏర్పాటు చేశామని ఉద్యోగులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీపీఎస్‌ను తీసుకొచ్చిందన్నారు. అసలు కూటమి సర్కార్ చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి? అని ప్రశ్నించారు. 2024 నుంచి గ్యాట్యుటీ, మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని . ఇప్పుడు ఉద్యోగులకు ఓపీఎస్ లేదు, జీపీఎస్ లేదు. నో పీఎస్ అయ్యిందన్నారు. ఐదో తేదీ వచ్చినా ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని జనవరి నుంచి పోలీసులకు టీఏ పెండింగ్లో ఉంది అంటూ బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు.

# తిరుమల సమాచారం



## తిరుమలలో అధునాతన కొత్త వంటశాల

### నిర్మాణానికి ముందుకు వచ్చిన ముఖేశ్ అంబానీ

**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులు ఆకలి అనేది తెలియకుండా రుచిగా,శుచిగా అన్నప్రసాదాలు అందించే తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అధునాతన కొత్తవంటశాల నిర్మించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇందుకు అవసరమైన సహాయసహకారాలను రిలయన్స్‌సంస్థ అధినేత ముఖేశ్‌అంబానీ అందించేందుకు ముందుకు వచ్చారు. ఆ దేవదేవుడు శ్రీవారి దివ్యఆశీస్సులతో అత్యున్నత ప్రమాణాలతో కూడిన వంటశాల నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వంటశాల అధునాతన ఆటోమేషన్ కలిగి ఉంటుందని తెలిపారు. ఆదివారం వేకువజామున శ్రీవారి దర్శనానికి వచ్చిన ముఖేశ్‌అంబానీ ఆ సంస్థ ప్రతినిధులతో కలసి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు అంబానీతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కొత్త అధునాతన వంటశాల నిర్మాణ విషయంగా చర్చించారు. వెంటనే అంబానీ అందుకు సానుకూలంగా ప్రకటన చేశారు. ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్న అన్నప్రసాద ట్రస్ట్ తరుపున అధునాతన వంటశాలను నిర్మించేందుకు సహకారంఅందిస్తానని వెల్లడించారు. టిటిడితో కలసి ఈ నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. టిటిడి భాగస్వామ్యంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ రెండు లక్షలమందికి పైగా భక్తులకు అన్నప్రసాదాలను మరింత నాణ్యతగా రుచిగా తయారుచేసే అందించే సామర్థ్యం ఉండేలా నూతన వంటశాల రానుంది. ప్రతి భక్తుడికి అత్యంత భక్తి ,పరిశుభ్రతతో తయారయ్యే అన్నప్రసాదాలను అందుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలను అందించాలనే ఆలోచనను ముఖేశ్‌అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వంటశాలను, వంట పాత్రలను టిటిడి బోర్డు, అధికారులు మార్పుచేసి అధునాతనవి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## పార్వేటమండపంలో మలయప్ప ఉత్సవర్లకు విశేషస్నపనం

### వైభవంగా కార్తీక వనభోజనం



**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి కార్తీకవనభోజనానికి పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం విచ్చేశారు. ఆదివారం ఉదయం ఆలయంలో కైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయ అర్చకులు, అధికారులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామిని బంగారుతిరుచ్చిపై ఆలయం నుండి పార్వేటమండపంకు మంగళవాయిద్యాల నడుమ వేంచేపుచేశారు. అక్కడ ఉత్సవర్లకు విశేష పవిత్ర జలాలతో నీరు,చందనం,కొబ్బరిజలం,పాలు,పెరుగు,తేనె, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూప దీపకర్పూర హారతులిచ్చారు. అనంతరం అక్కడ భక్తులకు కార్తీకవనంలో వనభోజనాలు వడ్డించారు. 16వ శతాబ్ధంలో ఈ వనభోజనం చేపట్టిన టిటిడి ఆ తరువాత 2010వ సంవత్సరం నుండి ఈ కార్యక్రమాన్ని టిటిడి పునరుద్ధరించింది. భక్తులు వేలాదిమంది పాల్గొని భోజనం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యం, చిన్నజీయ్యం,టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారు పత్తేదార్ హిమత్‌గిరి, నాయక్, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి దివ్యఆశీస్సులందరిపై ఉండాలి

### సుప్రభాతసేవలో రిలయన్స్ చీఫ్ ముఖేశ్ అంబానీ

**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రిలయన్స్‌సంస్థ చీఫ్ ముఖేశ్‌అంబానీ ఆకాంక్షించారు.దేవుని నామస్మరణ జరిగే ప్రతిచోట భక్తి వెల్లివిరుస్తుందని, భక్తులు భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. ఆదివారం వేకువజామున ముఖేశ్‌అంబానీ ,ఆ సంస్థ ప్రతినిధులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. మహాద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయం లోపల ధ్వజస్తంభానికి నమస్కరించిన అంబానీ ఆనందనిలయంలో శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు.మొక్కులు చెల్లించుకున్నారు .రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీ



ర్వచనం అందించారు. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి అర్చకులు శ్రీవారి శేషవస్త్రం కప్పి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపిన స్వామివారిని అభిషేకం, అర్చన నిర్వహించారు. అలంకారం తరువాత ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు బిల్వార్చన అర్చకులు జరిపించారు. ఇందులో లక్షబిల్వపత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖరస్వామి ఉత్సవమూర్తులు ఆలయ పురవీధుల్లో విహారించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 9, ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలైలో వెలసిన అయ్యప్ప స్వాముల వారి దర్శనానికి వెళ్ళే భక్తాదుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**వయా:గూడూరు, రేణిగుంట మీదుగా తిరిగే రైళ్ళు:**

**..బందరుకొల్లాంబందరు ప్రత్యేక రైళ్ళు:** మచిలీపట్నం నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07101 ప్రత్యేక రైలు ఈనెల 14 నుంచి జనవరి 02 వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 04:30 గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి శనివారం రాత్రి 10:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 07102 రైలు ఈనెల 16 నుంచి జనవరి 04 వరకు ప్రతి ఆదివారం తెల్లవారు జామున 02:30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 08:00 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. నర్సాపూర్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07105 రైలు ఈనెల 16 నుంచి జనవరి 18 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 07106 రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం తెల్లవారు జామున 02:30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 07:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

**కాకినాడ టౌన్‌కొట్టయాం ప్రత్యేక రైళ్ళు:** కాకినాడ టౌన్ నుంచి కొట్టయాం వెళ్ళే నంబర్ 07109 రైలు ఈనెల 17 నుంచి జనవరి 19 వరకు ప్రతి సోమవారం కాకినాడ టౌన్ నుంచి బయలుదేరుతుంది.

తిరుగుప్రయాణంలో కొట్టయాం నుంచి కాకినాడ టౌన్ కు వెళ్ళే నంబర్ 07110 రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం కొట్టయాం నుంచి బయలుదేరుతుంది.

**చర్లపల్లికొల్లాం ప్రత్యేక రైళ్ళు:** చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07107 రైలు ఈనెల 17 నుంచి జనవరి 19 వరకు ప్రతి సోమవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07108 రైలు కొల్లాం నుంచి ప్రతి బుధవారం బయలు దేరుతుంది.

10-11 pg4.qxdo/p:10-11 pg4.qxd 1/1/02 7:47 AM Page 1



వార్త

జీవితాన్ని చక్కగా ఉపయోగించుకోవాలనుకునే వారు వృద్ధుల అనుభవం యువకులుగా ఉన్నప్పుడే అలవర్చుకోవాలి.

న-విప్లార్స్

# పత్తి రైతులకు దిక్కెవరు?

ఉలవ చేను పెట్టినాయన ఊరకే ఉండక పత్తి సాగు చేసి ప్రాణం మీదకు తెచ్చుకున్నాడన్న సామెత తెలుగునాట విరివిగా వాడుతుంటారు. పత్తి వ్యవసాయానికి ఈ సామెత అక్షరాలా కుదురుతుంది. పత్తి కష్టాలు ఈ నాటివి కావు. నిన్నమొన్నటి భారీ వర్షాలైనా, అతి భారీ వర్షాలైనా, మొంథా తుఫానైనా పత్తి సాగుకు కష్టాలు తెచ్చిపెట్టాయి. పంట నీట తడిసి తేమతో నిండిపోయింది. వరుణుడి స్పర్శను ఎవరూ తప్పించుకోలేరు. ఏదోచేయాలని చూస్తే ఏదో అయ్యిందన్న చందాన కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్ మొబైల్‌యాప్'ను రాష్ట్ర సిఎం యాప్‌తో అనుసంధానం చేయడంతో కొత్త చిక్కొచ్చి పడింది. నిన్నమొన్నటి మొంథా తుఫానుతో పత్తి రైతు దిగాలు పడినా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశగా చూస్తున్న సమయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి షరతులు మరింత బాధిస్తున్నాయి. వర్షప్రభావంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో పత్తి రైతులు భారీగా నష్టపోయారు. చేతికందిన పంట నీటి పాలై పెట్టుబడులు కూడా రాని పరిస్థితులున్నాయి. అయినా ఏదో దేవులాట. ఆంధ్రప్రదేశ్‌లో 2020-2025 ఖరీఫ్ సీజన్‌లో 4.5 లక్షల హెక్టార్లలో పత్తిసాగు జరిగింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా. పత్తి పంట దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధరకన్నా తక్కువ ధరకే పత్తి అమ్ముకుంటున్నారు. ఈ సందర్భంగానే కపాస్ కిసాన్ యాప్‌ను కేంద్రం ముందుకు తెచ్చింది. కానీ ఇందులో బాగా తిరకాసు ఉండటం వలన 'తేమ' శాతం విషయంలో రైతులు బెంబేలెత్తుతున్నారు. సిఎం యాప్, ఆధార్ ఆధారిత ఈ పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు పూర్తి డిజిటలైజ్డ్ చేయబడిన విధానంలో నిర్వహిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2025-26లో పత్తి మార్కెటింగ్ సీజన్‌లో సమీపంలోని కొనుగోలు కేంద్రంలో స్లాట్ తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చునని ప్రత్యేకించి వార్తా పత్రికల్లోను ప్రకటనవచ్చింది. తెలంగాణలో రైతుల బీమా రికార్డులను డిజిటలైజ్ చేసినందున స్లాట్ బుకింగ్‌కు ముందే వారి రిజిస్ట్రేషన్‌ను తనిఖీ చేసుకోవాలని కోరింది. ఇంతవరకు బాగానే ఉంది. ఇందులో ఉదహరించిన తేమ శాతంలోనే రైతులకు అభ్యంతరాలున్నాయి. తేమ శాతం 8 శాతం మించకపోతే నాణ్యతా ప్రమాణాల ప్రకారం రైతుకు కనీస మద్దతు ధర చెల్లించగలమని సిసిఐ ప్రకటించింది. కొన్ని సడలింపులు కూడా భారీ స్థాయిలోనే ఉంటాయని భావించి రైతు కొనుగోలు కేంద్రాలకు చేరాక ఒక్కొక్కటిగా తెలిసి తమ పత్తి ఉత్పత్తులను ఇక్కడ అమ్ముకోవడం నష్టమనే భావనతో ఉన్నారు. తీరా కేంద్రంలో ఆరా తీస్తే తేమ శాతం 8శాతం మించి 12 శాతానికి చేరుకుంటే, 8 శాతం కంటే ఎక్కువ తేమ శాతం నిష్పత్తిలో మొత్తాన్ని కనీస మద్దతుధరలో తగ్గించి మాత్రమే చెల్లిస్తారని స్పష్టంగా పేర్కొంది. అంతేగాక అధిక తేమ కారణంగా తగ్గింపులు, కోతలు లేకుండా ఉండాలంటే పత్తిని ఆరుదల తర్వాతనే కేంద్రానికి తీసుకురావాలని పత్తి రైతులకు సిసిఐ విజ్ఞప్తి చేసింది. ఈ విధంగా పత్తి ఉత్పత్తులకు తేమ శాతం లింకులన్నీ బయటపెట్టారు. సిసిఐ వైఖరికి నిరసనగా గత రెండు రోజుల పాటు సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లను నిరవధికంగా నిలిపివేయాలని రాష్ట్ర కాటన్ మిల్లర్స్ వ్యాపారుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. నిజానికి సిసిఐ దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే తెచ్చినట్లు చెబుతున్న నిబంధనలు జిన్నింగ్ మిల్లుల యాజమానులకు ఏమాత్రం నచ్చినట్లు లేదు. వారే సమ్మెకు పిలుపునిచ్చారు. తెలంగాణలో గత యేడాది వానాకాలం సీజన్‌లో 25 లక్షల మంది రైతులు 43లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తే 21 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సిసిఐ మద్దతు ధరకు కొనుగోలు చేయగలిగింది. అదే సమయంలో జిన్నింగ్ మిల్లులు యాజమానులు, దళార్లు రైతుల ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాల జిరాక్స్‌లను తీసి తమవద్దే ఉంచుకొని వారి నుంచి అతి తక్కువ ధరకు ఆ పత్తిని కొనుగోలు చేశారు. తిరిగి ఆ సరుకును నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులకు తోలి మద్దతు ధరకు అమ్మేశారు. దళారులు ఇలా తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకుని లాభాల నార్జించారు. ఈ విషయాన్ని గుర్తించినందునే సిసిఐ కొత్త విధానాన్ని ఆశ్రయించింది. ఇదిలా ఉంటే మరోసమస్య కూడా పత్తి రైతును నడిరోడ్డు మీద నిలబెట్టింది. డైరక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ స్టాటిస్టిక్స్ సంస్థ అంచనాలమేరకు తెలంగాణలో సగటున ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుంది. కాగా దళారులు, జిన్నింగ్ మిల్లుల యాజమానులు అతి తక్కువధరకు రైతుల నుంచి కొన్న సరుకును లాభసాటిగా అమ్ముకోడానికి ఉన్న ఈ అవకాశాన్ని లబ్ధి చేసుకునేవారు. సిసిఐ తాజా నిబంధనల్లో ఎకరానికి 12 క్వింటాళ్ల కోటాను 7 క్వింటాళ్లుగా మార్చడం కూడా దళారులకు లాభాలు తగ్గిపోతున్నాయి. ఈ కారణంచేతనేతమ ఆటలు సాగడం లేదని జిన్నింగ్ మిల్లులు వారు సిసిఐ కొత్త విధానాలను వ్యతిరేకిస్తున్నా రు. ఏ జిల్లా జిన్నింగ్ మిల్లులు ఆ జిల్లాలోని పత్తిని మాత్రమే కొనసాగించాలని ఉన్న నిబంధన పట్ల కూడా వారికి ఆటంకంగా ఉంది. దాంతో ఇలాంటి షరతులతో తాము జిన్నింగ్ మిల్లులను నడపలేమని ఖరాఖండిగా చెప్పారు. ఏమయితేనే అన్ని విధాల పత్తి రైతు మెడమీద నే కత్తి వేటు పడినట్లుంది. పత్తిరైతు, దళారులు, జిన్నింగ్ మిల్లుల మధ్య జరుగుతున్న తేడాపాడాలను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోక్యంతో పూర్తి అవగాహన కల్పించే విధానాన్ని ప్రభుత్వాలు చేపడితే రైతుల్లో ఆందోళన తగ్గుతుంది.

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

కృతజ్ఞత అన్నది గొప్పగా అలవర్చుకున్న గుణాల ఫలం. దీనిని మనం మోటు మనుషులలో చూడలేం. అంత నాజూకైంది.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



## కలవరపరుస్తున్న రైలు ప్రమాదాలు

ఇటీవలి రైలుప్రమాదాలు దేశాన్నికలవరపరిచాయి. అనేక కుటుంబాలు దుర్ఘటనలతోదుఃఖంలో మునిగిపోయాయి. ప్రయాణం సురక్షితమై ఉండాలి కాని ప్రాణాలను ముప్పు లో పెట్టే ప్రయాణ మార్గంగా మారడం అత్యంత ఆందోళ నకరం. ఈనేపథ్యంలో రైల్వేశాఖ వెంటనే శూన్య ప్రమాద లక్ష్యం (జీరో యాక్సిడెంట్ మిషన్)ను అమలు చేయాలి. ఇదికేవలంఒక ప్రణాళికలేదా నినాదంమాత్రమే కాకుండా, రైల్వే వ్యవస్థ మొత్తం దృక్కోణాన్ని మారుస్తూ, భద్రతను మొదటి ప్రాధాన్యంగా మలచే విధానంగా ఉండాలి. రైల్వే వ్యవస్థలోపాతబడ్డ పట్టాలు, సంకేతాల వ్యవస్థ లోపాలు, యంత్రపరికరాల నిర్వాహణలో నిర్లక్ష్యం, సిబ్బందికి సరైన శిక్షణలో లోటు ఇలాంటి అనేక అంశాలు ప్రమాదా లకు దారితీస్తుంటాయి. వీటిని ఒక్కొక్కటిగా విశ్లేషించి కఠిన చర్యలు తీసుకోవాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వాతావరణ మార్పుల ప్రభావం

మన దేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు ఈరంగంపై తీవ్రప్రభావాన్ని చూపుతున్నాయి. వర్షపాతం విధానం అస్థిరంగా మారడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కరవు పరిస్థితులు ఏర్పడటం, వరదలు రావడం వంటి అంశాలు రైతులకు పెద్దసవాలుగా మారాయి. వర్షాలు సమయానికి పడకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు అధిక వర్షాలు పడి నీట మునిగే పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోతున్నాయి. ఈ పరిస్థితులు పంట దిగుబడిని తగ్గించడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకునిఉన్నాయి. దేశ రాజధానిఅందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలు కాగితాలమీదే ఉన్నంత కాలం వ్యక్తుల బాధ్యత, ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్తితి వస్తుంది.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థల బంద్ కొనసాగుతోంది. ఇప్పటికే నాలుగు రోజులు పూర్తవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీవంటి అన్ని ప్రొఫెషనల్ కళాశాలలు మూతపడ్డాయి. ఫీరీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నడిమాండ్‌తో 'ఫతి'(ఫెడరేషన్ ఆఫ్‌టీచర్స్ అండ్ ఇన్స్టిట్యూట్స్) పిలుపునిచ్చిన ఈ బంద్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు ఏకమై బంద్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేల కోట్ల ఫీరీయింబర్స్మెంట్ బకాయిలను క్లియర్ చేయకపోవడం వల్ల పరిస్థితి విషమంగా మారిందని తెలుస్తుందిఇందులో కనీసం రూ.5వేలకోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగతా రూ.5వేల కోట్లను వచ్చే పది నెలల్లో, నెలకు రూ.500కోట్ల చొప్పున చెల్లించాలి.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

## పాత్రికేయులతో జాగ్రత్త

జర్నలిస్టులు, పాత్రికేయుల సహాయంతో వారి అండదండలతో వారి రాతలద్వారా లభించినప్రచారంతో గతంలోకొందరు అనాయాసంగ అధికార పగ్గాలను చేపట్టి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోగలిగారు. అయితే కొద్ది కాలానికే వారికి అధికార మదం తలకెక్కింది. అహంకారంతో తమను ఎవరూ ఏమీ చేయలేరని విర్రవీగారు. నియంతలా మారి ఇష్టానుసారం పాలన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను పాత్రికేయులను చిన్నచూపు చేశారు. వారిని తిట్టి అవమానించారు. ఆ తర్వాత ఏం జరిగింది. ఎవరివల్లనైతే అధికారంలోకి వచ్చారో వారి వల్లనే దాన్ని పోగొట్టుకుని పదవీచ్యుతులయ్యారు.

- శాస్త్రి, హైదరాబాద్

## మందాన్ని విజయం

మందాని విజయం ప్రత్యేకం. ట్రంప్ భావజాలంలో ఉన్న లోతు అయిన చేదు ఆలోచనపై మంచి సాధించిన విజయం కాబట్టి. ఇస్లామిక్ భావజాలన్ని తుడిపేయాలి అనియురప్‌తో సహా మిగితా దేశాలలో జరుగుతున్న భావజాలానికి వ్యతిరేకంగా సాధించిన విజయం కాబట్టి. అయితే ఒకటి మందానిని ఎందుకు మెచ్చుకోవాలి. పాలస్తినాలో జరుగుతున్న నరమేధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నందుకు. రాజ్యం ఎవరి సొత్తు కాదు అని నిరూపించినందుకు.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేదెలా?

**ప్రమాకరదరమైన రోడ్డు మలుపులు, గుంతలు, అస్తవ్యస్త డ్రైనేజీలు, బ్రిడ్జ్ పారాపెట్ కట్టడాలు లాంటివి క్రమపద్ధతిలో సరిచేయకపోతే ప్రమాదాలను నివారించటం పోను పోను మరింత కష్టతరమవుతుంది. ఢీకొట్టే వాహనాల ప్రమాదాలు, ముందు జాగ్రత్త చర్యలు రోడ్లపరంగా 'ఇండికేటర్స్' ద్వారా హెచ్చరికలు చేసే సాధనాల ద్వారా, రోడ్ పెట్రోలింగ్ ద్వారా తలపెట్టే బాగా తగ్గిపోవచ్చు. వాణిజ్య వాహనాల మీద నియంత్రణలు చేపట్టాలి. రహదారులను టౌన్లలో రోడ్లను ఉపయోగించే పాదచారుల కోసం ప్రత్యేక రక్షణా విధానాలను, అధ్యయనం చేసి ప్రవేశపెట్టగలుగుతే చాలావరకు ప్రమాదాలు తగ్గిపోతాయి. హైదరాబాద్, బెంగళూర్, ఢిల్లీ, చెన్నయి, కోల్‌కత్తా లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో 'రోడ్ ట్రాఫిక్' ఈ మధ్యకాలంలో అపరిమితంగా పెరిగిపోవటం వల్ల నివారణ, నియంత్రణ చర్యలు సరైన విధంగా లేకపోవడం వల్ల రోజురోజుకూ అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికీ మించి పోయింది లేదనుకొని తక్షణం తగు చర్యలు తీసుకొంటేనే రోడ్డు ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది.**



రావులపాటి సీతారాం రావు

పదే పదే రోడ్డు ప్రమాదాలు సృష్టించే కుటుంబాల నష్టాలు, పసితనంలో ఉన్నవారూ, పెళ్లాడి సంతోషంగా భవిష్యత్తును ఊహించుకొంటున్న నవ వధూవరులూ రహదారులపై సమిధలుగా రాలిపోవటం వల్లించడం వల్ల లాభం ఏమిటి? పాలకులూ ప్రభుత్వాలూ, రహదార్ల నిర్మాణం చేసేవారూ, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లోని ఉద్యోగస్థులూ, చివరకు రోడ్లను వినియోగించుకున్న పాదచారులూ పోలీసులూ ఎవరూ పట్టించుకోనప్పుడు ప్రమాదాల దారి ప్రమాదాలదే, బాధితుల దారి బాధితులదే అస్తవ్యస్త పరిస్థితులు, నిర్లక్ష్య ధోరణులను సమీక్షించుకోవటం వల్ల ప్రయోజనం ఏమిటి అని మనసులను కలుక్కుమనిపించే ప్రశ్నలు తలెత్తక మానవు. నవంబరు 3నాడు మరో ఘోర రోడ్డు ప్రమాదం చేవెళ్ల వద్ద జరిగింది. ఇలాంటి ప్రమాదాలు దేశమంతటా క్రమం తప్పకుండా జరుగుతూనే ఉన్నాయి. దాదాపు 400 మంది రోడ్లను వినియోగించుకుంటున్న పాదచారులూ, వాహనాలు నడిపేవారూ, బస్సుప్రయాణీకులూ ప్రతి రోజూ మన దేశంలో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. లెక్కలు చూసుకోవటం కాదు ప్రభుత్వాలూ, సంబంధిత అధికారులు నిర్వర్తించాల్సిన కార్యక్రమం తలపెట్టాల్సిన చర్యలూ చాలా ఉన్నాయి. వాటిని విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వాలకూ అధికారులకూ బాధ్యత గుర్తు చేసే ప్రయత్నమే ఎవరైనా చేపట్టాలి. చర్యలు సత్వరం తీసుకునే బృహత్తర ప్రణాళికలతోపాటు ఈ ప్రమాదాలు తగ్గే భాగంలోని చర్యలు ప్రతిరోజూ సమీక్షించుకొని ఎంత నిష్పత్తిలో ప్రమాదాలు తగ్గాయి అన్న అంచనాలు కూడా వేసుకుంటూ నివారణ చర్యలు తీసుకున్నప్పుడే కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. అప్పుడే ఈ రహదారులను మృత్యుదారుల పరిధుల్లోంచి మనదేశంలో కొంత వరకైనా తప్పించగలం. మన రాష్ట్రాల్లోనే కాదు మొత్తం దేశంలో చాలా వరకు రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వీధిలైట్లు ఉండవు. రోడ్డు డివైడర్లు ఉండవు. రోడ్లలోని మలుపులూ ప్రమాదస్థలాలూ తెలిపే సైన్‌బోర్డులు ఉండవు. ఇలా లెక్కేసుకుంటూపోతే చాలా ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలపై ఎన్క్వాయిరీల్లో ఎప్పుడూ తేలేది మానవ తప్పిదాల గురించే. కానీ ప్రమాదాలు చేస్తున్న వాహనాల, వ్యవస్థీకృత తప్పిదాలను గురించి ఎప్పుడో కాని ఆ రిపోర్టులు వెలెత్తిచూపవు. లోతుగా విచారణ చేస్తేనే అసలు కారణాలు బహిర్గతమవుతాయి. అప్పుడే నివారణ చర్యలూ, లోపాలను సరిదిద్దే చర్యలు తీసుకొనే అవకాశం ప్రభుత్వాలకూ, అధికారులకూ ఏర్పడుతుంది. మనదేశంలో అసలు ప్రహసనం డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చే కార్యక్రమంతోనే మొదలవుతుంది. నిర్లక్ష్యాల మొదటిసాక్ష్యం అక్కడే దొరుకుతుంది. మొదటగా ఈ లైసెన్సులు గ్రాంట్ చేసే అధికారులు చూడాల్సింది డ్రైవింగ్ విధానాలను గురించి అప్లయి చేసిన వారికున్న అవగాహనకు సంబంధించిన థియరిటికల్ నాలెడ్జ్ కాదు, (అది అన్ని టెస్టుల తర్వాత తేలిగ్గా అధికారులకు తెలుస్తుంది) లైట్ వెహికల్, హెవీ వెహికల్ నడుపుతున్నప్పుడు నైపుణ్యాన్ని సాధించారా లేదా? జాగ్రత్తలు వాహనాలు నడిపేటప్పుడు ఏ విధంగా




తీసుకోగలరు? అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను వారి నైపుణ్యంతో కొంతలో కొంతైనా నివారించగలరా అన్నదే ప్రమాదాల నుంచి డ్రైవింగ్ చేసేవారు ఏ విధంగా వాహనాన్ని తమతో ప్రయాణం చేసేవారిని, తమను రక్షించుకోవటానికి అవరమైన రక్షణ చర్యలు తలపెట్టగలరు అన్న విషయంలోని నాలెడ్జిని పరీక్షించే టెస్టులు, నవీన పద్ధతుల్లో రూపకల్పన చేసి, వినియోగించినప్పుడే ఈ పరీక్షలకు నిజమైన అర్థంతోపాటు ప్రయోజనం ఉంటుంది. ఎక్కువ సంఖ్యలో జరిగే సంఘటనల్లో ముఖ్యమైనవి. వెనుక నుంచి వచ్చి గుద్దే వాహనాలే ప్రమాదాలకు బహుళసంఖ్యలో దారి తీస్తున్నాయి. గొందుల్లోంచి వచ్చే ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలూ, టిప్పర్లు, ట్రాక్టర్లూ వెనుకాముందు చూడకుండా వేగంగా వచ్చి యాక్సిడెంట్స్ చేస్తాయి. వాహనాలు ఏ తీరున నడపాలో అన్న అంశాన్ని ప్రత్యేకంగా ఇతర దేశాల్లో మాదిరి అధ్యయనం చేసి, ఆ విధమైన శిక్షణను తప్పని సరిగా డ్రయివింగ్ లైసెన్సులు పొందాలనుకున్న వారికి ఇచ్చే ఏర్పాటు వ్యవస్థ వీలైతే ప్రభుత్వపరంగా ఉండక తప్పదు. ప్రైవేట్ సంస్థలకు ఒప్పచెబుతే అవినీతికి ఆస్కారం ఉంటుంది. డబ్బులు సంపాదించటమే ధ్యేయంగా పెట్టుకొనే కొన్ని ప్రైవేట్ సంస్థలు ఈ శిక్షణ ప్రక్రియను సొంతం చేసుకొని నిజమైన శిక్షణా విధానాలకు తిలోదకాలు ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ఎక్కువ శ్రద్ధ ప్రభుత్వాలు లైసెన్సు ముందు శిక్షణ విధానాన్ని పెట్టే ప్రణాళిక ఉంటే పరిస్థితులు మెరుగుకావచ్చు. డ్రైవింగ్ టెస్టు తూతూ మంత్రంగా ఆర్.టి.వోలు చేయించే అలవాటు మానుకోవాలి. అడ్డగోలుగా లేన్ మార్పులు నిర్లక్ష్య డ్రైవింగ్, సెలఫోన్లు వాడుతూ డ్రైవ్ చేయడం లాంటివి నిత్యకృత్యంగా చేసే వాహనదారులమీద కఠినమైన చర్యలు పోలీసులూ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలూ తీసుకోకతప్పదు. అలాంటి సందర్భాల్లో వెనుకా ముందూ చూడకుండా లైసెన్సులు రద్దుచేస్తేనే ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణులకు నిలుపుదల ఉంటుంది. లైసెన్స్‌పొందే వారి నిపుణతను క్షుణ్ణంగా టెస్ట్ చేసే విధానాలు సంబంధిత సంస్థలు ప్రవేశపెట్టాలి. డ్రైవింగ్ లైసెన్స్ పొందటం అంత సులభం కాదు. ఒళ్లు దగ్గర పెట్టుకొని అలవాట్లు లేని చోదకులకే ప్రభుత్వం లైసెన్సులు గ్రాంట్ చేస్తుంది అన్న బలమైన సంకేతం ప్రజల్లోకి వెళ్లినప్పుడే నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు కొంతలో కొంత బ్రేక్ పడే అవకాశాలు మెరుగవుతాయి. 'సేవ్ లైఫ్ ఫౌండేషన్' అనే సంస్థ లైసెన్స్ సేవ్ కేంద్రాలు, 'పాస్‌పోర్ట్ సేవ్ కేంద్రాల మాదిరి ఉండాలి అని ఈ మధ్యబహుళ ప్రచారం చేస్తున్నది. అయిదు ప్రమాదాల్లో ఒక ప్రమాదం తప్పనిసరిగా ఒక వాహనానికి మరొక వాహనం ఎదురుగా బలంగా గుద్దుకొని భయంకరంగా జరిగేవే అని అధ్యయనం చేసిన వారు రిపోర్టులు ఇస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఫోర్ లేన్ హైవేస్ మీద, రాంగ్ సైడ్ డ్రయివింగ్‌వల్ల రోడ్లు డివైడర్స్ బాగాలేకపోవడం వల్ల జరిగేవే అని తేల్చి చెబుతున్నారు. నేషనల్ హైవేస్ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ మార్గదర్శక సూత్రాలననుసరించి ఉండాలి అన్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు లేదు. మోటార్ వెహికల్ చట్టాల్లో ఇలాంటి సూత్రాలననుసరించి మార్పులు, చేర్పులూ చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రమాకరదరమైన రోడ్డు మలుపులు, గుంతలు, అస్తవ్యస్త డ్రైనేజీలు, బ్రిడ్జి పారాపెట్ కట్టడాలు లాంటివి క్రమపద్ధతిలో సరిచేయకపోతే ప్రమాదాలను నివారించటం పోను పోను మరింత కష్టతరమవుతుంది. ఢీకొట్టే వాహనాల ప్రమాదాలు, ముందు జాగ్రత్త చర్యలు రోడ్లపరంగా 'ఇండికేటర్స్' ద్వారా హెచ్చరికలు చేసే సాధనాల ద్వారా, రోడ్ పెట్రోలింగ్ ద్వారా తలపెట్టే బాగా తగ్గిపోవచ్చు. వాణిజ్య వాహనాల మీద నియంత్రణలు చేపట్టాలి. రహదారులను టౌన్లలో రోడ్లను ఉపయోగించే పాదచారుల కోసం ప్రత్యేక రక్షణా విధానాలను, అధ్యయనం చేసి ప్రవేశపెట్టగలుగుతే చాలావరకు ప్రమాదాలు తగ్గిపోతాయి. హైదరాబాద్, బెంగళూర్, ఢిల్లీ, చెన్నయి, కోల్‌కత్తా లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో 'రోడ్ ట్రాఫిక్' ఈ మధ్యకాలంలో అపరిమితంగా పెరిగిపోవటం వల్ల నివారణ, నియంత్రణ చర్యలు సరైన విధంగా లేకపోవడం వల్ల రోజు రోజుకూ అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికీ మించి పోయింది లేదనుకొని తక్షణం తగు చర్యలు తీసుకొంటేనే రోడ్డు ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది.

# వైద్యరంగంలో ఎఐ పాత్ర ప్రధానం

బి. మధుపాళి

ఇప్పుడు ప్రపంచ యావత్తు ఎఐ మాయాజాలం వైపు కన్నెత్తి చూస్తున్నది అనే మాట సత్యదూరం కాదు. ఇక ఎఐ గురించి సూక్ష్మంగా చెప్పాలంటే ఇది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంటే కృత్రిమ మేధ, ఇది ఏకంగా మనుషుల సహజమైన మేధకు పోటీగా మారబోతుంది అనే ప్రమాద ఘంటికలు ప్రస్తుతం మ్రోగుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఇప్పుడు అన్ని రంగాలలో అంటే ఆర్థికరంగం, ఆరోగ్యరంగం, ఈ కామర్స్ రంగం, మార్కెటింగ్, టెలికం రంగం, వ్యవసాయ రంగం, పరిశ్రమల రంగం, భీమా రంగం, పర్యాటక అతిథ్య రంగాలు, మీడియా, వినోద రంగాలు ఇలా ఒకటేమిటి దాదాపు అన్ని రంగాలలోని వారు కూడా (ఏఐ) కృతిమ మేధ టెక్నాలజీని ఇప్పుడు ఉపయోగించుకునే పనిలో భాగంగా ఇప్పటికే చాలా బిజీగా పక్కా ప్రణాళికతో వున్నాయి అనే మాట అక్షరసత్యం. ప్రస్తుతం భారత వైద్య రంగంలో కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ) సృష్టిస్తున్న ప్రభంజనం, విప్లవం అంతా ఇంతా కాదు. ఎందుకంటే భవిష్యత్‌లో వైద్యరంగం అంతా ఏఐ, మెషిన్ లెర్నింగ్, రోబో టెక్స్ పైనే ఆధారపడే పరిస్థితులు స్పష్టంగా మన కళ్ల ముందు కనపడుతున్నాయి. రోగ నిర్ధారణ, సర్జరీ, ఇతర చికిత్సల కోసం ఏఐ టూల్స్‌ను ఈపాటికే మన వైద్యులు వినియోగిస్తున్నారు అనే మాట సత్యం. అంతేకాదు ఇక రోగుల రికార్డులు, ఎక్స్ రే, సీటీ స్కాన్, రక్త పరీక్షలు, జన్యు క్రమ విశ్లేషణ వంటి అంశాల్లో వైద్యులు సిబ్బందికి సహాయకారిగా పనిచేసే ఏఐ ఉపకరణాలెన్నో ఇప్పుడు మనకు అందుబాటులో వుంటున్నాయి. అదేమాదిరి ఇప్పుడు జెట్ స్పీడ్ వేగంతో కూడిన వీర ప్రతాపంతో ఎనలేని సమర్థతను చూపుతున్న ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం వైద్యులు, సిబ్బందికి పని ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత హితోధికమైన పాత్రను పోషిస్తున్నది అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. అంతేకాకుండా క్యాన్సర్, రెటినోపతి, ఊపిరితిత్తుల జబ్బులు, రక్తంలో ఇన్ఫెక్షన్, అరుదైన వ్యాధుల నిర్ధారణలో తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులు అన్ని కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ తమ శ్రమను




తగ్గించుకోవడంతో పాటు, సర్జరీల్లో సైతం ఈ రోబోలను వినియోగించడం ఒక సాధారణ విషయంగా మారిపోవడం అనేది నిజంగా రోజురోజుకు సైన్స్ రంగం కొత్త పుంతలు త్రొక్కుతున్నది అనే వాస్తవాన్ని మనకు బహిర్గతం చేస్తున్నది. ఇంకా చెప్పుకుంటూపోతే జాయింట్ రీప్లేస్‌మెంట్, ఎముకలకు సంబంధించిన ఇతర సర్జరీల్లో రోబోటిక్ సర్జరీల వినియోగం వల్ల సర్జరీ అనంతరం కూడా రోగికి సహజ సిద్ధమైన శరీర ఆకృతి, సర్జరీ సక్సెస్ రేట్ ఎక్కువగా ఉండటాన్ని బట్టి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం యావత్ మానవాళి ఆరోగ్యంగా జీవించడానికి, అమాంతం వారి ఆయుష్షును పెంచడానికి ఎలాంటి వెలకట్టలేని, అజారామమైన సేవలు అందిస్తుందో మనకు చాలా స్పష్టంగా విశదమవుతున్నది. పైగా ఇది మన కళ్లముందు సాక్షాత్కరిస్తున్న జగమెరిగిన సత్యం కూడా. అదే విధంగా ఈఏఐ సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని మానవాళికి జరుగుతున్న సర్జరీల్లో కచ్చితత్తం, తక్కువ కోతలు, రక్తస్రావం లేకపోవడంతో పాటు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం కూడా తక్కువగా ఉండటం, రోగులకు చేసే సాధారణ చికిత్సలలో పోలిస్తే చాలా త్వరగా వారు కోలుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా వినియోగంలో ఉండటంలో చికిత్సలో కొంత ఎక్కువ ఖర్చు అవుతున్న పరిస్థితి మనకు అయా ఆసుపత్రులలో కనపడుతున్నది. ఏదిఏమైన రానున్నది అంతా ఏఐ సాంకేతిక పరిజ్ఞానమే అనే పచ్చి యదార్థాన్ని రోగుల విషయంలో అవి నిరూపిస్తున్న ఊహకుకూడా అందని పలు అద్భుతమైన ఫలితాలను బట్టి మనకు ఏఐ ప్రాధాన్యత దాని సమర్థత ఏపాటిదో ఉదాహరణలతో సహా మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఇప్పటికే విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలలోని అనేక ఆసుపత్రుల్లో రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగతా చిన్న చితక నగరాలకు కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసే సర్జరీలు అందుబాటులోకి తేగలిగితే అయా ప్రాణాంతకర వ్యాధులతో సతమతమయ్యే రోగులకు ఎంతో కొంత ఉపశమనంలభించడం తథ్యం. అన్నింటికి మించి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం మున్ముందు వైద్యరంగంలో మరిన్ని ఊహకు కూడా అందని సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలువడం తథ్యం అనే వాస్తవం మనకు బాగా హితబోధ అవుతున్నది.

# విద్యుత్ శాఖలో నూతన సంస్కరణలు!

బైరబోయిన వెంకటేశ్వర్లు


కేంద్రం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ఇటీవల ప్రవేశ పెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2025తో దేశంలో విద్యుత్ విధానాలు అన్ని మారిపోనున్నాయి. ఇది దేశ చరిత్రలో అతి పెద్ద విద్యుత్ సంస్కరణలుగా చెప్పవచ్చు. కేంద్రం ప్రభుత్వ ప్రకారం ఇప్పటికే దేశంలో అన్ని డిస్కమ్ ల అప్పులు 6.9 లక్షల కోట్లు దాటాయి. డిస్కమ్‌లను అప్పుల భారీ నుండి తప్పించడానికి, విద్యుత్ పంపిణీ రంగంలో పోటీతత్వం పెంచడానికి , పునరుత్పాదక ఇంధన వనరులను వాడకాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి బిల్లు ముసాయిదాను అభిప్రాయాలు తెలపడానికి నెలరోజుల గడవుతో రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. ఈ చట్ట సవరణ బిల్లు అమల్లోకి వస్తే ప్రతి వినియోగదారుడు మొబైల్ నెట్వర్క్ (ఎయిర్‌టెల్, ఐడియా, బిఎస్ఎన్ఎల్)ల తమకు నచ్చిన విద్యుత్ సప్ల యర్‌ను ఎంచుకోవచ్చు. కానీ ఈ బిల్లు ద్వారా కేంద్రం కొన్ని సందేహాలను నివృత్తి చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించే అవకాశం ఉంది. అందులో ముఖ్యమైనవి రాష్ట్రంలో అన్ని వర్గాల వినియోగదారులకు సార్వత్రిక సేవా బాధ్యతగా విద్యుత్ పంపిణీ చేసే ప్రభుత్వడి స్కమ్‌లుఎటిసి నష్టాల వల్ల ప్రతి సంవత్సరం రాబడి, వ్యయాల మధ్య వ్యత్యాసం ఉండి అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కానీ ఈ నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా ప్రైవేట్ డిస్కమ్ లు ఏర్పడడం వల్ల ప్రభుత్వ డిస్కముల ఆదాయం తగ్గుతుంది. ఈ తగ్గిన రాబడితో ఇప్పటివరకు ఉన్న అప్పులు తీర్చడం సాధ్యం కాదు. ఈ అప్పుల గురించి బిల్లులో ఏ ప్రస్తావన కూడా లేదు. ఈ అప్పులు ఎలా తీర్చాలో సందేహం నివృత్తి చేస్తేనే బిల్లు ముందుకు సాగే అవకాశంఉంది. కొత్త విద్యుత్ చట్ట సవరణ ప్రకారం ప్రైవేట్ డిస్కమ్‌లు చెల్లించి విద్యుత్ పంపిణీ చేసే వెసులుబాటు కల్పించనుంది. దీనివల్ల చాలామంది హై టెన్షన్ విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వ డిస్కముల నుండి ప్రైవేట్ డిస్కమ్ మారే అవకాశం ఉంది. దానివల్ల ప్రభుత్వ డిస్కంల రాబడి తగ్గుతుంది. రాష్ట్రం అంతా గుత్తాధిపత్యంల ప్రతి వినియోగదారుడికి విద్యుత్ పంపిణీ చేస్తే వచ్చిన ఆదాయం సరిపోక అప్పులలో మునిగిన డిస్కమ్‌లు, కేవలం వీలింగ్ చార్జెస్ ద్వారారాష్ట్రం



అంతా విస్తరించి ఉన్న ఈ నెట్వర్క్‌ను మైంటైన్ చేయడం చాలా కష్టతరమైనది. ఉద్యోగుల జీతాలే పంపిణీ సంస్థలకు గుదిబండలుగా మారుతాయి. ఉద్యోగుల సర్దుబాటు జీత భత్యాలు చెల్లించడం ప్రభుత్వ డిస్కమ్‌లకు పెద్ద సవాల్‌గా మారుతుంది. ఉద్యోగుల నుండి కూడా తీవ్రమైన వ్యతిరేకత వస్తుంది. కొత్త విద్యుత్ సవరణ బిల్లు ప్రకారం ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ డిస్కమ్లు విద్యుత్ సరఫరా చేసుకోవచ్చు కానీ ఏ డిస్కమ్ నుండి ఎంత విద్యుత్ వాడారు అని లెక్కించడం చాలా కష్టతరమైనది. లక్షల మంది వినియోదారులలో ఎవరెంత వినియోగించారని లెక్కించడం మనకున్న మీటర్ సాంకేతికత ప్రకారం చాలా కష్టతరమైనది. ప్రస్తుతం డిస్కంలో ఒక వర్గం వారికి తక్కువ ధరకు (గృహాలకు రైతులకు) మరొక వర్గం(పారిశ్రామిక, వాణిజ్య) వారికి ఎక్కువ ధరకు విద్యుత్ను అందిస్తుంది. దీనినే క్రాస్ సబ్సిడీ అంటారు. కానీ కొత్త సవరణ బిల్లు ప్రకారం వీటిని క్రమంగా తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా వినియోగదారులకు ఇచ్చే అవకాశం కల్పిస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తాయో లేదో చూడాలి. ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు భారం. ప్రభుత్వ డిస్కంలు ఇప్పటి వరకు సార్వత్రిక సేవా బాధ్యతగా ప్రతి వినియోగదారుడి విద్యుత్ లోడ్‌ను రాష్ట్ర కాంట్రాక్టెడ్ కెపాసిటీగా లెక్కిస్తూ దానికి అనుగుణంగా దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎఎస్) చేసుకుంటాయి. ఈ ఒప్పందం ప్రకారం విద్యుత్ను వినియోగించుకున్న వినియోగించుకోకున్న జనరేటింగ్ స్టేషనులకు ఫిక్స్డ్ చార్జీలను చెల్లించాలి. కొత్త విద్యుత్ సవరణ చట్టప్రకారం ప్రైవేట్ డిస్కమ్‌లు నూతన ఒప్పందాలు( పిపిఎ)లు చేసుకుంటే ఈ ప్రభుత్వ డిస్కంలో దీర్ఘకాలిక ఒప్పందాలు మరో ఆర్థిక భారంగా మారుతాయి. పైన పేర్కొన్న అంశాలతో పాటు ప్రైవేట్ డిస్కమ్ కేవలం అధిక రాబడి ఉన్న ప్రాంతాలకే పరిమితమై ప్రభుత్వ డిస్కమ్లో ఆదాయరాబడి తక్కువగా ఉండి, సబ్సిడీదారులకు మాత్రమే పంపిణీ చేయవలసి వస్తే ప్రభుత్వ డిస్కమ్‌లపరిస్థితి ఇంకా దయనీయంగా మారవచ్చు. దీనితో పాటు ప్రకృతి విపత్తులు తుఫాను సంభవించినప్పుడు ప్రభుత్వ డిస్కములుయుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి విద్యుత్ని పునరుద్ధరిస్తాయి. ఇటువంటి సందర్భంలో ప్రైవేట్ డిస్కొంట్‌లో స్పందనఎలా ఉంటుందో చూడాలి అన్న సందేహాలను నివృత్తి అయితేనే ఈ చట్ట సవరణ బిల్లు ఏ ఆటంకం లేకుండా ముందుకు సాగుతుంది. దీనిపై రాష్ట్రాలు ఏం అభిప్రాయాలు

10-11Pg5.qxdo/p:10-11Pg5.qxd 1/1/02 7:43 AM Page 1





# వ్యక్తులు, పార్టీలకు అతీతంగా ఆర్‌ఎస్‌ఎస్

## కేవలం విధానాలకే మద్దతు

### సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్

**బెంగళూరు, నవంబరు 9:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కేవలం విధానాలకు మాత్రమే మద్దతు ఇస్తుందని, ఏ ఒక్క వ్యక్తికో లేదా రాజకీయ పార్టీకో కాదని ఆ సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్ స్పష్టం చేశారు. అయోధ్యలోని రామమందిర నిర్మాణం డిమాండ్‌కు కాంగ్రెస్ మద్దతిస్తే ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి మద్దతు ఇచ్చేవాళ్లని వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్ ఎస్ వందేళ్ల వార్షికోత్సవం సందర్భంగా బెంగళూరులో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడుతూ తాము ఏ ఒక్క రాజకీయ పార్టీకి విధేయులం కాదని తేల్చిచెప్పారు. మేం ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వమని, ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనమని, సమాజం ఐక్యత కోసం ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందని అన్నారు. రాజకీయాలు విభజిస్తాయి మేము కేవలం విధానాలకే మద్దతు ఇస్తాం ఉదాహరణకు మేము అయోధ్యలో రామమందిరం కోరుకున్నాం కాబట్టి ఆలయం ఎవరు నిర్మిస్తే వారికే మా స్వయంసేవకులు మద్దతుగా ఉన్నార అని తెలిపారు. కాంగ్రెస్ దానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా స్వయంసేవకులు ఆ పార్టీకి ఓటు వేసేవారని ఆయన వ్యాఖ్యానించారు.

మాకు ఒక పార్టీతోనే ప్రత్యేకమైన అనుబంధం లేదు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పార్టీ కాదు అన్ని పార్టీలు మావే ఎందుకంటే అవి భారతీయ పార్టీలు, మేము కేవలం విధానాలకు మాత్రమే మద్దతు తెలుపుతాం రాజకీయాలకు కాదు, మాకు మా అభిప్రాయాలు ఉన్నాయి. ఈ దేశం ఒక నిర్దిష్ట దిశలో వెళ్లాలని మేము కోరుకుం టున్నాం. దేశాన్ని ఆ దిశలో నడిపించే వారికి మేము మద్దతు ఇస్తామని మోహన్ భగవత్ ఉద్ఘాటించారు. ఎవరూ బ్రాహ్మణులుగా ఉండ టానికి అనుమతించం ఎవరూ ఏ జాతికి చెందిన వారిగా ఉండటానికి కూడా అనుమతించం ముస్లింలకు అనుమతి లేదు, క్రైస్తవులకు అను మతి లేదు అయితే, భిన్న మతాలకు చెందినవారు వాళ్లు ముస్లింలైనా, క్రైస్తవులైనా తమ మతపరమైన భిన్నత్వాన్ని వదిలిపెట్టి ఆర్‌ఎస్‌ఎస్‌లోకి రావచ్చు మీరు అందులోకి వచ్చినప్పుడు భారతమాత బిడ్డగా వస్తారు. ముస్లింలు, క్రైస్తవులు వస్తారు, కానీ మేము వారి సంఖ్యను లెక్కించం, వారు ఎవరో అడగబోమని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ వ్యాఖ్యానించారు.

అలాగే, పలువురు కాంగ్రెస్ నాయకులు తరుచూ లేవనెత్తుతోన్న 'ఆర్‌ఎస్‌ఎస్ నమోదు' అంశంపై కూడా మోహన్ భగవత్ స్పందించారు. 'దీనికి సమాధానం చాలాసార్లు చెప్పాం కానీ, ఈ ప్రశ్నను తిరిగి తిరిగి అడుగుతారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభమైంది. అప్పట్లో మేము బ్రిటిష్ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేసుంటామని భావిస్తున్నారా? స్వాతంత్ర్యం అనంతరం చట్టాలు కూడా నమోదు తప్పనిసరి చేయలేదు. 'బాడీ ఆఫ్ ఇండివిద్యువల్స్' (వ్యక్తుల సమూహం)అనేరూపంలో కూడాచట్టబద్ధ హోదా ఉంది. సంఘ్‌ను కూడా అటువంటి సమూహం గా వర్గీకరించాం, మేము గుర్తింపు పొందిన సంస్థే' అని పేర్కొన్నారు.

'మూడుసార్లు ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించారంటే ప్రభుత్వం మమ్మల్ని గుర్తించినట్టే మేము లేకపోతే, ఎవరిని నిషేధించారు? ప్రతిసారీ కోర్టులు ఆ నిషేధాన్ని రద్దు చేశాయి. అసెంబ్లీ, పార్లమెంటులోనూ ఆర్ ఎస్‌ఎస్‌కు అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ ఎన్నోసార్లు ప్రశ్నలు అడిగారు. చట్టపరంగా, వాస్తవపరంగా చూస్తే సంఘ్ సంస్థ. మేము రాజ్యాంగ విరుద్ధం కాదు కాబట్టి, రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ఎన్నో సంస్థలు ఉన్నాయి, అవి కూడా నమోదు కాలేదు. హిందూ ధర్మం కూడా నమోదు కాలేదు'అని ఆయన అన్నారు. ఆర్ ఎస్‌ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పలువురు నాయకులు విమర్శలు గుప్పిస్తోన్న వేళ భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# వంతెన నిర్మిస్తేనే మేం ఓట్లేస్తాం..

## బీహార్‌లో మూడు గ్రామాల ప్రజల భీష్మప్రతిజ్ఞ



**పాట్నా, నవంబరు 9:** బీహార్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి, మహిళా సంక్షేమం, యువత ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారాయి. కానీ, గయకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని కొన్ని గ్రామాలకు మాత్రం అభివృద్ధి అనేది 77 ఏళ్లుగా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తమ దశాబ్దాల డిమాండ్‌ను నెరవేర్చని పాలకులపై వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మోర్హర్ నదిపై వంతెన నిర్మించే వరకు ఓటు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు. పత్రా, హెర్హంజ్, కేవల్‌డిహ్ అనే మూడు గ్రామాలకు చెందిన సుమారు 8,000 మంది ప్రజలు తరతరాలుగా ఒకే ఒక్క కోరిక కోరుతున్నారు. తమ గ్రామాలను బాహ్య ప్రపంచంతో కలిపే మోర్హర్ నదిపై ఒక వంతెన నిర్మించాలన్నదే వారి డిమాండ్. ఆ నదిని వారు "నిస్సహాయ నది"గా పిలుచుకుంటున్నారు. "బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం. 'పుల్ నహీ తో వోట్ నహీ' (వంతెన లేకుంటే ఓటు లేదు)" అని ఓ మహిళా ఓటరు స్పష్టం చేశారు. "77 ఏళ్లుగా అందరూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ హామీలు మాత్రం నెరవేర్చరు. వర్షాకాలంలో నదిలో నీటి మట్టం భుజాల వరకు వస్తుంది. మాకు అభివృద్ధి అంటే ఈ వంతెన నిర్మాణమే" అని ఆమె తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు ఈ గ్రామాలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు కోల్పోతాయి. నిత్యావసరాల కోసం మార్కెట్‌కు వెళ్లాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా, రైతులు తమ పంటను అమ్ముకోవాలన్నా ప్రాణాల మీద ఆశ వదులుకుని నదిని దాటాల్సిందే. అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లడం వీలుకాక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల పత్రా గ్రామానికి చెందిన సునీల్ విశ్వకర్మ అనే వ్యక్తికి అనారోగ్యం పాలవగా, నది దాటలేక సరైన సమయంలో వైద్యం అందక నది ఒడ్డునే ప్రాణాలు విడిచాడు. 'నది వల్లే వాడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయాం. అంబులెన్స్ రాలేదు. ప్రైవేట్ వాహనం మాట్లాడితే అది నదికి అవతలి వైపు ఉండిపోయింది' అని విశ్వకర్మ తల్లి కన్నీరు పెట్టుకున్నారు. గర్భిణులు 39 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలోపే మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 'వర్షాకాలంలో ఏటా ఇక్కడ కనీసం ఇద్దరు ప్రాణాలు కోల్పోతారు. మా బతుకులు ఇంత దుర్భరంగా ఉన్నాయి' అని మరో గ్రామస్థుడు వాపోయారు.

# బిజెపి ఎమ్మెల్యేపై పోక్సోకేసు నమోదు

## ఆయన సహాయక సిబ్బందిపైనా కిడ్నాప్ బెదరింపుల కేసు



**సిమ్లా, నవంబరు 9:** హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. చురా నియోజక వర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ హన్స్‌రాజ్‌పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. మైనర్‌గా ఉన్నప్పుడు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని, పెళ్లి పేరుతో మోసం చేశారని ఓ యువతి ఆరోపించడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు నమోదు కావ డానికి ఒక రోజు ముందే, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడితో పాటు మరో సన్నిహితుడిపై కిడ్నాపింగ్ కేసునమోదవడం గమనార్హం. బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న అనంతరం ఎమ్మెల్యే హన్స్‌రాజ్‌పై కేసునమోదు చేశారు. చిన్నారులపై లైంగిక నేరాల నిరోధక (పోక్సో) చట్టంలోని సెక్షన్ 6 (తీవ్రమైన లైంగిక దాడి), భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 69 (పెళ్లి పేరుతో మోసగించి లైంగిక దాడి) కింద ఈ కేసు ఫైల్ చేసినట్లు చంబా అద నపు ఎస్పీ హితేష్ లఖన్‌పాల్ ధ్రువీకరించారు.

# ఓటు చోరీని దాచేందుకే 'సర్'




## ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపైనే దాడి

## నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే విజయం మాదే

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### బీహార్‌లో మార్పు ఖాయం: తేజస్వి

**న్యూఢిల్లీ, నవంబరు 9:** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానా మాదిరే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర లోనూ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వాటిని త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు. ఓటు చోరీని కప్పిపుచ్చుకునేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నిర్వహించారని రాహుల్ వ్యాఖ్యానించారు. బిజెపి, ఇసి ఉమ్మడి భాగస్వామ్యంతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరంలోనూ, ఆ తర్వాత బీహార్ ఎన్నికల సభల్లోనూ రాహుల్ గాంధీ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా, ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే బీహార్‌లో ఖచ్చితంగా ఇండియా కూటమి బంపర్ మెజారిటీతో గెలుస్తుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్‌ఐఆర్) అనేది ఓట్ల చోరీని కప్పిపుచ్చే ప్రయత్నమని విమర్శించారు. దీంతో ఓట్ల చోరీని సంస్థాగతం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి జరుగుతోంది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కలిసి ఈ చర్యను సమన్వయం చేస్తున్నారు. ఫలితంగా దేశం తీవ్రంగా నష్టపోతోంది. భారత మాతకు నష్టం జరుగుతోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

**మార్పు కోసమే ఓటేయండి: తేజస్వి:** బీహార్ ఎన్నికల్లో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, ఖచ్చితంగా ఇండియా కూటమి విజయం సాధించనుందని కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. తొలి దశ పోలింగ్‌లో బీహార్ ప్రజలు మార్పు కోసం ఓటేశారని, రేపు జరిగే మలివిడత ఎన్నికల్లో కూడా ఓటర్లు అదే చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరి రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో తేజస్వి యావద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీహార్‌లో ఎన్‌డిఏ పాలనలో ఏంచేశారో చెప్పడం లేదని ప్రధాని మోడీ, సిఎం నితీశ్‌కుమార్‌లను లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం ఉన్న 17 నెలల సమయంలో ఇచ్చిన రిజర్వేషన్‌గురించి ప్రధాని, మరె వరైనా మంత్రులుగానీ మాట్లాడటం లేదని,ప్రజలకు లభించాల్సిన 65 రిజర్వేషన్‌ను ప్రధాని ఇవ్వలేదని విమర్శించారు.ఆయన బీహార్‌కు, గుజరాత్‌కు ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# జపాన్‌లో మంత్రుల జీతాలు 'కట్'



ప్రధాని సనాయే తకాయిచి సంచలన నిర్ణయం

**టోక్యో, నవంబరు 9:** జపాన్‌లో నూతన అధ్యాయానికి తెరలేపారు ఆ దేశ ప్రధాని సనాయె తకాయిచి. తనతో పాటు పార్లమెంట్‌లోని క్యాబినెట్ సభ్యులందరికీ చెల్లించే అదనపు భత్యాలపై ఇకపై కోత విధిస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. దీనిపై మంగళవారం ఆ దేశంలో జరగబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రుల జీతాలను తగ్గించాలని ఎంతో కాలంగా వాదిస్తున్న తకాయిచి అక్టోబర్‌లో జరిగిన తన ప్రారంభ సమావేశంలోనే ఈ విషయం పట్ల ఆమె వైఖరిని స్పష్టం చేశారు. క్యాబినెట్ సభ్యులకు జీతాలకు మించి అదనపు భత్యాలు చెల్లించకుండా ఉండేందుకు చట్టసవరణ తీసుకొచ్చేందుకు తాను పనిచేస్తానని నాడు ఆమె పేర్కొన్నారు. జపాన్‌లో పరిపాలనా సౌలభ్యత, ఆర్థిక సంస్కరణల పట్ల నిబద్ధతను ప్రదర్శిం చడంలో భాగంగానే తకాయిచి చేస్తున్న విస్తృత ప్రయత్నాల్లో ఇదొక చర్య. ప్రస్తుతం, అక్కడ ఒక్కో చట్టసభ సభ్యునికీ నెల జీతం 1.294 మిలియన్ యెన్‌లు ఉండగా ప్రధాని అదనంగా 1.152 మిలియన్ యెన్‌లు పొందుతున్నారు. క్యాబినెట్ మంత్రులకు 4,89,000 యెన్‌లు భత్యంగా చెల్లిస్తున్నారు. ఖర్చు తగ్గింపు చర్యలలో భాగంగా ప్రధాని అదనపు వేతనం నుంచి 30 శాతం, మంత్రులు 20శాతం చొప్పున తిరిగి ఇస్తున్నారని ఆ దేశ క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి మినోరు కిహారా ధృవీకరించారు. ఫలితంగా ప్రధాని 3,90,000 యెన్‌లు, మంత్రులు ఒక్కొక్కరు 1,10,000యెన్‌ల చొప్పున పుచ్చుకుంటున్నాం న్నారు. నూతన ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కొత్త సంకీర్ణ భాగస్వామి అయిన జపాన్ ఇన్నోవేషన్ పార్టీ స్వాగతించింది.

# నిజ్జర్ హత్య కేసు.. కెనడాకు ఉప్పందించిన బ్రిటన్ గూఢచారులు!



**ఒట్టావా, నవంబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌ను ఉద్దేశిస్తూ కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల దౌత్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కెనడాలో కొత్తగా ఏర్పడిన మార్క్ కార్నీ ప్రభుత్వం న్యూఢిల్లీతో బంధాన్ని పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో నిజ్జర్ హత్యపై తాజాగా విడుదలైన ఓ డాక్యుమెంటరీ ప్రకారం బ్రిటిష్ నిఘా సంస్థ కొందరి కాల్స్‌లోకి చొరబడి సేకరించిన సమాచారాన్ని కెనడాకు అప్పగించింది. దీంతో హార్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధాలున్నాయంటూ ఆ దేశాధికారులు ఆరోపణలు చేశారు. భారత ప్రభుత్వం కోసం పనిచేస్తున్న కొందరు వ్యక్తులు ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జె) ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ, నిజ్జర్ గురించి చర్చించుకుంటుండగా యుకె ప్రభుత్వ కమ్యూనికేషన్స్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వారి కాల్స్ ట్రాక్ చేసినట్లు బ్లూమ్‌బెర్గ్ ఒరిజినల్స్ విడుదల చేసిన 'ఇన్‌సైడ్ ది డెత్ దట్ రాక్డ్ ఇండియాస్ రిలేషన్స్ విత్ ది వెస్ట్' అనే డాక్యుమెంటరీ వెల్లడించింది. ఆ కాల్స్‌లో పన్నూ, నిజ్జర్ గురించి భారత ప్రభుత్వం తరఫున పనిచేస్తున్న వ్యక్తులు చర్చించుకున్నట్లు పేర్కొంది. అనంతరం నిజ్జర్‌ను ఎలా హత్య చేయాలనే ప్లాన్ గురించి మాట్లాడుకున్నట్లు బ్రిటిష్ నిఘా సంస్థ గుర్తించినట్లు తెలిపింది. యుకె, యుఎస్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య ఉన్న 'ఫైవ్ ఐస్' ఇంటెలిజెన్స్ షేరింగ్ ఒప్పందంలో భాగంగా బ్రిటన్ జూలై 2023 చివరలో ఈ సమాచారాన్ని కెనడాకు చేరవేయడంతో నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో పురోగతి కనిపించినట్లు విడియో డాక్యుమెంటరీ తెలిపింది. కఠినమైన షరతుల కింద మాత్రమే ఈ దేశాలు నిఘా సమాచారాన్ని పంచుకుంటాయని.. ఎలాక్ట్రానిక్ వ్యవస్థలకు దూరంగా ఉంచుతూ ఎటువంటి సమాచారాన్ని అయినా అధికారులు వ్యక్తిగతంగా వెళ్లి అందజేస్తారని తెలిపింది. అదేవిధంగా నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన వివరాలను కూడా బ్రిటన్ అధికారులు కెనడా ప్రభుత్వానికి ఇచ్చినట్లు వెల్లడించింది. కాగా, ఈ డాక్యుమెంటరీ విడుదలైన తర్వాత సిక్కు సమాఖ్య యుకె భద్రతా మంత్రి డాన్ జార్విస్‌కు లేఖ రాసింది. అందులో నిజ్జర్ హత్యపై ఎంపిలు ప్రశ్నించినప్పుడు బ్రిటన్ ప్రభుత్వం ఈ విషయాలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించింది.



# మరణించిన తర్వాత శరీరంలో రక్తప్రసరణ..

## వైద్య చరిత్రలోనే తొలిసారి

### ఆసియాలోనే మణిపాల్ ఆస్పత్రి వైద్యుల ఘనత

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఢిల్లీ వైద్యులు వైద్య చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికారు. ద్వారకలోని మణిపాల్ ఆస్పత్రి వైద్యులు మరణించిన మహిళ శరీరంలో ఆగిపోయిన రక్తప్రసరణను తిరిగి ప్రారంభించారు. మరణించిన ఆమె అవయవాలను దానం చేసేందుకు వీలుగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు వారు వెల్లడించారు. ఆసియాలోనే ఈ ఘనత సాధించిన మొదటి ఆస్పత్రి తమదేనని ఛైర్మన్ శ్రీకాంత్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. మోటార్ న్యూరాన్ వ్యాధి కారణంగా పక్షవాతం బారిన పడిన గీతాచావ్లా (55) అనే మహిళ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండగా కుటుంబసభ్యుల ఈ నెల 5న ఆమెను మణిపాల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి మరింత దిగజారడంతో మరుసటి రోజు ఆమె మరణించింది. అయితే గీతా చావ్లా అవయవాలు దానం చేయాలనుకుంటున్నట్లు మృతురాలి కుటుంబం తెలియజేయడంతో అక్కడి వైద్యబృందం నార్మోథెర్మిక్ రీజినల్ పెర్ఫ్యూజన్ (ఎన్ఆర్‌పి) అనే అరుదైన ప్రక్రియను నిర్వహించింది. ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేటర్ (ఇసిఎంఒ)ను ఉపయోగించి వైద్యులు మృతురాలి ఉదర అవయవాల్లో రక్త ప్రసరణను విజయవంతంగా పునఃప్రారంభించారు. తర్వాత అవయవాలు సేకరించారు. ఎన్ఆర్‌పిని ఉపయోగించి కాలేయం, మూత్రపిండాలను సురక్షితంగా తీసి ఇతరులకు విజయవంతంగా అమర్చినట్లు వైద్యులు పేర్కొన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచే కాకుండా ఇకపై సహజ మరణాల తర్వాత కూడా మృతుల నుంచి అవయవాలు సేకరించడం సాధ్యమేనని నిరూపించామన్నారు.




# షట్‌డౌన్ సంక్షోభం

## అమెరికాలో 1700పైగా విమానాలు రద్దు

**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్‌ను తగ్గించాలన్న ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) ఆదేశాలతో విమానయాన సంస్థలు వరుసగా 1700కి పైగా విమానాలను రద్దు చేశాయి. దీంతో దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ ప్రకారం నిన్న మధ్యాహ్నానికే 1700కి పైగా విమానాలు రద్దయ్యాయి. ముఖ్యంగా నార్త్ కరోలినాలోని షార్లెట్ విమానాశ్రయంలో అత్యధికంగా 130 విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. అట్లాంటా, చికాగో, డెన్వర్, నెవార్క్ వంటి ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టులలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. న్యూయార్క్ నగర పరిసరాల్లోని విమానాశ్రయాల్లో సిబ్బంది కొరత కారణంగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. షట్‌డౌన్ కొనసాగితే రానున్న రోజుల్లో రద్దయ్యే విమానాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం 40 విమానాశ్రయాల్లో 4 శాతం విమానాలను తగ్గించామని, మంగళవారం నుంచి ఈ సంఖ్యను మరింత పెంచి, శుక్రవారం నాటికి 10 శాతానికి చేర్చుతామని ఎఫ్ఏఏ తెలిపింది. షట్‌డౌన్ కొనసాగి, మరింత మంది ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు విధులకు దూరమైతే మరిన్ని కోతలు విధించాల్సి వస్తుందని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ హెచ్చరించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా దాదాపు నెల రోజులుగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు జీతాలు అందడం లేదు. దీంతో చాలామంది అనారోగ్య కారణాలు చూపి విధులకు గైర్హాజరవుతున్నారు. ఇప్పటికే ఉన్న సిబ్బంది కొరతకు ఇది తోడవడంతో విమానాల నిర్వహణ కష్టంగా మారింది. జీతాలు లేకుండానే వారానికి ఆరు రోజులు తప్పనిసరిగా ఓవర్ టైమ్ చేయాల్సి వస్తోందని, కొందరు తమ కుటుంబ ఖర్చుల కోసం రెండో ఉద్యోగం కూడా చేసుకుంటున్నారని నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ ఆకస్మిక పరిణామాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మనమందరం ప్రయాణాలు చేస్తాం. అందరికీ ఎక్కడికో ఒకచోటికి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాను' అని మియామి నుంచి డొమినికన్ రిపబ్లిక్‌కు వెళుతున్న ఎమ్మా హోల్గిన్ అనే ప్రయాణికురాలు తన ఆవేదన వ్యక్తం చేశారు.

# ట్రంప్ జోక్యంవల్లే భారత్ పాక్ ఉద్రిక్తతల సర్దుబాటు

## బాకు విక్టరీ పెరేడ్‌లో పాక్‌ప్రధాని షరీఫ్



**బాకు, నవంబరు 9:** భారత్, పాకిస్థాన్ మధ్య గత మే నెలలో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చి, యుద్ధాన్ని నివారించింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపేనని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ప్రశంసించారు. ఆయన 'ధైర్యవంతమైన, నిర్ణయాత్మక నాయకత్వం' వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని కొనియాడారు. అజర్‌బైజాన్ రాజధాని బాకులో జరిగిన విక్టరీ డే పరేడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో షెహబాజ్ మాట్లాడుతూ "ట్రంప్ జోక్యంతో దక్షిణాసియాలో శాంతి పునరుద్ధరించబడింది. ఒక పెద్ద యుద్ధం నివారించబడింది, తద్వారా లక్షలాది మంది ప్రాణాలు నిలిచాయి" అని పేర్కొన్నారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల అనంతరం మే 10న ఇరు దేశాలు 'పూర్తి, తక్షణ కాల్పుల విరమణ'కు అంగీకరించినట్లు ట్రంప్ అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పాకిస్థాన్ ఈ ఘనతను ట్రంప్‌కు ఆపాదిస్తుండగా, భారత్ మాత్రం ఈ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ విషయంలో ఏ మూడో వ్యక్తి ప్రమేయం లేదని, నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిగిన అనంతరం ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారానే ఒక అవగాహనకు వచ్చాయని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది. ఇదే కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. కరబాఖ్‌లో అజర్‌బైజాన్ సాధించిన విజయం కశ్మీర్ అణచివేతకు గురైన అన్ని దేశాలకు ఆశాకిరణం అని ఆయన అభివర్ణించారు. ఈ విక్టరీ డే పరేడ్‌లో అజర్‌బైజాన్ సైనిక దళాలతో పాటు పాకిస్థాన్, తుర్కియే సైనికులు కూడా కవాతు నిర్వహించారు. పాకిస్థాన్‌కు చెందిన జేఎఫ్17 థండర్ జెట్ల వైమానిక ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది.

# సంక్షిప్తంగా..

## కుప్పకూలిన సైనిక హెలికాప్టర్: ఏడుగురు మృతి



**మాస్కో, నవంబరు 9:** రష్యాలో ఆర్మీకి చెందిన హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. యుద్ధ విమానాల విడి భాగాలు తయారు చేసే కంపెనీకి చెందిన సిబ్బందితో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కూలింది. దీంతో మంటలు ఎగిసిపడగా హెలికాప్టర్‌లోని ఏడుగురు ప్రయాణికుల్లో నలుగురు సజీవ దహనమయ్యారు. మిగిలిన ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. సాంకేతిక లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం దక్షిణ రష్యాలోని డాగేస్తాన్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని రష్యా మంత్రి యారోస్లావ్ గ్లాజోవ్ తెలిపారు. ఈ హెలికాప్టర్‌లో రష్యాలోని కిజ్ల్యార్ ఎలక్ట్రోమెకానికల్ ప్లాంట్‌కు చెందిన సీనియర్ సిబ్బంది ఉన్నారని ఆయన వెల్లడించారు.

## ఆసిమ్ మునీర్‌కు విశేషాధికారాలపై వెల్లువెత్తిన నిరసనలు




**ఇస్లామాబాద్, నవంబరు 9:** పాక్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్‌కు అపరిమిత అధికారాలు కట్టబెట్టేలా రాజ్యాంగ సవరణకు సిద్ధమైన షహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆదివారం నిరసన కార్యక్రమాలకు దిగాయి. ప్రభుత్వ చర్యలతో రాజ్యాంగ పునాదులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. పాక్‌లోని రాజ్యాంగబద్ధ వ్యవస్థల అధికారాలు, రక్షణలను సమూలంగా మార్చేలా పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణను తీసుకొచ్చింది. దీని ప్రకారం, సైన్యం, నావికాదళం, ఎయిర్‌ఫోర్స్‌కు అధిపతిగా ఆర్మీ చీఫ్‌ను నియమించేలా ప్రత్యేక చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ (సీడీఎఫ్) పదవిని ఏర్పాటు చేయనున్నారు. ఫీల్డ్ మార్షల్ స్థాయి అధికారికి ఈ పదవిని కేటాయిస్తారు.

## ఎలుగుబంట్ల కట్టడికోసం రంగంలోకి సైన్యం



**టోక్యో, నవంబరు 9:** జపాన్‌లో పెరిగిపోతున్న ఎలుగుబంట్ల అరాచకాన్ని కట్టడిచేసేందుకు ఏకంగా ప్రభుత్వం సైన్యాన్నే రంగంలోకి దించింది. వాతావరణ మార్పులతో ఆహార వనరుల కొరత, శీతాకాలంలోనూ వెచ్చని ఉష్ణోగ్రతలతో హైబర్‌నేషన్ (సుషుప్తావస్థ) ఆలస్యం కావడంతో భల్లూకాలు జనావాసాల్లోకి వస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వెళ్లడంతో అక్కడ పండ్ల చెట్లు, ఇతర చెట్లు విపరీతంగా పెరగడం కూడా వీటి సంచారం పెరుగుదలకు కారణంగా నిపుణులు చెబుతున్నారు. కజనో పట్టణంలో ఎలుగుబంట్ల సంచారం ఇటీవల విపరీతంగా పెరిగింది. రైల్వే స్టేషన్లు, రిసార్టులు, సూపర్ మార్కెట్లతోపాటు పాఠశాలల్లోనూ నిత్యం తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఏప్రిల్ నుంచి ఎలుగుబంట్ల దాడుల్లో 13 మంది చనిపోయారని, దాదాపు వంద మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు.

## విదేశాల్లో ఉన్న మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ల అరెస్ట్



**చండీగఢ్, నవంబరు 9:** విదేశాల్లో ఉంటూ భారత్‌లో నేర కార్యకలాపాలు సాగిస్తున్న ఇద్దరు మోస్ట్‌వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్‌ను భారత సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు అరెస్ట్ చేశారు. వెంకటేష్ గార్గ్‌ను జార్జియాలో అరెస్ట్‌చేయగా మరో గ్యాంగ్‌స్టర్ భాను రానాను అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ ఆపరేషన్‌లో హర్యానా పోలీసులు కూడా భాగమయ్యారు. త్వరలో వీరిని భారత్‌కు తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అరెస్టైన వారిలో భాను రానాకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉండటం గమనార్హం. బిష్ణోయ్ గ్యాంగ్‌లో అతడు కీలక సభ్యుడు. కర్నల్ ప్రాంతానికి చెందిన రానాపై చాలా కేసులు ఉన్నాయి. హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల్లో ఇతడు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇక వెంకటేష్ గార్గ్‌పై దేశంలో 10కిపైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి.

## పోకిరీలు వాడేది బుల్లెట్లు,ఎస్‌యువి థార్‌లే: డిజిపి

**గురుగ్రామ్, నవంబరు 9:** అల్లరి మూకలు పోకిరీలే ఎక్కువగా బుల్లెట్లు, థార్ ఎస్‌యువిలు వాడుతున్నారని వారిని వదిలేయబోమని హర్యానా డిజిపి ఓ పిసింగ్ వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. గురుగ్రామ్‌లో విలేకరులతో మాట్లాడిన ఓపీ సింగ్, వాహనాల తనిఖీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మేము రోడ్డుపై వెళ్లే అన్ని వాహనాలను ఆపి తనిఖీ చేయం. కానీ, ఒక థార్ కారు కనిపిస్తే దాన్ని ఎలా వదిలేస్తాం? బుల్లెట్ బైక్ కనిపించినా అంతే. ఎందుకంటే సమాజంలో అల్లరిచిల్లరగా తిరిగే వాళ్లంతా ఇలాంటి వాహనాలనే వాడుతున్నారు.

10-11pg6exHMNWJQE.qxdo/p:10-11pg6exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1



# కృష్ణకు రికార్డు వరద



## ● శ్రీశైలం, పులిచింతలకీ అదే ప్రవాహం ● పోతిరెడ్డిపాడు పరిధిలో ప్రాజెక్టులు కళకళ

రాజంపేట, నవంబరు 9 ప్రభాతవార్త: కృష్ణ బేసిన్‌లో రికార్డు స్థాయిలో వరద ప్రవాహం ఈ ఎడాది నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్టుకు పులిచింతల ప్రాజెక్టు కూడా ఆల్ టైం రికార్డ్ స్థాయిలో వరద ప్రవాహం వచ్చింది. 1994-95 సీజన్‌లో 2039.87 టీఎంసీ రికార్డు ప్రవాహం నమోదు కాగా 30 ఏళ్ల తరువాత ఆ రికార్డు బ్రేక్ అయింది. ఈ సీజన్‌లో శ్రీశైలం, పులిచింతలకి కూడా ఆల్ టైం రికార్డు వరద ప్రవాహం నమోదు అయింది. శ్రీశైలం ప్రాజెక్ట్‌కి 01-06-25 నుండి 06-11-25 వరకు రికార్డు స్థాయిలో 2278 టీఎంసీల వరద ప్రవాహం వచ్చింది. 1994-95లో 2039.87 టీఎంసీ రికార్డు ప్రవాహం నమోదైంది. పులిచింతల నిర్మాణం తరువాత 2022-23 సీజన్‌లో 1285.43 టీఎంసీల వరద ప్రవాహం వచ్చింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 1477.1 టీఎంసీల వరద ప్రవాహం నమోదుకావడం విశేషం.

### రాయలసీమ ప్రాజెక్టులలో 90శాతం పైబడి నీరు

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఆధారిత రాయలసీమ ప్రాజెక్టలలో ప్రస్తుతం నీటి నిల్వ సామర్థంలో 90శాతం పైబడి నీరు నిలువ ఉంది. ఈనెల 5నాటి లెక్కల ప్రకారం గోరుకల్లు ప్రాజెక్టు 12.44 టీఎంసీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 10.68 టీఎంసీల నిల్వ ఉంది. అవుకు 4.15 టీఎంసీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 2.22 టీఎంసీల నిల్వ వుంది. గండికోట 26.85 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 26.53 టీఎంసీల నిల్వ వుంది. వామికొండ 1.68 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 1.35 టీఎంసీల నిల్వ వుంది. సర్వారాయసాగర్ 3.06 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1 టీఎంసీల నీరు నిల్వ వుంది. చిత్రావతి 10 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 9.2 టీఎంసీల నిల్వ వుంది. పైడిపాలెం 6 టీఎంఏటీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 5.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మైలవరం 6.5 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 6.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వెలుగోడు 16.95 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 15.8 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఆర్-1 ప్రాజెక్టు 2.13 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1.75 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఆర్-2 ప్రాజెక్ట్ 22.44 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1.68 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బ్రహ్మసాగర్ ప్రాజెక్టు 17.730 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 17 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం పోతిరెడ్డిపాడు ఆధారిత ప్రాజెక్టుల పూర్తి నిల్వ సామర్థ్యం 109.93 టీఎంసీలు కాగా ప్రస్తుతం 98.53 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# రైల్వేల అభివృద్ధికి నిధులు

## తాడేపల్లిగూడెం, నవాబ్ పాలెం మధ్య రూ.80.06 కోట్లతో రైల్ ఓవర్ బ్రిడ్జి

రాజంపేట, నవంబరు 9 ప్రభాతవార్త: విజయవాడ రైల్వే డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు వరదలా వస్తున్నాయి. అనకాపల్లి ఎంపి ఎం రమేష్ నాయుడు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రైల్వే అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారు. ఆయన సిఫార్సులతో రైల్వే బోర్డు భారీగా నిధులను మంజూరు చేస్తోంది. తాజాగా అనకాపల్లి, తుని రైల్వే స్టేషన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.19.61 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రీమియం వెయిటింగ్ హాల్, కొత్త బుకింగ్ ఆఫీస్ నిర్మాణం, ప్రయాణికులు విడిది చేసేందుకు రిటైరింగ్ రూమ్స్ నిర్మాణానికి రూ.10.93 కోట్లు నిధులు మంజూరు చేశారు. అలాగే అనకాపల్లి, తుని రైల్వేస్టేషన్లలో సిఓపి షెల్టర్లు నిర్మించేందుకు, మాడ్యులర్ టాయిలెట్స్ కోసం రూ.8.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అలాగే చెన్నై- కోల్‌కత్తా నేషనల్ హైవే-16లో పుల్ల చేబ్రోలు రైల్వే స్టేషన్ మధ్య (ఎల్‌సి నెంబర్ 363 బి) రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.46.23 కోట్ల నిధులు మంజూరు చేశారు. అలాగే దెందులూరు భీమడోలు రైల్వే స్టేషన్ల మధ్య రెండు లైన్ల రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి, అదేవిధంగా తాడేపల్లిగూడెం, నవపాలెం స్టేషన్ల మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.80.06 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులను 18నెలల లోపు నిర్మించాలని విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు టెండర్ల ప్రక్రియను కూడా చేపట్టారు.



# పొట్టకూటి కోసం వచ్చి పరలోకానికి

## వరి కోత యంత్రానికి విద్యుత్తు వైరు తగిలి ఇద్దరు మృతి

### కాకినాడ జిల్లా రామయ్యపాలెంలో ఘటన

గండేపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: వరి కోత యంత్రాన్ని వ్యాన్‌పై ఒకచోట నుండి మరొక చోటకి తరలిస్తుండగా 11 కె.వి విద్యుత్ వైరు తగిలి ఇద్దరు మృతి చెందిన సంఘటన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్యపాలెంలో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నుండి పొట్టకూటి కోసం వచ్చిన వరి కోత యంత్రం యజమాని కరిపెట్టి సింహాద్రి అప్పన్న, డ్రైవర్ గడ్డం సందీప్‌లు విద్యుతాఘాతుకానికి గురై మృతి చెందారు. జగ్గంపేట సిఐ శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై కె.శివనాగబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కరిపెట్టి సింహాద్రి అప్పన్న(57) అదే మండలం రాపాక గ్రామానికి చెందిన డ్రైవర్ గడ్డం సందీప్(34) ఇద్దరూ గండేపల్లి మండలం రామయ్యపాలెం మీదుగా సింగరంపాలెం వరి కోత యంత్రాన్ని వ్యాన్‌పై ఎక్కించుకుని తీసుకు వెళుతున్నారు. ఈ క్రమంలో రామయ్య పాలెం శివారులోకి వచ్చేసరికి కిందకు వేలాడుతున్న 11 కె.వి విద్యుత్తు వైరు కోత మిషన్ ఇనుప గొట్టానికి తాకడంతో షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఆ వైరును తప్పిస్తుండగా విద్యుత్ ఘాతుకానికి గురై సందీప్, అప్పన్న అక్కడికక్కడే మృతి చెందారని వారు తెలిపారు. గండేపల్లి ఎస్సై శివ నాగబాబు కేసు నమోదు చేయగా జగ్గంపేట సి.ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలకు పంచమా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన తెలిసిన కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

# బాలిక మృతి... వీడిన మిస్టరీ

## ● నిందితుడు ఎలక్ట్రీషియన్ శ్రీనివాసు ● ఎస్పీ రాహుల్ మీనా వెల్లడి



రామచంద్రపురం (కోనసీమ బ్యూరో), నవంబరు 9 ప్రభాతవార్త: రామచంద్రపురంలో ఐదో తరగతి చదువు తున్న బాలిక సిర్రా రంజిత అనుమానాస్పద మరణం మిస్టరీకి వీడింది. ఈ ఘటన ను ఆత్మ హత్యగా మలిచేందు కు చేసిన ప్రయత్నం వెనుక నిందితుడి నాటకం బయట పడిందని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. తల్లిదండ్రులతో సన్నిహి తంగా ఉంటూ ఇంట్లో ఎలక్ట్రికల్ పనులు చేసే స్థానిక పెయ్యలపేటకు చెందిన ఎలక్ట్రీషియన్ పెయ్యల శ్రీనివాసు ఆర్థిక ఇబ్బందులు, ఈఎంఐల ఒత్తిడి, చెల్లెలి వివాహ ఖర్చులకు రూపాయి దొరకడం లేదన్న ఆవేదనతో ఆ ఇంట్లో చోరీకి యత్నించాడు. ఈ నెల 3న రంజిత ఇంట్లో ఒంటరిగా ఉండగా, చోరీకి వచ్చిన శ్రీనివాసును బాలిక ప్రశ్నించడంతో అతడు గాబరా పడ్డాడు. విషయం తల్లికి చెబుతుందన్న భయంతో రంజితను గొంతు నులిమి హత్య చేశాడు. తరువాత బాలిక మెడకు చున్నీ కట్టి సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మ హత్యలా సర్దు బాటు చేశాడు. అనంతరం స్కూల్ వద్దకు వెళ్లి సిసి ఫుటేజ్ నకలు తీసుకుని బాలిక ఆత్మ హత్య చేసుకుందని ఒక మెసేజ్ రాసి వాట్సాప్‌లో పెట్టి దృష్టి తప్పించే ప్రయత్నం చేశాడు.

### ఆ మెసేజ్ బండారం బట్టబయలు చేసింది.

ఆ సందేశమే పోలీసుల దృష్టిని శ్రీనివాసు పైకి తిప్పింది. అనుమానాస్పద సమాచారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. డిఎస్‌పి రఘువీర్ ఆధ్వర్యంలో ఐదు బృందాలు పగలు, రాత్రి డిస్టింక్షన్స్ లేకుండా దర్యాప్తు జరిపాయి. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, సీసీ ఫుటేజ్ ఆధారంగా చివరకు శ్రీనివాసును పోలీసు బృందాలు అరెస్టు చేశాయి. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మూడు సార్లు రామచంద్ర పురం వచ్చి విచారణను స్వయంగా పర్య వేక్షి ంచారు. చివ ˆకు పెయ్యల శ్రీనివాసు ప్రధాన నిందితుడని నిర్ధారించారు. నిందితుడిని హాజరుపరిచి వివరాలు వెల్లడించారు.

# వైద్యుల నియామకాలు చేపట్టాలి

## వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు సీఆర్ఎం బృందాలు

విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వైద్య సేవలతో పాటు మాతా శిశు సంరక్షణ చర్యలు బాగున్నాయని కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వైద్యారోగ్య శాఖకు కేంద్ర బృందం పలు సూచనలు చేసింది. ఈ నెల 4 నుంచి పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో పర్యటించిన కామన్ రివ్యూ మిషన్(సీఆర్ఎం) బృందాలు మంగళగిరిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో కమీషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ సంచాలకులు చక్రధరబాబు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులతో సమావేశమయ్యాఇ. కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ జోయ ఆలీ రజ్వీ, ఉప కార్యదర్శి డాక్టర్ భవానీ సింగ్ నేతృత్వంలోని బృందాల సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వాసుపత్రులతో పాటు, జిల్లా ఆస్పత్రిల్లోని ఎన్‌సీడీ క్లినిక్‌లలో వైద్యులను నియమించాలి. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పునశ్చరణ తరగతులు నిర్వహించాలి. ఆస్పత్రిల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, అగ్నిమాపక వ్యవస్థ సమర్థంగా సాగేలా చూడాలి. ఎన్‌సీడీ సర్వేల్లో గుర్తించిన పీడితులను సకాలంలో పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయాలి. మానసిక సమస్యలున్న వారికి కౌన్సెలింగ్ చేరువ చేయాలి. పెండింగ్‌లో ఉన్న కాటరాక్ట్ శస్త్రచికిత్సలు త్వరగా పూర్తి చేయాలి. టీబీ స్క్రీనింగ్‌ను సమర్థంగా నిర్వహించాలి. క్షయ రోగులకు ఎక్స్‌రే సేవలు, నగదు సాయం అందచేతలో అడ్డంకులు అధిగమించాలి. రెండు జిల్లాల్లో 19 ఆసుపత్రులను పరిశీలించిన కేంద్రబృందం, వైద్య సేవలు, ఎఫ్ఆర్ఎస్, డేటా నమోదు, ఆశా, ఏఎన్ఎం యూప్‌ల నిర్వహణ, ప్రసూతి, శిశు సేవలు తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసిందని వైద్యారోగ్య శాఖ కమీషనర్ వీరపాండియన్ తెలిపారు. సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు స్థానికులతో మమేకపై సేవలందిస్తున్న తీరు, విద్యా శాఖ, అంగన్‌వాడీల సమన్వయం బాగుందని బృందం పేర్కొన్నట్లు చెప్పారు.



స్వామి అమ్మవార్ల లక్షబిల్వ, కుంకుమార్చనలు

# శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట

## స్వామికి బిల్వార్చన... అమ్మవారికి లక్ష కుంకుమార్చన

శ్రీకాళహస్తి, నవంబరు 9 ప్రభాతవార్త: కార్తీక మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిటలాడుతోంది. ఆదివారం కదలి తరంగాల్లా భక్తులు కదలి వచ్చారు. ఓ వైపు భక్తుల తాకిడి. రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ. విఐపిల తాకిడి, సేవలతో పునీతం. ముక్కంటీశునికి లక్ష బిల్వార్చన, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామి అమ్మవార్లకు అలంకార మండపంలో ప్రత్యేకంగా నియమించిన వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్ అచ్చితా గురుకుల్, ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి అభిషేక గురుకుల్ సూరి వేద మంత్రాలను పఠిస్తుండగా బిల్వాలను సమర్పిస్తూ పూజించారు. కాగా అమ్మవారికి ప్రత్యేకంగా రాజమండ్రి నుంచి అందించిన కుంకుమతో అభిషేకించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు.

# క్షేత్ర పర్యటనకు ట్రెయినీ ఐఏఎస్‌లు

## మార్గనిర్దేశనం చేసిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ట్రైనీ ఐఏఎస్‌లు పర్యటనలో భాగంగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని ఈ అవగాహన ముున్ముందు విధి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ ్మశ అన్నారు. ముస్సోరిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికా రులు మూడు బృందాలుగా ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ నేపథ్యంలో ట్రెయినీ ఐఏఎస్‌లకు కలెక్టర్ జి.లక్ష్మీ ్మశ ఆదివారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమావేశం నిర్వహించి ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ ఆర్పీ) కింద ఆరు రోజుల క్షేత్ర పర్యటనను విజయవం తంగా పూర్తిచేసేందుకు మార్గనిర్దేశనం చేశారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, మండలాలు, గ్రామాల వివరాల తో పాటు సాంస్కృతికంగా, పర్యాటకంగా కీలక ప్రాం తాల గురించి వివరించారు. నిర్దేశ టూర్ షెడ్యూల్‌కు అనుగుణంగా జరిగే క్షేత్ర పర్యటనలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, వివిధ శాఖల అధికారులతో సమావేశాలతో పాటు స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంపొందించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి వాటి సందర్శనతో పాటు స్వయం సహాయక సంఘాలు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో సమావేశాలతో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు, సహజ వనరుల నిర్వహణ తదితరాలపైనా అవగాహన పెంపొందించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్ఎ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీకాళహస్తిలో అభివృద్ధికి అటవీ వివాదాలు తొలగించండి

## డిప్యూటి సిఎం పవన్‌కు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విన్నపం

శ్రీకాళహస్తి, నవంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏళ్ళ తరబడి జటిలంగా ఉన్న అటవీశాఖకు సంబంధించిన వివాదాలతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని వాటిని పరిష్కరించాలని డిప్యూటి సిఎ, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి విన్నవించారు. శ్రీకాళహస్తి అభివృద్ధిలో భాగమైన ఎస్ఎస్ కెనాల్, అలాగే శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగ గ్రామాల్లో రిజర్వ్ ఫారెస్టు భూ వివాదాలు జటిలంగా మారి శాంతి భద్రతల సమస్యగా పరిణమించిందని ఎంఎల్‌ఏ డిప్యూటి సిఎంకు విన్నవించారు. కాగా బివిపురంలో అటవీశాఖ భూములు రైతులకు మధ్య వివాదం నడుస్తుందన్నారు. కాగా సింహాచల కండ్రిగలో దళితులకు సంబంధించిన భూములకు పట్టాలిచ్చారని అయితే ఆభూములు రిజర్వ్ ఫారెస్టు అంటూ రైతులను తరిమివేసి వనసంరక్షణ సమితి సారధ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలను అటవీశాఖ చేపట్టగా దళిత రైతులు అడ్డుకున్నారని వారికి చూపుతామన్న అధికారులు చివరకు ఆరుకిలో మీటర్ల దూరంలోని అంజనేయపురం గ్రామానికి సమీపంలో భూములు కేటాయిస్తే ఎలా వెళతారని దాంతో రైతులు కోర్టును ఆశ్రయించి వనసంరక్షణ సమితి పనులను అడ్డుకున్నారని డిప్యూటి సిఎం దృష్టికి తెచ్చారు. కాగా ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవటానికి అటవీ పరిధిలో ట్రెంచ్‌లు ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. ఈ వివాదాలకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించి సత్వరం పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ భరోసా ఇచ్చారు.

# వేదోక్తంగా కార్తీకమాస పూజలు



ఇంద్రకీలాద్రి, నవంబరు 9 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. సకల లోకాలు, సకల జీవరాశులు సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ దుర్గమ్మవారి సన్నిధిలో ఆదివారం సూర్య ఉపాసన సేవ నిర్వహించారు. కార్తీకమాసం ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఇఓ వికె శీనానాయక్ మధ్యాహ్నం వరకు అంతరాలయ దర్శనాలు రద్దు చేశారు. భక్తులకు మంచినీరు తదితరాలు అందిస్తూ త్వరితంగా క్యూలైన్లు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

### దాతల విరాళాలు

దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణ పథకానికి మంగళగిరికి చెందిన పోలవరపు వెంకట సాయి, మనోజ్ చౌదరి, నీరజ వారి కుటుంబీకులు రు.1,00,501ల విరాళాన్ని శనివారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన కొడాలి సుబ్బారావు, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం ను వారి కుమార్తు కొడాలి నగేష్‌బాబు పేరిట అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త ్రం, మెమంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

### దుర్గమ్మవారి ఆలయానికి రావాలని కంచిపీఠాధిపతికి ఆహ్వానం

దుర్గమ్మవారి ఆలయానికి వచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకుని భక్తులకు అనుగ్రహభాషణం ఇవ్వాలని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణలు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారిని కోరారు. ఆదివారం తాడేపల్లిలో



వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కంచికామ కోటిపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారిని కలిసి వారిని ప్రార్థించగా వారు మన్నించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఆలయానికి శ్రీ స్వామివారు వచ్చే అవకాశముందన్నారు.



# వాడపల్లి వెంకన్న సేవలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు

ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 9 ప్రభాతవార్త: ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు, చైర్మన్, ముదునూరి వెంకటరాజు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ చైర్మన్, ఆలయ డిప్యూటీ కమిషనర్ బండారు సత్యానందరావు, తనయుడు యువనాయకులు బండారు సంజీవ్, శ్రీస్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. స్పీకర్ వెంట అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం

పాలకొల్లు, నవంబరు 9 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్రమదానం చేశారు. రూ.3 కోట్లతో జరుగుతున్న గౌడ, శెట్టిబలిజ కల్యాణ మండప స్లాబ్ నిర్మాణ పనుల్లో కార్మికులతో కలిసి పనిచేశారు. పారపట్టి ఇసుక, కంకరను గమేళాల్లో వేసుకుని నెత్తి మీద పెట్టుకొని మిల్లర్లలో వేశారు. కాంక్రీట్ పనుల్లోనూ పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా పనిచేశారు. కొద్దిసేపు కార్మికులతోనూ మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రూ.1.50 కోట్లు మంజూరై మొదటి స్లాబు పనులు జరిగాయి అన్నారు. వైసిపి ప్రభుత్వంలో రూపాయి ఖర్చుకు అర బస్తా సిమెంట్ పని నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కల్యాణ మండప నిర్మాణ పనులు మొదలుపెట్టి పూర్తిచేసే బాధ్యత నాదంటూ మాట ఇచ్చానని... నేడు మాట నిలుపుకునేలా కూటమి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేయడంతో మళ్లీ పనులు మొదలయ్యాయన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గౌడ శెట్టిబలిజ కల్యాణ మండప కమిటీ నాయకులు మేకా కోటేశ్వరరావు, పితాని వెంకట్, పెచ్చెట్టి బాబు, అప్పారి ఉమామహేశ్వం ˇరావు, అంగర చిన్న, బొక్క గంగాధర్ రావు, ఏఎంసి చైర్మన్ కోడి విజయ భాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, గండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఏడుకొండలు, కుక్కల సత్యనారాయణ, గోపాలకృష్ణ, గుబ్బల ఏడుకొండలు, రాచమల్ల మీరయ్య, కౌరు సందీప్ కుమార్, కేతరాజు, నున్న బోయిన సత్యనారాయణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

10-11P□g7exHMNWJQE.qxdo/p:10-11P□g7exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1



# నేడు ఏపీకి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్

## 12న సీఎం చంద్రబాబుతో భేటీ



విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆంధ్రప్రదేశ్ రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం (నవంబర్ 10) నాడు గుంటూరు జిల్లాకు రానున్నారు. మరుసటి రోజు వాటర్‌షెడ్ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఆయన పర్యటన వివరాలను అధికారులు వెల్లడించారు. కేంద్ర మంత్రి చౌహాన్ నవంబర్ 10న రాత్రి 8:40 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి కారులో బయలుదేరి రాత్రి 9:45 గంటలకు గుంటూరులోని ఐటీసీ హోటల్‌కు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేయనున్నారు. నవంబర్ 11వ తేదీ ఉదయం 9:30 గంటలకు హోటల్ నుంచి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బయలుదేరి 9:45 గంటలకు గుంటూరు మండలం వెంగళాయపాలెం చేరుకుంటారు. అక్కడ 10:30 గంటల వరకు క్షేత్ర సందర్శన చేస్తారు. అనంతరం ఆయన నల్లపాడులోని లయోల పబ్లిక్ స్కూల్‌కు 11 గంటలకు చేరుకుని, అక్కడ వాటర్‌షెడ్ మహోత్సవ్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అక్కడి నుంచి బయలుదేరి ఉండవల్లిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసానికి శివరాజ్ చౌహాన్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నివాసం నుంచి తిరిగి బయలుదేరి సాయంత్రం 5:30 గంటలకు ఐటీసీ హోటల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే వాటర్‌షెడ్ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. సాయంత్రం 6:45 గంటలకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి భేటీ అవుతారు. రాత్రి 7:45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరుతారు. రాత్రి 8:25 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి శివరాజ్ సింగ్ చౌహాన్ తిరిగి ప్రయాణం అవుతారని మంత్రి కార్యాలయం తెలిపింది.

# 'హనుమాన్'ను పకడ్బందీగా అమలుచేయాలి

**- మానవ, ఏనుగుల ఘర్షణ నివారణ, జంతువుల సంరక్షణ లక్ష్యం**

**- ప్రత్యేకమైన కాలపరిమిత, కార్యాచరణ అవసరం - రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా చూడాలి - ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**



పలమనేరు, నవంబరు 9 ప్రభాతవార్త: మానవులు, ఏనుగుల మధ్య సంఘర్షణ నివారించడంతోపాటు సరి కొత్త సాంకేతికతతో అటవీ జంతువులకు సంరక్షణ చేపట్టేందుకు రాష్ట్ర అటవీశాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్టు వివరాలను ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తెలుసుకున్నారు. 11 అంశాలతో కూడిన ఈ ప్రాజెక్టును అటవీ శాఖాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పవన్ కల్యాణ్‌కి వివరించారు. హనుమాన్ ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని నిర్దిష్ట కాలపరిమితి అవసరం అన్నారు. అధునాతన టెక్నాలజీతో కొత్త యాప్‌ను రూపొందించి మార్చి 3వ తేదీ లోపు అందుబాటులోనికి తీసుకురావాలని ఆదేశించారు. అటవీశాఖ, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనిపై చర్చించేందుకు నవంబర్ 3వ వారంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మానవులు, జంతువుల మధ్య సంఘర్షణను తగ్గించేందుక తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్టు బాగుంది అయితే ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు కాల పరిమితి పెట్టుకోవాలన్నారు. ఏనుగులతో తీవ్రంగా దెబ్బతింటున్న పంటల స్థానంలో ప్రత్యామ్నాయాలు ఎలా? దానికి రైతులు ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలన్నారు.

**ప్రత్యేకయాప్‌ను సిద్ధం చేయండి**

మానవ, వన్యప్రాణి సంఘర్షణను తగ్గించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న గజ ప్రజాయాప్ స్థానంలో నూతన సాంకేతికతో ప్రత్యేకయాప్‌ని సిద్ధం చేయండి, తమ పరిసర ప్రాంతాల్లో సంచరించే జంతువులు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా ఆ యాప్ ఉండాలి. ఏనుగులకు ప్రత్యేక రెడియో కాలర్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నుండి అనుమతి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**గ్రామస్థాయిలో సర్పమిత్ర వాలంటీర్లు**

హనుమాన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణాల్లో మాదిరి గ్రామాల్లోనూ జనావాసాల్లోకి వచ్చిన పాముల నుంచి ప్రజలకు హానీ కలగకుండా సర్పమిత్రలను ఏర్పాటు చేసేందుకు ప్రతి పంచాయితీ పరిధిలో వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు అటవీ శాఖాధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామస్థాయిలో ముందుకు వచ్చే సర్పమిత్ర వాలంటీర్లకు అటవీ శాఖ నుంచి ప్రోత్సాహకాలందించాలని పవన్ సూచించారు.

**ప్రజల నుండి పార్టీ శ్రేణుల నుంచి అర్జీల స్వీకరణ**

పలమనేరు పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, జనసేన, టిడిపి, బిజేపి నేతలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి ప్రజల నుండి, జనసేన శ్రేణుల నుంచి అర్జీలు వచ్చాయి. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# తిరుమల అన్నప్రసాదాల నాణ్యత అభినందనీయం

## వైసిపి ఎమ్మెల్సీ అంబటి రాంబాబు ట్వీట్


తిరుమల, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు రుచిగా శుచిగా అన్న ప్రసాదాలను టిటిడి అందిస్తుండటం అభినందనీయమని వైసిపి ఎంఎల్‌సి అంబటి రాంబాబు తెలిపారు. ఆదివారం ఆయన శ్రీవారి దర్శనానంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కుటుంబసభ్యులతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నాణ్యమైన అన్నప్రసాదాలను భక్తులకు అందిస్తోందని, భోజనశాల పరిశుభ్రత, రోజుకు లక్షమంది భక్తులకు భోజనాన్ని అందించడం నిర్వహణ చేస్తుండటం తనకు అర్థంకాలేదన్నారు. తాను అక్కడే భోజనం చేసి యూట్యూబ్‌లో వీడియో పోస్టుచేయడం ఇప్పుడు టిటిడి పనితీరుకు నిదర్శనం అని పేర్కొన్నారు.



# రాయపూడి వద్ద కృష్ణానదిలో ఇద్దరు యువకులు గల్లంతు

## అధికార యంత్రాంగం గాలింపు చర్యలు

గుంటూరు, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తూళ్లూరు మండలం రాయపూడి గ్రామ సమీపంలోని లాంచీల రేవు వద్ద ఇద్దరు యువకులు ఆదివారం నాడు గల్లంతయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. అమలాపురానికి చెందిన పవన్, గిద్దలూరుకు చెందిన దినేష్ రాజధాని పనులు చేసుకుంటూ ఉన్నారు. వీరు పనిచేస్తున్న కంపెనీ వద్దే పనిచేస్తున్న మరో ఇద్దరితో కలిసి ఆదివారం లాంచీల రేవు వదనద కృష్ణానదిలో స్నానం చేసేందుకు అందులోకి దిగారు. స్నానం చేస్తూ పవన్, దినేష్ నీటిలో గల్లంతయ్యారు. కాగా మణికంఠ, పవన్ బయటకు వచ్చారని తెలిపారు. తుళ్లూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కలగయ్య, స్థానిక రెవెన్యూ సిబ్బంది, సమీపంలోని జాలర్లు కలిసి పడవులతో గాలింపు చర్యలు చేపట్టారు.



# వెలుగులోకి వచ్చిన 60 కొత్త జాతుల సీతాకోక చిలుకలు

హైదరాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ములుగు అభయారణ్యంలో 60 రకాల కొత్త జాతుల సీతాకోక చిలుకలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలోనే మొదటిసారి 8 రాష్ట్రాల వైల్డ్ లైఫ్, వరల్డ్ ఫర్ నేచర్ సంస్థలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. 60 మంది పరిశోధకులు లక్నవరం, తాడ్వాయి, పస్రా అడవుల్లో 3 రోజులు పర్యటించి 60 రకాల సీతాకోక జాతులను గుర్తించారు. సీతాకోక చిలుకల గుర్తింపుతో జిల్లాకు దేశ వ్యాప్తంగా పేరు వస్తుందని స్థానిక రేంజర్ నరేందర్ తెలిపారు.

## కల్తీనెయ్యి కేసు

# సిట్ ముందుకు మాజీ చైర్మన్ వైవి?

## బ్యాంకు ఖాతాల వివరాలపై నేడు హైకోర్టు తీర్పు



తిరుమల, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి సరఫరా జరిగిందనేది దాదాపు నిగ్గుతేల్చేసిన సిబిఐ సిట్ అధికారులు, అక్రమాలకు వంతపాడిన సూత్రధారుల వ్యవహారంపై దృష్టి పెట్టింది. ఇప్పుడు టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిట్ విచారణ చేయక తప్పదనేది తేలిపోయింది. ఆయన వ్యక్తిగత సహాయకుడు, ఆర్థికలావాదేవీలు పర్యవేక్షించిన చిన్నఅప్పన్నను సిట్ అరెస్ట్‌చేసి కటకటాల్లోకి పంపింది. అతని నుండి ఇటీవల వరుసగా రెండురోజులు రాబట్టిన సమాచారం మేరకు ఇప్పుడు కల్తీనెయ్యి వ్యవహారం వైవి వరకు చేరిందనేది తెలుస్తోంది. వైవి సుబ్బారెడ్డి 2019నుండి 2023వ సంవత్సరం వరకు టిటిడి చైర్మన్‌గా రెండు దఫాలు కొనసాగారు. ఆ కాలంలోనే నెయ్యి సరఫరాలో కల్తీ జరిగిందనేది తేలినా ఎందుకు కొనసాగించారు, దానివెనుక ఏ మేరకు లాభపడ్డారనేది అంశాలపై సిట్ విచారణకు వీలుగా వైవి, అతని సతీమణి బ్యాంకు ఖాతాల వివరాలను సిట్ సంబంధిత బ్యాంకుశాఖను కోరింది. అయితే బ్యాంకు లావాదేవీల వ్యవహారాల వివరాలు వెల్లడించలేనని, దీనిపై శనివారం సుబ్బారెడ్డి తరపున న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కల్తీనెయ్యి కేసులో సిట్ దర్యాప్తు వేగంగా సాగుతున్న తరుణంలో సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించడం కీలక పరిణామంగా మారింది. తన వివరాలను సిట్ కోరిందని, దానిపై కొంత సడలింపు కోరుతూ పిటిషన్ వేయడం సంచలనంగా మారింది. ఎవరైనా అనుమానంపై లావాదేవీలపై కొంత సమాచారం రావడానికి బ్యాంకు ఖాతాలు కోరవచ్చునేది హైకోర్టుకు సిట్ కూడా నివేదిక ఇచ్చింది. కల్తీనెయ్యిలో సుబ్బారెడ్డి పాత్రపై వివరాలు రాబట్టేందుకే బ్యాంకు ఖాతాలు వివరాలు కోరామని, సుబ్బారెడ్డి పిటిషన్ కొట్టివేయాలని సిట్ హైకోర్టుకు విన్నవించింది. అయితే నేడు హైకోర్టులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయనేది వెలువడించనున్న తీర్పుపై ఆధారపడి ఉంది. ఇప్పటికే కల్తీనెయ్యి వ్యవహారం పలు మలుపులు తిరిగి టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాత్ర వరకు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారనేది కీలకంగా మారింది. కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రపై కూడా సిట్ దర్యాప్తు కొనసాగించే అవకాశం స్పష్టంగా తెలుస్తోంది. 2020వ సంవత్సరం నుండి టిటిడికి తిరుమల ఆలయానికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యి సరఫరా చేశారనేది సిట్ తేల్చిసిన రిపోర్టు. ఈ వ్యవహారంలో గత బోర్డు సభ్యుల పాత్రకంటే అప్పటి టిటిడి అధికారుల పాత్ర కీలకంగా మారిందనేది సంచలనంగా మారింది. ఇప్పటికే అరెస్టయిన తొమ్మిది మంది నిందితుల రిమాండ్ రిపోర్టుల ఆధారంగా టిటిడి అధికారుల పాత్రపై సిట్ ఆరా తీసేందుకు రంగం సిద్ధమైంది. లడ్డూలను కలుషితం చేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరి పాపం పండుతుందనేది మాత్రం సిట్ అధికారుల చేతిలో కీలకం. ఈ కల్తీ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎంతమందికి పడనుందనేది ఈ నెలాఖరులోపు తేలిపోనుంది.

# గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా ఎపిని మారుస్తాం

**రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి**

విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీని రూ. 1081 కోట్లతో గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఏపీఆర్‌డీసీ సభ్యులు పూర్తి సహకారం అందించాల న్నారు. విజయవాడ నగరంలోని ఆర్‌బి ఇఎన్‌సీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్పొరేషన్ సభ్యులందరితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిరక్ష్యం చేసిం దని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయక పోవడంతో రాష్ట్రంలో వేల కి.మీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నా యన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 5 నెలల కాలంలోనే రాష్ట్రా న్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దా మన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖపై ప్రజల్లో సానుకూలత నెల కొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో కొంత మేర రహ దారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దృష్టి పెడుతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బం దులు ఉన్నప్పటికీ రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. గతంలో అధ్వానంగా ఉన్న రాష్ట్ర రహదారులకు నేడు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ. 2,500 కోట్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరో రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వరలో పనులు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. ఆర్డీసీ సభ్యులపై రోడ్ల బాధ్యత ఉందని, స్థానికంగా ఆయా సభ్యుల పరిధిలో ఉన్న రహదారుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్థిక సమస్యలను సమన్వయ పరుచుకుంటూ, నిధులను సమీకరించి రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. రహదారులకు సంబంధించి అను నిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్ డి బి, నాబార్డ్ వంటి బ్యాంకులు ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నా రు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) మోడల్‌తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివృద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ నూతన సభ్యులు వారి పరిధిలో రహదారులను పరిరక్షిస్తూ సమస్యలు ఎదురైతే మంత్రి దృష్టికి తీసుకు రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యులు అయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఏపీ ఆర్డీసీ ఎండి ఎల్.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# అర్ధరాత్రి లాడ్జిల ఆకస్మిక తనిఖీ

## 6 కిలోల గంజాయి స్వాధీనం



నెల్లూరు క్రైమ్, నవంబరు 9 ప్రభాతవార్త: నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడంలో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా లాడ్జిలు, హోటల్స్‌ను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులు సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గంజాయి స్మగ్లర్లు దొరకడం విశేషం. శనివారం అర్ధరాత్రి సంతపేట పరిధిలోని ఓ లాడ్జిలో సిఐ వీరసోమయ్య తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేయగా, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గత రాత్రి, తెల్లవారు జాము వరకు లాడ్జీలు, హోటల్స్, డార్మెంటరీలు, గెస్ట్ హౌస్‌లు, రిసార్టులలో రికార్డులు, సిసిటివి, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ ఎన్‌ఓసి, జిఎస్‌టి, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, విజిటర్స్ ఐడి కార్డులనుఆకస్మిక తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను పరిశీలించారు. స్థానికేతర పోలీసు అధికారులతో 77 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ఒక్కొక్క బృందంలో ఒక ఇంచార్జ్ ఆఫీసర్, ఒక ఉమెన్ పీసీతో పాటు మరో ముగ్గురు సిబ్బందితో ఏర్పాటు చేసి ఈ తనిఖీలను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా 77 బృందాలచే హోటళ్ళు, లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారుల తనిఖీలలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. హోటళ్ళు లాడ్జీలలో 31 మాత్రమే ఫైర్ ఎన్‌ఓసి కలిగి ఉన్నవని, 34 మాత్రమే జిఎస్‌టి సర్టిఫికేట్ కలిగి ఉన్నట్లు గుర్తించారు. 36 మాత్రమే ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉన్నట్లు, 23 మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేట్ కలిగి ఉన్నట్లు పోలీసుల పరిశీలనలో వెల్లడైంది. 59 హోటల్లో మాత్రమే సిసిటివి కెమెరాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘనలకు గానూ సంబంధిత పోలీస్ అధికారులు పబ్లిక్ సేఫ్టీని దృష్టిలో పెట్టుకొని చట్ట పరిధిలో తీసుకోవాల్సిన తగు చర్యల గురించి ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం సీసీ కెమెరాలు తప్పని సరిగా అన్ని హోటళ్ళు లాడ్జీలలో ఏర్పాటు చేసుకోవాలని, లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగించబడతాయని, నియమాలు ఉల్లంఘించిన అన్ని స్థావరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, డయల్ 112కు గానీ తెలియచేయాలని ప్రజలకు ఆమె సూచించారు.




# పట్టణాభివృద్ధిలో ప్రణాళికా విభాగం కీలకం

విజయవాడ కార్పొరేషన్, నవంబరు 9 ప్రభాతవార్త: అభివృద్ధిలో పట్టణ ప్రణాళికా విభాగం కీలకమైందని, ప్రణాళికా విభాగం తోనే ఎలాంటి అభివృద్ధైనా సాధ్యమని, క్షేత్రస్థాయి విధుల నిర్వహణలో అనేక ఒత్తిడులు, సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌కు క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు భర్తీ కావడం లేదని, పట్టణాల్లో ప్లానింగ్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు కల్పిస్తే క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు నూతనంగా సర్వీస్ రూల్స్ ఏర్పాటుపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎసిపి మోహన్‌బాబు, జోనల్ అధ్యక్షుడు వసీంబేగ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఆర్డీడీపీ నాయుడు, నాలుగో జోన్ అధ్యక్షులు రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, జి.కృష్ణ, రతన్‌రాజు, టీపీఎస్ సునీత, మతీన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# కాపు ఉద్యమానికి ఆద్యుడు మిరియాల

విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త: కాపుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడి ఉద్యమానికి ఆద్యుడుగా నిలిచిన మిరియాల వెంకటరావును స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. కాపు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్‌లో ఆదివారం కాపునాడు వ్యవస్థాపకుడు మిరియాల వెంకటరావు 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పల్లా శ్రీనివాస్, పివిఎన్ మాధవ్‌లు పాల్గొని మిరియాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులకు రాజకీయంగా అన్యాయంగా జరుగుతోందంటూ 1988లో ఆయన విజయవాడలో ఇరవై లక్షల మందితో సమావేశం ఏర్పాటు చేసి, కాపునాడును ఏర్పాటు చేశారని, నాటి నుంచి కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని కాపు, తెలగ, ఒంటరి, తూర్పుకాపు, మున్నూరు కాపులను ఏకతాటికిపై తీసుకొచ్చేందుకు కృషి చేసి కాపులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలని, విద్య, ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు సందర్భాల్లో ఉద్యమించారన్నారు. కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సాగించిన వెంకటరావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కెఆర్‌పిఎస్ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాసరావు, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ఎనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, అడ్‌హాక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న, అప్పల రామ్మూర్తి, గంధం వెంకటరావు, వెంకట రమణ, నీరుకొండ రామచంద్రరావు, కర్రి నాగేశ్వరరావు, రామారావు, సిరసపల్లి నూకరాజు, బోగాది సన్యాసిరావు, కళావతి, అమ్మజీ, రౌతు గోవింద్, మహేష్ పాల్గొన్నారు.

10-11pg10fVRS.qxdo/p:10-11pg10fVRS.qxd 1/1/02 7:48 AM Page 1



## హాంగ్‌కాంగ్ సిక్సస్:
# ఛాంపియన్‌గా పాకిస్థాన్
### 43 పరుగుల తేడాతో కువైట్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టు హాంగ్ కాంగ్ సిక్సస్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన 2025 ఎడిషన్ ఫైనల్లో కువైట్‌పై 43 పరుగుల తేడాతో గెలుపొంది, ఆరోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 6 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 135 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ అబ్బాస్ అఫ్రిది (11) కువైట్ బౌలర్లను చీల్చి చెండాడాడు. ఓపెనర్లు అబ్దుల్ సమద్ (42), ఖ్వాజా నఫే (22) సైతం చెలరేగిపోయారు. మిగిలిన బ్యాటర్లలో షాహిద్ అజీజ్ డకౌట్ కాగా, మాజ్ సదాకత్ 10, షెహజాద్ 4 పరుగులతో అజేయంగా నిలచారు. కువైట్ బౌలర్లలో మీట్ భావ్సర్ 3 వికెట్లు తీశాడు. ఇక భారీ లక్ష్య ఛేదనలో కువైట్‌కు మెరుపు ఆరంభం లభించినప్పటికీ ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోవడంతో 5.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 92 పరుగులకే పరిమితమైంది. మాజ్ సదాకత్ 3 వికెట్లు తీసి కువైట్ వెన్ను విరిచాడు. ముహమ్మద్ షెహజాద్, అబ్బాస్ అఫ్రిది, అబ్దుల్ సమద్ తలో వికెట్ తీశారు. కువైట్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు అద్నాన్ ఇద్రీస్ (30), మీట్ భావ్సర్ (33) చెలరేగినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఆ తర్వాత వచ్చిన బిల్లాల్ తహిర్ (6), రవీజా సందరువన్ (1), కెప్టెన్ యాసిన్ పటేల్ (14) తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యారు. మొహమ్మద్ షఫిక్ డకౌటయ్యాడు. కాగా ఈ టోర్నీలో ఇప్పటికే భారత్ నేపాల్, యూఏఈ, కువైట్, శ్రీలంక వంటి పసికూన చేతుల్లో ఓడి క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరకుండానే నిష్క్రమించింది.




# శ్రీలంక చేతిలో టీమిండియా చిత్తు

**న్యూఢిల్లీ:** హాంగ్ కాంగ్ సిక్సెస్-2025 టోర్నమెంట్‌ను భారత్ జట్టు ఓటమితో ముగించింది. ఆదివారం శ్రీలంకతో జరిగిన పౌల్ గ్రూప్ మ్యాచ్‌లో 48 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 6 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 138 పరుగుల భారీ స్కోర్ సాధించింది. లాహిరు సమరకూన్ (14 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 52), కెప్టెన్ మధుశంక (15 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెరేగారు. భారత్ బౌలర్లలో ప్రతీ ఒక్కరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం 139 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 90 పరుగులకే పరిమితమైంది.




భారత్ బ్యాటర్లలో భరత్ చిప్లి (13 బంతుల్లో 41) టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ స్టువర్ట్ బిన్నీ (9బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో25) మెరుపులు మెరిపించాడు. ఈటోర్నీలో భారత్‌కు ఇది నాలుగో ఓటమి. అంతకు ముందు కువైట్, యూఏఈ, నేపాల్‌వంటిపసికూన చేతుల్లో మెన్ ఇన్ బ్లూ పరాజయం పాలైంది. దినేష్ కార్తీక్, రాబిన్ ఊతప్ప, బిన్నీ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ కూడా భారత్ క్వార్టర్ ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది.




## ఎయిర్ రైఫిల్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా
# రవీందర్
### ఎలావెనిల్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** పురుషుల50 మీటర్ల పిస్టల్‌లో రవీందర్ సింగ్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో ఎలావెనిల్ వలరివన్ కాంస్యం గెలుచుకుంది. భారత సైన్యంలో 29 ఏళ్ల నాయక్ సుబేదార్ అయిన రవీందర్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించడం ద్వారా తన షూటింగ్ కెరీర్‌లో అతి పెద్ద విజయాన్ని సాధించాడు. అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు ఒలింపియన్‌ఎలావెనిల్ వలరివన్ మహి ళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ఆకట్టుకునే ప్రద ర్శనతో ముందు కొచ్చింది. ఫైనల్‌లో ఆధిక్యం సాధించిన తర్వాత 26 ఏళ్ల ఎలావెనిల్ టాప్ పోడియం స్థానాన్ని కైవసం చేసుకునే ప్రయత్నంలో ఆమె 19వ షాట్‌లో 10.0 స్కోరు చేసి 3వ స్థానానికి పడిపోయింది. 22వ షాట్‌లో పేలవమైన 9.9 స్కోరుతో 232.0 పాయింట్లు సంపాదించి మూడవ స్థానంలో నిలిచింది. దక్షి ణ కొరియాకు చెందిన 2024 పారిస్ గేమ్స్ ఛాంపియన్ బాన్ హ్యోజిన్ 255 స్కోరుతో స్వర్ణం గెలుచుకుంది. అయితే 19వ షాట్ వరకు ఎలావెనిల్ కంటే వెనుకబడిన చైనా జూనియర్ ప్రపంచ ఛాంపియన్ వాంగ్ జీఫీ 254 స్కోరుతో రజతం సాధించింది. కాగా ఎలావెనిల్, మేఘన సజ్జనార్ మరియు శ్రేయ అగర్వాల్‌లతో కూడిన భారత మహిళల జట్టు 1893.3 పాయింట్లతో కాంస్యం గెలుచుకోగా, చైనా (1901.7) మరియు దక్షి ణ కొరియా (1899.9) వరుసగా స్వర్ణం మరియు రజతం గెలుచుకున్నాయి.

# టీమిండియా వైఫల్యాలు
### 100 రన్స్ కూడా చేయలేని స్టార్లు.. పాఠం నేర్వని పరాభవాలు

**న్యూఢిల్లీ:** టీమిండియా తరచూ వైఫల్యాలను మూటగ ట్టుకుంటోంది. గత వైఫల్యాల నుండి పాఠం నేర్వకపోవడంతో ఓనమాలు రాని, పసికూన జట్ల చేతిలో కూడా దారుణంగా పరాభం పాలవుతోంది. తాజాగా క్రికెట్‌లో పసికూన కువైట్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో 5.4 ఓవర్లలో 79 పరుగులకే టీమిండియా ఆలౌటైంది. భారత జట్టు టీ20 చరిత్రలో కొన్ని మ్యాచ్‌లలో 100 పరుగుల మార్కును కూడా చేరుకోలేకపోయింది. మెల్‌బోర్న్‌లో (2008, ఫిబ్రవరి) ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 74 పరుగులు చేసిన టీమిండియా టీ20 చరిత్రలో అత్యల్ప స్కోరుగా నమోదైంది. ఆ మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్ (26) మాత్రమే కొంతసేపు క్రీజులో నిలబడగలిగాడు. జట్టు 17.3 ఓవర్లలోనే కుప్పకూలి, మ్యాచ్‌ను దారుణంగా కోల్పోయింది. అలాగే న్యూజిలాండ్‌తో టీ20 ప్రపంచ కప్





2016 ప్రారంభ మ్యాచ్‌లో భారత్ దారుణంగా ఓడిపోయింది. న్యూజిలాండ్ స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశారు. మిచెల్ శాంట్నర్, ఇష్ సోధి బౌలింగ్ ముందు మొత్తం జట్టు 18.1 ఓవర్లలో కేవలం 79 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక కొలంబోలో శ్రీలంక (2021)తో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగులే టీమిండియా కష్టం మీద చేయగలిగింది. కోవిడ్ కాలంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టులో





చాలా మంది ఆటగాళ్లు ఐసోలేషన్‌లో ఉన్నారు. యువకులతో కూడిన జట్టు శ్రీలంక బౌలర్ల ముందు కష్టపడి, 20 ఓవర్లలో కేవలం 81 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇది భారత టీ20 చరిత్రలో అత్యంత బలహీనమైన బ్యాటింగ్ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది. దక్షిణాఫ్రికా (2015)తో కటక్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్లు విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్లు మొదటి నుంచీ ఒత్తిడి తెచ్చారు. మొత్తం జట్టు 17.2 ఓవర్లలో కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయింది. మరోసారి శ్రీలంక (2016) చేతిలో పరాభం చెందింది. పుణెలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత స్టార్ బ్యాటింగ్ లైనప్ మళ్లీ దారుణంగా కుప్పకూలింది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ కసున్ రజితా తన అరంగేట్ర మ్యాచ్‌లోనే 3 వికెట్లు పడగొట్టి భారత్‌ను షాక్‌కు గురిచేశాడు. మొత్తం జట్టు 18.5 ఓవర్లలో కేవలం 101 పరుగులు మాత్రమే చేయగలిగి మ్యాచ్‌ను కోల్పోయింది.

# మూడో టి20లో న్యూజిలాండ్ విక్టరీ

**న్యూఢిల్లీ:** మూడో టీ20లో ఉత్కంఠ భరితమైన ముగింపులో న్యూజిలాండ్ వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించింది. దీంతో ఐదు ఆటల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. ఆదివారం జరిగిన మూడో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీమర్ కైల్ జేమిసన్ వరుసగా రెండో మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చేసిన స్కోరుతో ఈ విజయం సాధ్యమైంది. నెల్సన్‌లో న్యూజిలాండ్ సాధించిన తొమ్మిది వికెట్లకు 177 పరుగుల స్కోరును అధిగమించే అవకాశం ఉన్నా కానీ రొమారియో షెపర్డ్ తన కెరీర్‌లో అత్యుత్తమ 49 పరుగుల కోసం చివరి బంతికి డీప్ బౌలర్‌గా క్యాచ్ ఇచ్చి 168 పరుగుల వద్ద ఔటయ్యాడు. 13వ ఓవర్లో వెస్టిండీస్ ఎనిమిది వికెట్లకు 88 పరుగులు చేసి ఆశలు వదులుకున్నట్లు అనిపించింది. ఆ తర్వాత షెపర్డ్ తోటి సీమర్ షమర్ స్ప్రింగర్ బంతిని క్లీన్ గా బౌండరీకి కొట్టడం ప్రారంభించారు. ఈ జంట కేవలం 6.3 ఓవర్లలోనే 78 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్ప్రింగర్ అద్భుతంగా బౌలింగ్ చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో 39 పరుగులు చేసి ఒక ఓవర్ మిగిలి ఉండగానే బౌలింగ్ చేశాడు.




గెలవడానికి 12 పరుగులు అవసరమైనప్పుడు, చివరి జంట జేమిసన్ వేసిన మొదటి 4 బంతుల్లో కేవలం రెండు మాత్రమే స్కోర్ చేయగలిగింది. ఓపెనర్ డెవాన్ కాన్వే 34 బంతుల్లో 56 పరుగులు చేసి రనౌట్ కావడంతో న్యూజిలాండ్ తన లక్ష్యాన్ని కోల్పోయింది. డారిల్ మిచెల్ మిడిల్ ఆర్డర్‌లో (41) ఆకట్టుకున్నాడు. 31 పరుగులతో అలిక్ అథనాజ్, 24 పరుగులు చేసిన అకీమ్ అగస్టే వెస్టిండీస్ లక్ష్యాన్ని ఛేదించడానికి స్థిరమైన ఆరంభాన్ని అందించినా 35 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోవడం వారి ఆశలను దెబ్బతీసింది. డఫీ 36 పరుగులకు మూడు, ఇష్ సోధి 34 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

Main tab page 7_Main tab page 7.qxd 11/10/2025 12:18 AM Page 1



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



# రేపు వెన్నా శ్రీరామమూర్తి స్వదేశీ గమనం

**- అమెరికా, కెనడా, దుబాయిల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనం**

**విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి విదేశీ పర్యటన పూర్తి చేసుకుని ఈ నెల 11న స్వదేశానికి చేరుకోనున్నట్లు ఆయన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా జూన్ 21న జరుపుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కెనడాలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో భారతదేశ ప్రతినిధిగా పాల్గొన్న ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అక్కడి భారతీయులకు వివరించారు. అదే విధంగా, అమెరికా, కెనడా, దుబాయి దేశాలలో పర్యటించి, అక్కడి విద్యా, వైద్య రంగాలు, వాటి నిర్వహణ పద్ధతులపై సమగ్ర అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఆ దేశాలు రోడ్లు, రవాణా వ్యవస్థల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు.



# ఏజెన్సీలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

**- పెరుగుతున్న పర్యాటకుల తాకిడివంజంగి**

**- మేఘాల కొండకు పోటెత్తిన పర్యాటకులు**

**ప్రభాతవార్త, పాడేరు**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో చలికాలం ప్రారంభం అయింది. దీంతో క్రమేపీ ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువ అవుతూ వస్తుంది. చలితో పాటు చలి మంచు ఏజెన్సీలో కురవడం మొదలైంది. దీంతో ప్రతి రోజూ తెల్లవారు జాము నుంచే మంచు కురుస్తుండటంతో రహదారులను మంచు కమ్మేస్తుందటంతో వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. మంచు ఉదయం 7 గంటల వరకూ కురుస్తూనే ఉంటుంది. చలి కాలంతో మంచు కురుస్తూ ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. జిల్లా లో ప్రముఖంగా ఉన్న అరకు ప్రకృతి అందాలతో పాటు వలిశ పూల అందాలు.. రైల్వే లైన్..గుహలు మంచు అందాలతో పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి. పొగమంచు మన్యాన్ని కమ్మేస్తు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. పాడేరు మండలం వంజంగి మేఘాల కొండను అలాగే తెల్లవారు జామున మేఘాల నుంచి చీల్చుకుంటూ వచ్చే సూర్యుని అందాలను తిలకించడానికి పర్యాటకుల తాకిడి ప్రారంభం అయింది. వంజంగి మేఘాల కొండ ప్రకృతి అందాలను తిలకించడానికి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కుటుంబ సభ్యులతో ఆదివారం వంజంగి మేఘాల కొండను సందర్శించి ఎంజాయ్ చేసారు. అంతేకాకుండా వంజంగి మేఘాల కొండను తిలకించడానికి పర్యాటకులు పోటెత్తారు. ఒక్క వంజంగి మేఘాల కొండను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు వాహనాలు రుసుం ఒక్క రోజు సుమారు 65 వేల రూపాయలు ఆర్వీ శాఖ చెక్ పోస్టులు ఆదాయం వచ్చిందంటే రానున్న రోజుల్లో ఎంత ఆదాయం వస్తుందో చూడాలి. అలాగే జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం కు కూడా పర్యాటకులు తాకిడి ప్రారంభం అయింది. ఇటీవల పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ కుటుంబ సమేతంగా కొత్తపల్లి జలపాతానికి వెళ్లి జలపాతంలో స్నానాలు చేసి సరదాగా గడిపారు. రాను రాను అల్లూరి జిల్లాలో ఉన్న పర్యాట ప్రదేశాలకు పర్యాటకుల తాకిడి అధికం కానుంది. ఆదివారం అల్లూరి జిల్లాలో నమోదు అయిన ఉష్ణోగ్రత ఈ విధంగా ఉన్నాయి. పాడేరు 12 డిగ్రీలు ఉష్ణోగ్రత, మినుములూరు 10డిగ్రీలు ఉష్ణోగ్రత, అరకువేలీ 14.1 డిగ్రీలు ఉష్ణోగ్రత, చింతపల్లి 15.5డిగ్రీలు ఉష్ణోగ్రత, డంబ్రిగూడ 13.7డిగ్రీలు ఉష్ణోగ్రత, జి.మాడుగుల 11.7 డిగ్రీలు ఉష్ణోగ్రత, ఇలా జిల్లా లో ఉన్న అన్ని మండలాల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ వస్తుంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత గణనీయంగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.







## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీలో విజయవంతంగా 144వ ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



అచ్యుతాపురంలోని బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఆధ్వర్యంలో 144వ ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి సుమారు 600 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు. వారిలో 450 మందికి శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్సలు అందించారు. పరీక్షల అనంతరం అక్కడికక్కడే తయారుచేసిన 330 ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేయగా, మరొక 146 మందికి అవసరమైన మందులు అందించారు. కంటి చూపును ప్రభావితం చేస్తున్న తీవ్రమైన సమస్యలు గల 45 మందికి కేటరాక్ట్ (ముత్యబిందు) శస్త్రచికిత్సలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వారి అందరినీ శస్త్ర చికిత్సల కోసం బ్రాండిక్స్ సిబ్బంది శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మజ్జిగ, పలహారాలు, మధ్యాహ్న భోజనం వంటి ఆతిథ్య సౌకర్యాలు కూడా కల్పించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ, బ్రాండిక్స్ ఇండియా సంస్థ చేపడుతున్న సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమని, ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు తోడ్పడటమే తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. బ్రాండిక్స్, శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రతినిధుల సహకారంతో ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది.



# భక్తులతో కళకళలాడిన సింహాద్రి



**- సింహాద్రప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**- సమర్థవంతమైన క్యూ లైన్ నిర్వహణతో భక్తులకు సాఫీ దర్శనాలు**

**సింహాచలం, నవంబర్ 9, ప్రభాతవార్త**

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సెలవు రోజు కావడంతో, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అప్పన్న దర్శనాలతో ఆలయ ప్రాంగణం భక్తి నినా దాలతో మారుమ్రోగి సింహాద్రి నాధుని ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళ లాడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయకార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్లు సమర్థవంతంగా నడిచేలా ఇంజనీరింగ్ విభాగానికి తగిన సూచనలు జారీ చేశారు. సహాయ కార్యనిర్వహణాధికారులు కె.తిరుమలేశ్వరరావు, వాడ్రేవు రమణమూర్తి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది సమన్వయంతో క్యూ లైన్లలో భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. రద్దీ కారణంగా ఎక్కువ సమయం క్యూ లైన్లలో వేచి ఉండే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులోఉంచారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో భక్తులు ప్రశాంతంగా, ఎలాంటి అసౌకర్యం లేకుండా శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దర్శనాన్ని పూర్తి చేసుకున్నారు. ఆలయ పరిసరాలు జైజై శ్రీమన్నారాయణ అంటూ నినాదాలతో నిండిపోయాయి.

# కాపు ఉద్యమానికి ఆద్యుడు మిరియాల



**గాజువాక, నవంబర్ 9, ప్రభాతవార్త**

కాపుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాటం సాగించి ఉద్యమానికి ఆద్యుడుగా నిలిచిన మిరియాల వెంకటరావును స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. కాపు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్‌లో ఆదివారం కాపునాడు వ్యవస్థాపకుడు మిరియాల వెంకటరావు 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పల్లా శ్రీనివాస్,పివిఎన్ మాధవ్ లు పాల్గొని మిరియాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులకు రాజకీయంగా అన్యాయంగా జరుగుతోందంటూ 1988లో ఆయన విజయవాడలో ఇరవై లక్షల మందితో సమావేశం ఏర్పాటు చేసి,కాపునాడును ఏర్పాటు చేశారని, నాటి నుంచి కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని గుర్తు చేశారు.కాపు, తెలగ, ఒంటరి, తూర్పుకాపు, మున్నూరు కాపులను ఏకతాటికిపై తీసుకొచ్చేందుకు కృషి చేశారని తెలిపారు.కాపులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలని,విద్య, ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు సందర్భాల్లో ఉద్యమిస్తూ వచ్చారని అన్నారు.కూటమి ప్రభుత్వం కాపులఅభ్యున్నతికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సాగించిన వెంకటరావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కేఆర్పీఎస్ రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు,అడ్హాక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న, కాపు నేతలు రావి.శ్రీనివాసరావు, అప్పలరామ్మూర్తి,గంధం వెంకటరావు,వెంకటరమణ,నీరుకొండ రామచంద్రరావు,కర్రి నాగేశ్వరరావు, రామారావు, సిరసపల్లి నూకరాజు, బోగాది సన్యాసిరావు, కళావతి, అమ్మజీ,రౌతు గోవింద్, మహేష్ పాల్గొన్నారు.

# సందడే.. సందడి.. కార్తీక వనభోజనాలతో కిక్కిరిసిన పార్కులు

**చిన్న, పెద్ద తారతమ్యం లేదు.. ఆటపాటలతో ఉల్లాసంగా జనం**

**విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**

కార్తీకమాసం మూడవ ఆదివారం కావడంతో పిక్నిక్ కు బంధుమిత్రులతో కలిసి పయనమయ్యారు. కార్తీక మాసం వచ్చిందంటే చాలు వన భోజనాలు గుర్తుకు వస్తాయి. చిన్నా, పెద్దా, అని వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ సరదాగా ఆట, పాటలతో, భక్తి భావంతో పూజలు చేస్తూ ఉసిరి చెట్టునీడన భోజనం చేస్తుంటారు. నగరం శివారులైన జూ పార్క్, ముడసలోవ పార్క్, దేవి పురం, ఆనందపురం వద్ద తోటలు, రామబాణం, అరకు, యారాడ తదితర ప్రాంతాల్లో పిక్నిక్ వెళ్లేవారు ఆనందం, ఆహ్లాదకరంగా సాగే వనభోజనాలు మన సంప్రదాయాలను చాటిచెబుతాయి. బంధువులు, స్నేహితులతో కలిసి చెట్ల నీడలో భోజనం చేయటాన్ని వన భోజనం అంటారు. అసలు కార్తీక మాసం వచ్చిందంటే చాలు ప్రతిఇంట్లో ఒక ఆధ్యాత్మిక





వాతావరణం నెలకొని ఉంటుంది. ఏడాది కాలంలో ఎప్పుడు కుదిరినా కుదరక పోయినాబంధు మిత్రులతో కలిసి సమయం గడింపేందుకు వనభోజనాలు గొప్పసందర్భంగా మారింది. కొన్ని కార్యాలయాల్లో పనిచేసే వారు కూడా తమ మిత్రులతో కలిసి వనభోజనాలకు పయనమయ్యారు. కుల సంఘాలు కూడా తమ కులంలో ఉన్న వారందరినీ ఒకే వేదిక పైకి తీసుకువచ్చి మన భోజన కార్యక్రమాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. పురాణ కథల ప్రకారం చెప్పాలంటే కార్తీక పురాణంలో వనభోజనాల ప్రసక్తి ప్రముఖంగా కనిపిస్తుంది. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు ఉన్న వనంలో, విష్ణుమూర్తిని అర్చించి వనభోజనం చేసినవారి సకల పాపాలూ తొలగిపోతాయన్నది పురాణంలోని మాట. ఈ సంప్రదాయాన్ని చూస్తే వనభోజనానికి ఎందుకంత ప్రాధాన్యతో అర్థమవుతుంది.

Main tab page 8_Main tab page 8.qxd 11/10/2025 12:19 AM Page 1



## పేకాట స్థావరంపై పీ.ఎం.పాలెం పోలీసుల మెరుపు దాడి

**- నలుగురు జూదరులు అరెస్ట్ రూ.25,100 లు నగదు స్వాధీనం**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



అసాంఘిక శక్తులపై పీ.ఎం.పాలెం పోలీసులు కొరడా ఝుళిపించారు..పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా సీఐ జి. బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎస్.ఐ. కె. భాస్కరరావు స్టాఫ్ సిబ్బంది మారికవలస ప్రాంతంలోని ఒక మామిడి తోటలో పేకాట శిబిరంపై మెరుపు దాడి నిర్వహించారు. పక్కా సమాచారంతో ఈ దాడిని నిర్వహించిన పోలీసులు, పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.25,100 లు నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన పేకాటరాయులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ జి. బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. పేకాట , ఇతర జూద కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి దాడులు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

## సందడిగా శిష్టకరణం వనభోజన సందడి

**ఆరిలోవ నవంబర్ 9 ప్రభాతవార్త**



సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు గొడబ గౌరీ ప్రభాకర్ దాస్ సారథ్యంలో ఆదివారం కార్తీక మాస వనభోజన సమారాధన ముడసర్లోవ పార్కులో సందడిగా జరిగింది. కొట్టక్కి రమేష్ కుమార్ ప్రార్థన గీతంతో ప్రారంభమైన కార్యక్రమం పాత కొత్త బంధువులు పరిచయాలు, పలకరింపులతో సరదాగా సాగింది. ఈ వన భోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు మంత్రి శ్యాంప్రసాద్ బంధువుల ఉద్దేశించి శుభాకాంక్షలు అందిస్తూ శిష్టకరణ సంఘాలలోనే సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ప్రత్యేకమైనదని, చక్కని క్రమశిక్షణతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. పలు ఆటపాటలు పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి అసోసియేషన్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు కుప్పిలి కరుణ కుమార్ బహుమతులు ప్రధానం చేయగా ద్వితీయార్థంలో బిజెపి మహిళా నాయకురాలు గొడవ కుమారి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్న పెద్ద వయసుకు సంబంధం లేకుండా మహిళలు, వృద్ధులు ఆటపాటలతో అందరూ కలిసిమెలిసి రోజంతా సరదాగా గడిపారు.

## మంచి ప్రవర్తనతో సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించండి

**- పెందుర్తి సీఐ సతీష్ కుమార్**

**- పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి మార్గదర్శకత్వంలో నేర నియంత్రణ చర్యలలో భాగంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పెందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. కౌన్సిలింగ్ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రౌడీషీటర్‌పై పోలీస్ విభాగం నిరంతర నిఘా ఉంచుతోందన్నారు. మీ కదలికలు, ప్రవర్తన, సామాజిక కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కాబట్టి మీరు సత్ప్రవర్తనతో జీవిస్తూ, మీ కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకోవాలని సూచించారు.అలాగే ఆయన గంజాయి, మత్తు పదార్థాల సేవన, విక్రయం లేదా రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సీఐ మరోసారి స్పష్టం చేస్తూ ఇప్పటికే 29 మంది రౌడీషీటర్లను మంచి ప్రవర్తనతో ఉండాలనే షరతుతో, పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట రూ.3 లక్షలు బైండోవర్ చేశాము అని తెలిపారు. ఇకపై ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడితే, వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామనీ అన్నారు. అదే విధంగా, రౌడీషీటర్లు తమ గత తప్పిదాలను పునరావృతం చేయకుండా, సమాజంలో ఆదర్శ పౌరులుగా మారి పోలీస్‌ప్రజా స్నేహంను బలపరచాలని సూచించారు. ఆయన చివరగా పేర్కొంటూ"మంచి ప్రవర్తనతో సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించండి అన్నారు. సద్భావనతో జీవించే వారిని పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది అన్నారు. నేరం చేయడం ధైర్యం కాదు, దానిని విడిచి సత్పథంలో నడవడం ధైర్యం," అన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో యువతి ఆత్మహత్యాయత్నం

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా పెందుర్తి పోలీసులు వేగవంతమైన చర్య కారణంగా ఆమె రక్షించబడింది..ఆదివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చినముషిడివాడ చాణిక్యనగర్ ప్రాంతంలో నివసించే గబ్బిలాపు భాగ్యలక్ష్మి (24) అనే యువతి, భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ కలహాల కారణంగా, తలుపులు వేసుకుని బాత్రూములోకి వెళ్లి లైజాల్ తాగినట్టు 112 ద్వారా పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందింది. సదరు సమాచారాన్ని అందుకున్న వెంటనే, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, బ్లూ కోల్ట్ పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్ తక్షణమే సదరు స్థలానికి చేరుకుని, స్థానికుల సహకారంతో ఇంటి తలుపులు విరగగొట్టి, బాధితురాలిని బయటకు తీసి, తక్షణమే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వేగవంతమైన స్పందనతో ఆ యువతి ప్రాణాపాయం నుండి బయటపడింది. ఈ సందర్భంగా, పోలీసులు చూపిన చాకచక్యం, మానవతా దృక్పథం మరియు తక్షణ సేవాతత్పరతను చూసి స్థానిక ప్రజలు వారిని హృదయపూర్వకంగా అభినందించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది చేసిన ఈ సేవా చర్య,"పోలీసులు ప్రజల రక్షకులు" అనే నినాదానికి తగినట్టుగా, మానవతకు నిదర్శనంగా నిలిచింది.

## బీచ్‌లో విద్యుత్ కాంతులను మెరుగుపరచండి..

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.**

**విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త**



విశాఖ వేదికగా జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ నగరానికి అధిక సంఖ్యలో అతిథులు ప్రతినిధులు రానున్నందున బీచ్ లో విద్యుత్ కాంతులను మెరుగు పరిచి, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఆర్కే బీచ్ నుంచి జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు బీచ్ లోను, తీర ప్రాంతంలోనూ జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్ తో కలిసి పర్యటించారు. ముందుగా.. మేయర్ ఆర్కే బీచ్ లో 1000 వాట్ల విద్యుత్ దీపాల ఏర్పాటుకు నాలుగు చోట్ల జరుగుచున్న పనులను పరిశీలించారు. విశాఖ బీచ్ కు అధిక సంఖ్యలో ప్రజలు, సందర్శకులు, విహారయాత్రికులు వస్తున్నందున రాత్రిపూట కూడా బీచ్ లో ఎక్కువ కాంతివంతమైన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి నిత్యం వెలిగేలా చర్యలు చేపట్టి సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ కు ఆదేశించారు . ఆర్కే బీచ్ నుండి పార్కు హోటల్ వరకు సెంటర్ మీడియన్ కు అందంగా లైటింగ్ స్ట్రిప్ ను తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని, కోకో ఎరీనా ప్రాం తంలో చీకటిగా ఉన్నందున విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, బీచ్ లో ప్రముఖుల విగ్రహాల కు పూర్తిస్థాయిలో శాశ్వతంగా లైట్లను ఏర్పాటుచేసి సముద్ర తీర ప్రాంతంలో విద్యుత్ కాంతులను మెరుగుపరచాలని పర్యవేక్షక ఇంజనీర్ కు ఆదేశించారు. బీచ్ లో వర్షపు నీరు పారుదలకు తాత్కాలికంగా వేసిన పైప్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నందున వాటిని సరిచేయాలని, బీచ్ లోకి వెళ్లేందుకు సందర్శకులకు ఇబ్బంది కలగకుండా మరమ్మతుకు గురైన మెట్లను ,రాంపులను మరమ్మత్తు పనులు వెంటనే పూజ చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజుకు ఫోన్ ద్వారా ఆదేశించారు. బీచ్ లో సందర్శకులు రాత్రిపూట కూడా ఎక్కువ సమయం ఉంటుం దందున వారి భద్రత దృష్ట్యా లైఫ్ గార్డుల పనివేళలను మార్చి రాత్రి పది గంటల వరకు వారు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య కార్మికులను వారాంతరాలలో ఎక్కువ మందిని ఏర్పాటు చేసి బీచ్ లో వ్యర్థాలు లేకుండా నిరంతర పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, అలాగే ఎక్కువ గా బీచ్ లో డెబ్రీస్, వ్యర్థాలు ఉన్నందున వాటిని వెంటనే తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాలని జోన ల్ కమిషనర్ శివప్రసాద్ కు మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయక వైద్యాధికారి బి ప్రసాద్ రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అన్నమనాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక షష్ఠి పూర్తి మహోత్సవం

**గాజువాక,నవంబర్ 9,ప్రభాతవార్త**



జీవీఎంసీ 87వ వార్డ్ వడ్లపూడి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక షష్టిపూర్తి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 99 జంటలకు షష్ఠి పూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి బెంగళూరు నుంచి ఆంధ్ర రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేయడం జరిగింది. ఎంతో అంగరంగ వైభవంగా చేయడం జరిగింద. వడ్లపూడి ఆర్యవైశ్యం అధ్యక్షులు కారుమూరు మహేష్ సమక్షంలో జరిగిన ఈ వేడుకలో 99జంటలు పాల్గొన్నారని నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ములుగురు వెంకటరమణ, కోశాధికారి కర్ణాటక మధుసూదన శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు కే సుజాత, కే సంధ్యారాధ,కే రత్నమాల, జి చంద్రకళ,ఎం స్వర్ణలత, వివిధ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**ఆనందపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని వేములవలస సర్వీసు రోడ్డులో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. వేములవలస గ్రామానికి చెందిన ఉప్పాడ అప్పలరాము (46) కరంటు పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి అప్పలరాము ఆనందపురం జంక్షన్ నుంచి తన ఇంటికి నడుచుకొని వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అప్పలరాముకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం కెజిహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు కుమార్తె భార్గవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీహార్‌ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్.. బిజెపి యువమోర్చా జాతీయ నాయకులు

**విశాఖ, ప్రభాతవార్త**



బీహార్ ఇన్చార్జ్ ఉప్పులి వంశీ యాదవ్ పాట్నాలో ఎన్నికల ప్రచారం అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొన్నాను. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది. బీహార్ సర్వతోముఖా భివృద్ధికి మరో మారు బీహార్ యువత ఎన్.డీ.ఏను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశాను. ఏపీ లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీకి అవకాశం ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టపోయాం. అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని బీహార్ యువతకు విజ్ఞప్తి చేశాను. బీహార్ లో మూడు కారణాల వల్ల ఎన్.డీ.ఏ ని గెలిపించాల్సిన అవసరం ఉంది. లీడర్ షిప్ ట్రాక్ రికార్డ్, డబుల్ ఇంజన్ సర్కారు, ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం అని ఈ సందర్భంగా తెలిపాను.

## దశబ్దాలు దాటినా మరమ్మతులు నోచుకోని నర్సాపురం రోడ్డు

**పద్మనాభం, ప్రభాతవార్త**



మండలంలో నర్సాపురం రోడ్డు నిర్మించి రెండు దశాబ్దాలు దాటినా మరమ్మత్తులకు నోచుకోలేదు. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విజయనగరం, సింహాచలం రోడ్డు నుండి గ్రామం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మెటల్ రోడ్డును అప్పటి గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుంకర బంగారప్పడు చొరవతో 2006వ సంవత్సరంలో తరురోడ్డుగా అభివృద్ధి చేసారు. ఆతరువాత ఈ రోడ్డు గోతులపడి రెండు దశాబ్దాల దాటుతుంది. ఇప్పటివరకు ఈ రోడ్డు పరిస్థితిని చూసే అధికారులు, పాలకులు కరవయ్యారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. అలాగే రోడ్డు ప్రారంభంలో ఉన్న కన్వర్టు పూర్తిగా దెబ్బతిని గోతులమయమైంది.దీంతో వర్షాకాలంలో వరద నీరు ప్రవహించినపుడు వాహనదారులు గోతులలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నర్సాపురం రోడ్డును అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అనారోగ్యంతో బాదపడుతున్న జనసైనికుడుని పరామర్శించిన పంచకర్ల సందీప్

**పద్మనాభం, నవంబరు 9,ప్రభాతవార్త**



మండలంలో గందవరం గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడు జి.నరేషను ఆదివారం రాష్ట్ర కాలుష్య నివారణ డైరెక్టర్ పంచకర్ల సందీప్ పరామర్శించారు. నరేషకి ధైర్యం చెప్పి త్వరలోనే కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఉన్న నరేషను సందీప్ పరామర్శించడం మానవీయతకు, అప్యాయతకి అద్దం పడుతుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సముద్రంలో మునిగిన మైనర్లు ప్రాణాలు కాపాడిన మెరైన్ పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



కార్తీక మాసం నేపథ్యంలో భీమిలి సాగర తీరానికి పద్మనాభం మండలం వెంకటాపురం గ్రామం నుండి ఓ కుటుంబం ఆదివారం బీచ్ కు చేరుకుంది.ఆ కుటుంబానికి చెందిన కర్రి. జస్వంత్ (13),కర్రి.అజయ్ కుమార్(14) అనే ఇద్దరు మైనర్లు సముద్రంలో ఈతకు దిగారు.సాగర కన్య విగ్రహం వద్ద సముద్రంలో అలలు తాకిడితో ముందుకు సాగారు.సముద్రంలో అలలు ఉధృతికి గురైన మైనర్లు ఇద్దరూ ప్రమాదపుటంచులకు చేరారు.తోటి సందర్శకులు కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో అక్కడే గస్తి కాస్తున్న మెరైన్ సీఐ.వి.శ్రీనివాసరావు, సిబ్బంది సకాలంలో అప్రమత్తమై ఇద్దరిని రక్షించి ప్రాణాలతో కాపాడారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పర్యాటక ప్రాంతాల్ని సందర్శించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరూ అత్యుత్సాహానికి పోయి ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని సూచించారు.సముద్ర తీరంలో అలలు ఉధృత నేపథ్యంలో జాగ్రత్తలు వహించాలన్నారు.ప్రధానంగా యువతి,యువకులు, చిన్న పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను విధిగా గమనించాలని సందర్శకులకు సూచించారు.

## వ్యక్తి అదృశ్యం

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి జేఎన్ఎన్యుఆర్ఎమ్ కాలనీ, రాథిచెరువు ప్రాంతానికి చెందిన కోలా సత్యనారాయణ(48) కొంతకాలంగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ ఉన్నారు..ఇతను సరిగా మాట్లాడలేరూ అలాగే నడవనూ లేరు.ఈ మేరకు ఈ నెల 6వ తేదీ ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.దీంతో అతని కుమార్తె కోలా పూజిత(22) పోలీసులకు ఫిర్యాదు చేశారు.. పెందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సదరు వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసిన యెడల పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 94407 96039 ,పెందుర్తి పోలీస్ స్టేషన్ 96767 97314,దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ 8341177148 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని పెందుర్తి పోలీసులు కోరారు..

## దల్లివానిపాలెం జంక్షన్ లో కోటి సంతకాల సేకరణ


**గాజువాక,నవంబర్ 9,ప్రభాతవార్త**



గత వైకాపా ప్రభుత్వం హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమిప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా నిర్ణయాలు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమన్ని నిర్వహించారు. పెదగంట్యాడ దల్లి వాని పాలెం జంక్షన్ వద్ద గాజువాక వై ఎస్ ఆర్ టీ యూ సీ అధ్యక్షులు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేకనిర్ణయాలతో రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. ప్రజారోగ్యాన్ని ప్రైవేట్ పరంచేస్తే ప్రజలు తిరగబడతారని అన్నారు. రాబోయేఎన్నికల్లో ప్రజలే కూటమిప్రభుత్వానికి బుద్ధిచెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎస్సి సెల్ అధ్యక్షులు మార్ధపూడి పరదేశి సంపంగి ఈశ్వర్ రావు ,గోందేశీ రాము, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరంలో కార్తీక వన మహోత్సవం

**ఆనందపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం మందిరం ప్రాంతంలో ఆదివారం హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో కార్తీక వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన దాస వనభోజనం, సనాతన ధర్మం ప్రాముఖ్యతను గురించి భక్తులకు తెలియజేశారు. కార్తీక మాసంలో వనభోజనం చేయడం సంస్కృతిలో భాగమని వీటిని రాబోవు తరాల వారికి తెలియజేయాలని చెప్పారు. మానసిక ప్రశాంతత కొరకు భగవంతుని స్మరించాలని చెప్పారు. కార్యక్రములో పాల్గొన్న భక్తులు హరినామ సంకీర్తనను ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల వారికి ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి డాక్టర్ నిష్కించిన భక్తదాస బహుమతులు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో శిర్లపాలెం విద్యార్థి ప్రతిభ

**ఆనందపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లాలో జరుగుచున్న 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీలలో ఆనందపురం మండలం సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిసింది. 9 వ తరగతి చదువుచున్న రేగాని శృతిక ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తరపున 100, 200, 400 మీటర్స్ రన్నింగ్ లో పాల్గొని 400 మీటర్స్ ఈవెంట్ లో రాష్ట్రస్థాయిలో వెండి పతకం (ద్వితీయ స్థానం ) సాధించింది. ఈ మేరకు ఆమెను పాఠశాల పిడి బి.సత్యం, ప్రధానోపాధ్యాయురాలు శారద పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కోరాడ గౌరి, సర్పంచ్ శిర్ల అప్పలనాయుడు, మాజీ చైర్మన్ బూర్లె వెంకటరమణ అభినందించారు.

## కైలాసనగర్‌లో మహా అన్నదానం

**ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు కైలాస నగర్ లో శ్రీ గౌరీ శంకర ఆలయంలో ఆదివారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాగతి అచ్యుతరావు పాల్గొని అయన చేతులు మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 2వేల మంది పైగా భక్తులు, ప్రజలు అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ అధ్యక్షులు బర్రి సూర్యనారాయణ, క్యాటరింగ్ రాజు, ముగడ రాజారావు, సేలం శ్రీనివాస్, టిడిపి నాయకులు సబ్బవరపు అప్పలనాయుడు, ఆబోతుల అప్పలనాయుడు, ఎర్రజి తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గంటా

**ఆనందపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఆనందపురంలో ఉన్న శ్రీ నారాయణేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాదరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తోలుత ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి చర్యలు ట్రేడుకుంటామని చెప్పారు. ఎంతో పురాతనమైన శివాలయంగా పేరుగాంచిన ఆలయానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయబాబు, జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ శ్రీ పంచకర్ల నాగ సందీప్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, బి ఆర్ బి నాయుడు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాద చంద్ర బోస్, అంగటి రాము, శ్రీనాదు నారాయణరావు, షినగం పెద్ద రామారావు, కుప్ప రామలక్ష్మి కొట్టాడ రెడ్డి బాబు రమాదేవి, బంటుబిల్లి అప్పలస్వామి, కర్రోతు సత్యనారాయణ, కొట్యాడ సత్యమూర్తి, లక్ష్మణ్ మూర్తి, లంకలపల్లి అప్పలరాజు, మీసాల పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమహరనాధుల లీలా కళ్యాణం

**విశాఖ, ప్రభాతవార్త**



మహానగర విశాఖ దువ్వాడ రాజీవ్ నగర్లో గల శ్రీ కుసుమహరనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో శివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసం సందర్భంగా లోకకల్యాణార్థం ప్రేమమూర్తులైన శ్రీ కుసుమహరనాధుల లీలా కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళధ్వని, వేద మంత్రములు, సంకీర్తన వ్యాఖ్యానంతో విఘ్నేశ్వరుని పూజను ఆచరించి సాంప్రదాయ రీతిలో ప్రేమావతారులైన శ్రీ కుసుమ హరనాధులకు కళ్యాణం జరిపించారు. కళ్యాణోత్సవానికి వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ చక్కని వచనాలతో వ్యాఖ్యానం చేశారు. కళ్యాణోత్సవం అనంతరం ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, ఆశ్రమ అధ్యక్షులు బివి బాబాజీ, కార్యదర్శి ఆర్ వి ఎస్ రమేష్, కోశాధికారి ఎస్ అన్నాజీ రావు, సంయుక్త కార్యదర్శి కె మంగరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము వితరణ చేశారు.

## వైభవంగా శివునికి రుద్రాభిషేకం

**గాజువాక,నవంబర్ 9,ప్రభాతవార్త**



కార్తీక మాసం పురస్కరించుకొని శివుని జన్మ నక్షత్రం సందర్భంగా,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా శివునికి రుద్రాభిషేకం పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు సమక్షంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. జీవీఎంసీ 87వ వార్డ్ కళింగ రామాలయం లో కణితి గాంధీ బొమ్మ దగ్గర ఉన్న కోదండరామ ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/10/2025 12:18 AM Page 1






## అంగరంగ వైభవంగా బండిమాంబ జాతర మహోత్సవం..

- అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు...
- వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ..

**ఎలమంచిలి నవంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని మేజర్ పంచాయతీ అయినా ఏటికొప్పాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి మాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ. ఈ సందర్భంగా యువి రమణమూర్తి రాజు, కరణం ధర్మశ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్, మాజీ ఎంపీపీ బొద్ధపు ఎర్రయ్య దొర, జడ్పీటీసీ సేనాపతి సంధ్య రాము, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాద్, విసం బంగారి, వైసిపి ఎలమంచిలి నియోజకవర్గ బూత్ ఇంచార్జ్ దూది నరసింహమూర్తి పాల్గొన్నారు.

## గుంతలు లేని రహదారులుగా నిర్మించేందుకు అందరూ కృషి చేయాలి: ప్రగడ నాగేశ్వరరావు..

**ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త**



విజయవాడలోని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డైరెక్టర్ల ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం కోసం కలిసిమెలిసి పనిచేయాలని, నూతన రహదారుల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృత



నిశ్చయంతో ఉందని, మరమ్మతులకు గురైన రహదారులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లి గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ ను నిర్మించే విధంగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనముగా నియమించబడ్డ ప్రతి డైరెక్టర్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కుటుంబ సభ్యుల కలిసిమెలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బండిమాంబ జాతర మహోత్సవం..

*అమ్మవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు..*

*విశేషంగా కట్టుకున్న విద్యుత్ దీపాలంకరణ..*


*అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు..*

**ఎలమంచిలి నవంబర్ 9,ప్రభాతవార్త**



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏటికొప్పాక బండి మాంబ జాతర మహోత్సవం ఆదివారం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుండి అమ్మవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక





చర్యలు చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాంగణ సమీపంలో భారీగా మందు గుండు సామాగ్రిని కాల్చారు. అనంతరం రాత్రి పలు సాంస్కృత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవంలో భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేం దుకు పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్, ఆదేశాలతో ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పర్యవేక్షణలో రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం...

**ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త**




పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లోని 1992 93 సంవత్సరంలో నీ పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావే శం నిర్వహించారు. ఉద్యోగ, వ్యాపారాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యన నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు.

## బండిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రగడ రాజు..

**ఎలమంచిలి, నవంబర్ 09, ప్రభాతవార్త**

మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో బండిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా యువ నాయకులు ప్రగడ రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.



## పేటలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సన్నాహాలు

- 14న ఆరంభమయ్యే గ్రంథాలయ వారోత్సవాలపై సమీక్ష

**పాయకరావుపేట/నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14 నుండి నిర్వహించ తలపెట్టిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఇన్చార్జి గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో గ్రంథాలయ కమిటీ సభ్యులతో ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 14 నుండి 20 వరకు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 14న ప్రారంభం కానున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బాలల దినోత్సవం,వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 15న ప్రశ్నా వినోదం (క్విజ్ పోటీలు),వక్తృత్వ పోటీలు,16 న పుస్తక ప్రదర్శన, గ్రంథాలయోద్యమ కారులకు నివాళులు,పద్య పఠనం పోటీలు,17న చిత్రలేఖనం పోటీలు, యోగాసనాలు,18న భగవద్గీత పోటీలు, దేశభక్తి గీతాల పోటీలు,19న మహిళా దినోత్సవం,మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.20న నిర్వహించే వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇన్ ఛార్జ్ గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎన్విఎస్.ఆచార్యులు, గ్రంథాలయకమిటీ సభ్యులు ఎన్టి సీతారామమూర్తి, వై.అచ్యుత రావు, తాళ్ళరావు, ఎస్.సీతారామమూర్తి, డి.పాపారావు, తేజోమూర్తుల వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రైడింగ్ టెస్ట్...

**ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త**




పట్టణంలోని పిఎన్ఆర్ మాట్లాడుతూ అసోసియేషన్ కరాటే మాస్టర్ నక్కా వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక భాష్యం పాఠశాల ఆవరణలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. చీఫ్ ఇన్స్ట్రక్టర్ అండ్ ఎగ్జామినర్ సెన్సి పీ నరసింహారావు, చీఫ్ కోచ్ సెన్సి జి రామకృష్ణ పర్యవేక్షణలో బెల్ట్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రామాకుమారి పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికెట్లు, బెల్ట్ లు అందజేశారు. 6 బ్రౌన్, 3 ఆరెంజ్, 1 బ్లూ, 16 ఎల్లో సాధించారు. ఈ కార్యక్రమంలో భాష్యం ప్రిన్సిపాల్ దేవుడు బాబు, వాగ్దేవి కరస్పాండెంట్ అడపా శేషగిరిరావు, అడ్వకేట్ దాడి రమేష్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## 17న శ్రీ గూడుపమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజలు

: ఆలయ ధర్మకర్త " శ్రీహరి రాజు "

**నక్కపల్లి,ప్రభాతవార్త**




మండలం లోని రేబాక గ్రామంలో వెలిసిఉన్న శ్రీ గూడపమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 17వ తేదీన కార్తీకమాసం 4వ సోమవారం పర్వదినాన భారీగా కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు తెలిపారు. ఈ కార్యక్రమమునకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈ పూజా కార్యక్రమాలకు ఆలయ కమిటీ పాల్గొంటూ సేవాకార్యక్రమం భాగస్వామ్యులు కావాలని కోరారు . అదే రోజున అమ్మవారు ఆలయ ప్రాంగణంలో భారీగా అన్న సమారాధన కూడా ఏర్పాటు చేస్తున్నామని రాజు తెలిపారు. కావున భక్తులు అందరూ తప్పక విచ్చేసి ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో భాగస్వాములై అమ్మవారు ఆశీర్వచనాలు పొందాలని ఆలయ పెద్దలు, కమిటి సభ్యులు కోరారు.

## బాబా సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**





సత్యసాయిబాబా 100 వ పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి పట్టణంలో ఉన్న కొత్త భగవాన్ ఇంటి వద్ద ఉన్న పీఠం వద్ద 24 గంటల పాటు నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు భజన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో ఉన్న అనేకమంది భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర, రక్తదాన శిబిరాలు

**చోడవరం, నవంబర్ 9, ప్రభాతవార్త**



చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో ఉరికిటి పెదరామునాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో ఆదివారం నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 150మందికి నేత్ర పరీక్షలు చేయగా శస్త్ర చికిత్స నిమిత్తం 50మంది నీ ఎంపిక చేశారు. అలాగే రక్తదానం శిబిరం లో 40 మంది యువకులు పాల్గొని రక్త దానం చేసారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులను, రక్తదాతలను ఆయన అభినందించారు. అలాగే ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ ఎం రమణ, సర్పంచ్ ఎం. ఈశ్వరరావు, చోడవరం మండల టిడిపి అధ్యక్షుడు కే మచ్చిరాజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బి గంగాధర్, మండల ముఖ్య నాయకులు, గ్రామ టిడిపి కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## వడ్డాదిలో వైద్య శిబిరానికి విశేష స్పందన

**చోడవరం,నవంబర్ 9, ప్రభాతవార్త**



బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు శిబిరాన్ని ప్రారంభించారు.ప్రాథమిక దశలో వుండే రోగాలను గుర్తించి ఉపశమనం పొందేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను తాతయ్య బాబు అభినందించారు.పరిసర గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఉచితంగా సాధారణ వైద్య పరీక్షలు, గుండె సంబంధిత ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు.టౌన్ టిడిపి అధ్యక్షుడు దొండా నరేష్, వివిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డీ సత్యారావు సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.సుమారుగా 200 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. అనకాపల్లి ఉషా ప్రైమ్ కు చెందిన జనరల్ ఫిజీషియన్ బలగా శ్రీనివాస్, విశాఖ ఆరీలోవ హెచ్సిజీ క్యాన్సర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ఇందిర, ఘాటి రోడ్డు డిడిఆర్ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ జీవీ చాందిని రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు.టిడిపి నేతలు దొండా రమేష్,కే.గురుమూర్తి, కనక,తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్‌పై విడుదలైన మత్స్యకార నాయకులు..

- ధైర్యం చెప్పిన వైకాపా రాష్ట్ర నేత "వీసం"! 57వ రోజుకు చేరిన దీక్షలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని రాజయ్యపేట పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణతో అరెస్టు కాబడిన గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు పిక్కి తాతీలు, కోటి బెయిల్ పై విడుదల కావడంతో వారి కుటుంబాలను రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ పరామర్శించారు. విడుదలైన విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం రాజయ్యపేటలో ఉన్న వారి ఇంటికి జడ్ పి టి సి గోశల కాసులమ్మ ,ఎస్. రాయవరం మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షుల తో కలిసి వెళ్లి ధైర్యం చెప్పారు. అనంతరం రాజయ్యపేట కేంద్రంగా జరుగుతున్న శాంతియుత దీక్షలో పాల్గొని కేసులకు భయపడే ప్రసక్తి లేదని, మాపై కూడా కేసులు ఉన్నాయని, మీకు అండగా ఉంటామని రామకృష్ణ మాట్లాడారు. 57 రోజులుగా జరుగుతున్న దీక్షలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు సమావేశమై మత్స్యకారులకు అండగా నిలబడేటట్లు.. పోరాటాలను కొనసాగించేటట్లు.. బల్క్ పార్క్ ప్రక్రియ ఉపసంహరించుకునేంతవరకు నిర్ణయం తీసుకుందామని రామకృష్ణ అన్నారు. సిపిఐ నాయకులు బాబ్జి ,మత్స్యకారు నాయకులు గోసల స్వామి, పిక్కి పైడితల్లి తదితరులు ఉన్నారు.

## రేవు పోలవరం తీరంలో సందడి.. భారీ బందోబస్తు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





కార్తీక మాసం సందర్భంగా ఎస్. రాయవరం మండలం రేవు పోలవరం సముద్ర తీరంలో పర్యాటకులు తో సందడి కనిపించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తీర ప్రాంతానికి చేరుకొని కొంత సమయం సరదాగా గడిపి తీరం వద్ద ఉన్న స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో సముద్ర స్నానాలను ఆచరించారు. సముద్ర స్నానాలకి పెద్ద ఎత్తున భక్తులు వస్తారనే అంచనాలతో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సిఐ ఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభీషణరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు నుంచి గోకులపాడు జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఎలమంచిలి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన ఊడి రంజిత్ అనే యువకుడు పల్సర్ బైక్ పై తుని వద్ద ఉన్న తలుపులమ్మ ను దర్శించుకుని అక్కడి నుంచి పెద్దపల్లి వస్తుండగా అదుపుతప్పిన లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రంజిత్ అక్కడికక్కడ మృతి చెందాడు. రంజిత్ తో పాటు గాయపడినవారిని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విభీషణరావు తెలిపారు.

## మత్స్యకారుల దీక్ష శిబిరంలో "సీరం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళన ఆదివారం నాటికి 57వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి దీక్షా శిబిరానికి చేరుకొని మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్ర, జిల్లా పెద్దల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని చెప్పారు. రానున్న కాలంలో పార్కు వ్యతిరేకంగా చేపట్టే ఆందోళనకు అండగా ఉంటామని, కేసులకు భయపడే ప్రసక్తి లేదని నరసింహమూర్తి అన్నారు. రాజయ్యపేట పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పై దాడి చేశారనే కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై ఇంటికి చేరుకున్న మత్స్యకార నాయకులు పిక్కి తాతీలు, పిక్కి కోటి ల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. నరసింహమూర్తి పాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరకాసుల గోవింద్, నాయకులు ఎరిపిల్లి నగేష్, పిక్కి స్వామి, గోసల స్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా అంబలం పూజ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణంలో ఉన్న స్థానిక వ్యాపారవేత్త నున్న గణేష్ కుటుంబ సభ్యులు ఇంటికి సమీపంలో ఉన్న గురుస్ పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి అంబలం పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. కార్తీక మాసం శుభ సమయంలో యమద్వితీయ పర్వదినం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి చిన్ ముద్ర ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు చంటి స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు సమక్షంలో స్వామి వారి లక్ష బిల్వార్చన, విశేషఅభిషేకాలు, విశేష పూజ,పూర్వక మహా అంబలం పూజ నిర్వహించారు.వేద మంత్రోర్చన తో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ పూజ కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, శివ భక్తుడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,పట్టణానికి చెందిన వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, పోలినాటి వీరబాబు, లతోపాటు అల్లాడ పండు, నియోజకవర్గ నలుమూలల నుంచి అయ్యప్ప స్వామి భక్తులు, శివ మాల భక్తులు, భవాని దీక్ష పరులు, భారీ ఎత్తున పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.

## భారీ అన్న సమారాధనకు ఏర్పాట్లు పూర్తి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఉపమాక గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మణ్ణేశ్వర స్వామి వారి దేవస్థానం (శివాలయం) వద్ద పెద్దలు, ప్రజలు సహాయ సహకారాలతో భారీ "అన్న సమారాధన" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ భారీ అన్న సుమారాధనకు సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో జరగబోయే భారీ "అన్న సమారాధన" కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వామివారి అన్నప్రసాదం స్వీకరించాల్సిందిగా కోరారు.



Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/10/2025 12:18 AM Page 1






# గ్రామీణ పరిపాలనపై క్షేత్రస్థాయి అధ్యయనం..శిక్షణ

శిక్షణ కోసం వై.రామవరంలో ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారుల బృందం పర్యటన:

**పాడేరు,నవంబర్9 ప్రభాతవార్త**

2025 దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ట్రైనీ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) మరియు ఇతర సివిల్ సర్వీస్ అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిపాలనపై శిక్షణ పర్యటన నిమిత్తం వై. రామవరం మండలానికి చేరుకుంది. నవంబర్ 8, 2025 నుండి నవంబర్ 16, 2025 వరకు మొత్తం తొమ్మిది రోజుల పాటు దల్లిపాడు మరియు చామగడ్డ గ్రామాలలో వీరు శిక్షణ పొందనున్నారు. ఈ బృందంలో ఐఎస్ (ఐఎఎస్), ఐపీఎస్ (ఐపీఎస్), ఐఆర్ఎస్ (ఐఆర్ఎస్), మరియు ఐఎఫ్ఎస్ వంటి వివిధ విభాగాలకు చెందిన మొత్తం 12 మంది ట్రైనీ అధికారులు ఉన్నారు. వీరిలో హరిత్విక్ రంజాన్ (ఐఎఎస్ బీహార్), ప్రగ్య సైని ( ఐఎఎస్ రాజస్థాన్), అభినవ్ శర్మ (ఐపీఎస్ యూపీ)తో పాటు పలువురు అధికారులు ఉన్నారు. శిక్షణా పర్యటన నిమిత్తం వచ్చిన అధికారులతో జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ సమావేశమయ్యారు. ట్రైనీ అధికారులు గ్రామీణ పరిపాలనా విధానాలను మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశోధన చేయనున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణా పర్యటన విజయవంతం అయ్యేందుకు గాను, ట్రైనీ అధికారులకు సమగ్రమైన సమాచారాన్ని అందించాలని కలెక్టర్





అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలకు సంబంధించిన నివేదికలు, పురోగతి వివరాలు మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరు సమాచారాన్ని ఆంగ్లంలో అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాడేరు రెవిన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వరరావు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం యువ అధికారులకు క్షేత్రస్థాయి పరిపాలనపై లోతైన అవగాహన కల్పించడానికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణకు హాజరైన వారి వివరాలు: హరిత్విక్ రంజాన్, ఐఎఎస్ బీహార్, ప్రగ్య సైని, ఐఎఎస్ రాజస్థాన్, అభినవ్ శర్మ యూపీ ఐపీఎస్, ఆకాష్ చావడా ఐపీఎస్, సిదాక్ సింగ్, ఐపీఎస్, పంజాబ్,దివ్యనిషి పండేయ్,ఐఆర్ఎస్ (ఐటి) విలోక్ తివారి ఐఆర్ఎస్ (ఐటి), సిమ్రాన్ సాహు ఐఆర్ఎస్ (ఐటి), అఖిలేష్ సింగ్ ఐఆర్ఎస్ (ఐటి), యు పి, గౌరవం పటేల్, ఐఆర్ఎస్ (సి ఐటి) యు పి, శతక్షి సిన్హా, ఐఆర్ఎస్ (సి ఐటి), ఎం పి, సౌరాభ శేఖర్, ఐ ఎఫ్ ఎస్ (ఎ ఐ ఎస్) బీహార్ ఉన్నారు.

## పాప ప్రాణం కాపాడబోయి పల్టీలు కొట్టిన ఆటో...

**గూడెం కొత్తవీధి,నవంబర్ 9,ప్రభాతవార్త**



మండలంలోని రింతాడ పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో గూడెం కొత్త వీధి నుండి వస్తున్న ఆటో రోడ్డుకి అడ్డుగా వచ్చిన పాపని తప్పించబోయి రెండు పల్టీలు కొట్టింది.ఈ ఘటనలో ఆటో డ్రైవర్ చాకచక్యంతో పాపకు చిన్నపాటి గాయం కూడా తగలకుండా ఆటో లో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రయాణికులకు గాయాలు కాకపోవడంతో ప్రత్యక్షంగా చూస్తున్నవారు పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ఆటో డ్రైవర్ చెప్పిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం చిన్నగడ్డ గ్రామనికి చెందిన వారి బంధువులు గూడెం కొత్తవీధి మండలంలోని టంగుల గొంది గ్రామంలో అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదం జరిగిందన్నారు. దేవుని దయ వల్ల చిన్నపాటి గాయం కూడా జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూటమి నాయకుల ప్రత్యేక సమావేశం

**గూడెం కొత్తవీధి,నవంబర్ 9,ప్రభాతవార్త**



మండలంలోని సంకాడ పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు మరియు జనసేన పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసేసి కూటమి సభ్యుల విజయానికి దోహదపడాలని అన్నారు.టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాలమేరకు బూత్ కన్వీనర్లును ఏర్పాట్లు చేయాలన్నారు.గతంలో మంజూరు కాబడిన పంచాయతీ నిధుల విషయంలో వివరాలు తెలియాల్సి ఉందని,స్పందనలో పెట్టిన దరఖాస్తు పై విచారణ జరిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు,గ్రామ కమిటీ కార్యదర్శి మొట్టడం రాజారావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్,యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు,బూత్ కన్వీనర్ సడ్డ బుజ్జిపడాల్,జనసేన పంచాయతీ ప్రధానకార్యదర్శి జర్త బాబురావు,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## గొబ్బిలమడుగు కొండ రహదారి వద్ద వేర్వేరు ఆటో ప్రమాదాలు ఐదుగురుకి గాయాలు

**రాజవొమ్మంగి, నవంబరు 09, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి మండలం గొబ్బిలమడుగు గ్రామ సమీప కొండ మధ్య సీసీ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు ఆటో ప్రమాధాల్లో ఐదుగురుకి తీవ్రగాయాలయ్యాయి. అడ్డతీగల మండలం సోమన్నపాలెం గ్రామంలో జరిగిన ఓఅశుభ కార్యక్రమానికి ఆటోలో వెళ్లి తిరిగి స్వగ్రామమైన అమినాబాద్ పంచాయితీ వనకరాయి వస్తుండగా కొండ ప్రాంతంలో ఏటవాలు సీసీ రోడ్డు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సోమన్నపాలెంకు చెందిన ఎస్. గ్లోరీ, (17)సం, ఏ.వనకరాయి గ్రామానికి చెందిన అవూరి రామలక్ష్మి (35) సం. గూడవల్లి విజయకుమారి (17) సం. అవూరి కుమారిస్వామి (19) సం.లకు గాయాలయ్యాయి.అదే ప్రాంతంలో దొరమామిడి నుండి గొర్రెలను మరో ఆటోలో తీసుకొని వస్తుండగా ఆ ప్రాంతంలో ఆటో ఆగిపోవడంతో తోస్తుండగా ఒక్కసారిగా ఆటో వెళ్లడంతో నక్కరాజు నాగేశ్వరరావు (60) సం. చేతులు కాళ్లకు గాయాలయ్యాయి. ఈరెండు ప్రమాధాల్లో గాయాలయిన ఐదుగురుకి జడ్డంగి పి.హెచ్. సిలో స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, ఏ. ఎన్. యం కుమారిలు ప్రాథమిక చికిత్స చేశారు.

## ఎంతో దయనీయం.. మరెంతో దురదృష్టకరం...!

**- కుటుంబ సభ్యులంతా మృతి చెందడంతో అనాధగా మిగిలిన బాలిక**

**కొయ్యూరు నవంబర్ 9 ప్రభాతవార్త**



విధిఖిరాతో, నుదుటి రాతో..మరేంటో? తెలియదు గాని కుటుంబ సభ్యులంతా మృతి చెందడంతో ఓ బాలిక చిన్న వయసులోనే అనాధగా మారిపోయింది. నా అన్నవారు లేక ఆ బాలిక పరిస్థితి అత్యంత దయనీయంగా, దురదృష్టకరంగా మారిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మూలపేట పంచాయితీ, కొండసంత గ్రామానికి చెందిన మునోజి అనిత లక్ష్మి(10) అనే బాలిక తల్లి మునోజీ భవాని సుమారు 8 సంవత్సరాల క్రితమే మృతి చెందడంతో బాలిక అనిత లక్ష్మి అప్పటినుండి నాన్న మునోజీ పోతురాజు, అమ్మమ్మ రావుల దేవుడమ్మ సంరక్షణలో పెరుగుతోంది. అయితే బాలిక దురదృష్టం కొద్దీ నాన్న మునోజీ పోతురాజు, అమ్మమ్మ రావుల దేవుడమ్మ ఇరువురు కూడా గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతూ ఈనెల 5న వీరిద్దరూ ఒకే రోజు చనిపోయారు. దీనితో నా అనే వారు లేక అనాధగా మారిన బాలిక దాతల సాయం కోసం దీనంగా ఎదురుచూస్తోంది. అనాధగా మారిన బాలికకు పెద్ద మనసుతో సాయం చేయదలచిన దాతలు 8332899844, 9381962125 సెల్ నెంబర్లను సంప్రదించాలని గ్రామస్తులు ప్రాధేయ పడుతున్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద అన్నదానానికి పోటేత్తిన భక్తులు

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త**



కార్తీకమాస సందర్బంగా శతాబ్దచరిత్ర గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జడ్డంగి గ్రామానికి చెందిన వూర పాపారావు, వట్టూరి నాగేశ్వరరావులు వేర్వేరుగా ఇప్పటికే అన్నదాన కార్యక్రమాలను చేశారు. ఆదివారం జడ్డంగి గ్రామానికి చెందిన అవురుపల్లి నారాయణ, చక్రవేణి దంపతులు ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. జడ్డంగి చుట్టుప్రక్కల గ్రామాలు నుండి బారీగా భక్తులు తరలివచ్చారు. వీరితో బాటు అయ్యప్ప, దుర్గాదేవి, శివదీక్షల స్వాములు కూడా వచ్చారు. 1,300 మంది అన్నప్రసాద వితరణలో పాల్గొని భోజనాలను చేశారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు దండకారణ్య కళాశాల విద్యార్థులు ఎంపిక

**- అండర్ 19 వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్న రాహుల్, నాగరాజు**

**అరకులోయ,నవంబర్ 8, ప్రభాతవార్త**



మహారాష్ట్రలో త్వరలో జరిగే జాతీయ స్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు అరకులోయ దండకారణ్య జూనియర్ కళాశాల లో చదువుతున్న తాంగుల రాహుల్, కొర్రా నాగరాజు అనే చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పొట్టంగి రాజు తెలిపారు. ఆదివారం విలేకరులతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దండకారణ్య జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు తాంగుల రాహుల్, కొర్రా నాగరాజు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి అండర్ 19 వాలీబాల్ కి ఎంపికయ్యారన్నారు. ఇటీవల అనకాపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలియజేశారు. జాతీయ స్థాయి అండర్ 19 వాలీబాల్ పోటీలకు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. కాగా జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన రాహుల్ నాగరాజు లను కళాశాల వ్యవస్థాపకులు శ్రీను, ప్రిన్సిపల్ రాజు, వార్డెన్ రాజేంద్ర అభినందించారు.

## అభివృద్ధి సాధ్యం పార్టీ బలంతోనే

**- కార్యకర్తలే పార్టీ పటిష్టతకు పునాది**

**అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,నవంబర్ 9, ప్రభాతవార్త**



పాలకొండ నియోజకవర్గం: పార్టీ బలపర్చడమే తమ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. పాలకొండ నియోజకవర్గంలోని వీరఘట్టం మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కార్యకర్తల కృషి ద్వారానే పార్టీ పటిష్టత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పార్టీ కోసం శ్రమించిన, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపర్చడానికి ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే మండల కమిటీలు, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా డి సి సి బి ఛైర్మన్ సూర్యనారాయణ, నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు రాష్ట్ర కమిటీ కార్యదర్శి కర్ణనే అప్పలనాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాల్గవ రోజుకు చేరిన కాఫీ కార్మికుల సమ్మె

**గూడెం కొత్తవీధి,నవంబర్ 9,ప్రభాతవార్త**



మండలంలోని ఆర్ వి నగర్ డివిజన్ పరిధిలోని చాపగడ్డ ఎస్టేట్ ఎస్టేట్లో పనిచేస్తున్న కాఫీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నాల్గవ రోజు సమ్మె కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమ్మె నాలుగోవ రోజుకు చేరుకోవడంతో కాఫీ తోట పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయని అధికారులు తెలిపారు. అధికారులు మా డిమాండ్లు పరిష్కరించేంతవరకు సమ్మె ఆపేది లేదని,ఎవరు కూడా కాఫీ తోటల పనులకు వెళ్ళబోమని కాఫీ కార్మికులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాఫీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## జిల్లాస్థాయి వొకేషనల్ పోటీల్లో కొయ్యూరు ఆశ్రమ విద్యార్థుల ప్రతిభ

**కొయ్యురు, నవంబర్9, ప్రభాతవార్త**




జిల్లా కేంద్రమైన పాడేరు లో నిర్వహించిన వోకేషనల్ కోర్స్ జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్ లో కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల(బాలురు1) విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్, ఇన్స్యూరెన్స్ కోర్స్ లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించినట్టు పాఠశాల హెచ్ఎం సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. బ్యాంకింగ్ సర్వీస్, అలాగే ఇన్స్యూరెన్స్ కోర్స్ వోకేషనల్ లో ఉపాధ్యాయుడు మాకిరెడ్డి శ్యామ్ మహేష్ బాబు ఇచ్చిన సూచనలుతో సూచనలువిద్యార్థులకు ఈ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి వచ్చినట్టు హెచ్ ఎం వివరించారు. అలాగే ఎలెక్ట్రానిక్ అండ్ హార్డ్ వేర్ విభాగ వోకేషనల్ టీచర్ బొడ్డు సిసింద్రీనాయుడు శిక్షణ తో పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి ధక్కినట్టు హెచ్ ఎం తెలిపారు. కాగా విజేతలకు అసిస్టెంట్ కలెక్టర్ సాహితీ, జిసిడిఓ కవిత చేతుల మీదుగా బహుమతులు అందించినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయి సిల్క్ కాంఫిటేషన్ కి (బిఎఫ్ఎస్ఐ) ట్రేడ్ ఎంపికైనట్టు హెచ్ఎం శ్రీనివాసరావు వివరించారు. పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు లభించటం పట్ల పాఠశాల ఉపాద్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విజేత విద్యార్థులను అభినందించారు.

## మండలానికి విశ్వశాంతి లోకకళ్యాణ పాదయాత్ర

**కొయ్యూరు నవంబర్ 9 ప్రభాతవార్త**



పాకలపాడు గురుదేవులు పీఠాధిపతి శ్రీరామానంద స్వామి ఆధ్వర్యంలో విశ్వశాంతి లోకకళ్యాణం కోసం చేపట్టిన పాదయాత్ర చింతపల్లి మండలం కృష్ణపురం ఆశ్రమంలో శుక్రవారం ప్రారంభమై, ఆదివారం మండలానికి చేరుకుంది. సమాజంలో అన్ని కులాలు, మతాల వారు ఆయురారోగ్యాలతో ఉండాలన్నదే ఈ పాదయాత్ర ఉద్దేశమని పాదయాత్ర కమిటీ సభ్యులు అన్నారు. వివిధ హిందూ ధార్మిక సంస్థలు ఆధ్వర్యంలోని జిల్లా 6 మండలాల్లో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 16 జరగబోయే భగవాన్ బిర్సా ముండ జయంతి రోజున పాదయాత్ర ముగుస్తుందని పాదయాత్ర కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు ఖగుపతి, నాగబాబు, వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ జిల్లా మహిళా సభ్యురాలు సుభాషిణి, వనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ జిల్లా సహ కార్యదర్శి పొట్టిక జోగిరాజు, నాగేశ్వరరావు, ప్రతాప్ రుద్ర, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సి.ఐ టి.యు మండల నూతన కమిటీ ఏర్పాటు..

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి శ్రీ విఘ్నేశ్వర తాపీమేస్త్రి భవనంలో సిఐటియు మూడో మహాసభ ఆదివారం పి.రామరాజు అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు ముందుగా సిఐటియు సీనియర్ నాయకులు రమణమ్మ జెండాను ఆవిష్కరించారు. ఈసభకు సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. సి.ఐ.టి.యు మండల నూతనకమిటీ ఎన్నిక జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ గా తాటితూరి శ్రీనివాస్, కో కన్వీనర్ గా కలింకోట వెంకటలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు 25 మందితో మండల నూతనకమిటీ ఏర్పడింది. ఈకార్యక్రమంలో అంగనవాడి వర్కర్స్ యూనియన్ జిల్లాకార్యదర్శి నిర్మల, సిఐటియు జిల్లానాయకులు రాంబాబు, గిరిజన సంఘం మండల కార్యదర్శి కోండ్ల సూరిబాబు అంగన్వాడి, ఆశ, మిడి మీల్స్ వర్కర్స్, విఓఏ, భవన కార్మిక సంఘం నాయకులు చిన్ని కుమారి, వరలక్ష్మి సత్యవతి, అమ్మిరాజు, సూర్యకళ, గంగయ్యమ్మ, చిన్నతల్లి, ఆదిలక్ష్మి, వీరబాబు, శ్రీను పాల్గొన్నారు.

**ఎస్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గోపాల్‌పై హత్యాయత్నంకు పాల్పడిన**

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- వైసీపీ ఎస్టిసెల్ రాష్ట్ర అధ్యక్షులు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ డిమాండ్**

**పాడేరు,నవంబర్ 9, ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లా వెంకటాచలం వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గోపాల్ పై హత్యాయత్నం కు పాల్పడిన నిందితులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్రెడ్డి డిమాండ్ తో కలిసి రాష్ట్ర వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెంకటాచలంలోని గోపాల్ నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అధైర్య పడొద్దని, వైఎస్సార్సీపీ మీ కుటుంబానికి మీకు అండగా ఉంటుందని భరోసా..ధైర్యం కల్పించారు.కూటమి ప్రభుత్వంలో వైఫల్యాలను ప్రశ్నిస్తే గొంతులు కోసేస్తారా అంటూ భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. గోపాల్ పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎస్టీకి చెందిన నేత గోపాల్ రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వ లేక హత్యాయత్నానికి పాల్పడడం చాలా దారుణమన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించేవరకూ తమ పార్టీ పోరాడుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా దారుణాలు జరుగుతున్నా పట్టించుకునే పాపాన పోలేదని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, దారుణాలు, కూటమి ప్రభుత్వ వైఫల్యా లపై ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడడం సిగ్గు చేటనీ భాగ్యలక్ష్మి అన్నారు. గోపాల్ పై జరిగిన హత్యాయత్నం గురిం చి తిరుపతి ఎంపీ గురుమూర్తి ద్వారా నేషనల్ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందనీ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రణాళికతో కక్షపూ రిత రాజకీయాలు చేస్తున్నారని, దీనికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, పొదలకూరు మండల బూత్ కమిటీ కన్వీనర్ బొచ్చుల సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ కార్మికులు కంచాలతో నిరసన

**- కాఫీ కార్మికులరోజు వారి కూలి రేట్లు,పండ్ల సేకరణ రేట్లు పెంచాలి**

**పాడేరు,నవంబర్9, ప్రభాతవార్త**



పాడేరు మండలం మినుములురు కాఫీ ఎస్టేట్ ఎదుట కాఫీ కార్మికులు ఖిఖాళీ కంచాలతోఖి నాల్గవ రోజు ఆదివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్, మరియు కార్మికులు మాట్లాడుతూ ప్రధానంగా సంస్థను కాపాడుకొనే ప్రయత్నంలో భాగంగానే సమ్మె చేస్తున్నామన్నారు. ప్రధానంగా 2024 నవంబర్లో జరిగినటువంటి ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ 6వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గత అక్టోబర్ నుంచి పెరిగినటువంటి విడిఎ పాయింట్లు ప్రకారం రోజువారి కూలి రేట్లు పెంచాలని, పండ్ల సేకరణ రేట్లు పెంచాలని, ఏపీసీలుగా ఉన్న వాళ్లందర్నీ ప్లాంటేషన్ కండక్టర్స్ గా గుర్తించి, గ్రామాల నుండి రోజు పనులకు వచ్చే కార్మికులకు పర్మినెంట్ కార్మికులుగా గుర్తించి, వాళ్లకు పిఎఫ్, ఈఎస్ఐ,గుర్తింపు కార్డులు వివిధ పండుగలకు ఇవ్వవలసిన ప్రి మాస్టర్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, తోటల్లో ప్రమాదాలు జరిగితే మెడికల్ ఖర్చులు ఏజమాన్యమే చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు.తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నమని అన్నారు. ఈకార్యక్రమంలో హెల్పర్స్,కాంతమ్మ,సత్యనారాయణ,రాంబాబు,దేవి,వర లక్ష్మి,మంగమ్మ,లక్ష్మి,చిన్నలమ్మ కార్మికులు ఆందోళనపాల్గొన్నారు.

## ఉనికి కోసమే వైసిపి అవాకులు చవాకులు..!

**- అందరికీ ఆమోదయోగ్యమైన అభివృద్ధి సర్పంచ్ పీటా సింహాచలం**

**కొయ్యూరు, నవంబరు 9, ప్రభాతవార్త**



కేవలం ఉనికి కోసమే వైసీపీ మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ తప్పుడు ఆరోపణలతో అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని మండల కేంద్ర రాజేంద్ర పాలెం సర్పంచ్, టిడిపి నేత పీటా సింహాచలం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రపాలెం పంచాయతీలో అభివృద్ధి పనులు అమలులో వివక్ష చూపుతున్నామని, కేవలం టిడిపి నేతల వీధుల్లోనే సిసి రోడ్లు నిర్మిస్తున్నామని నర్సి కృష్ణ ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. అందరికీ అవసరమైన, ఆమోదయోగ్యమైన చోట మాత్రమే సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఇంకా మిగతా వీధుల్లో కూడా సిసి రోడ్లు నిర్మిస్తామని, అందులో ఎటువంటి వివక్ష లేదని తెలిపారు. గతంలో ఎంపీ నిధులతో నర్సి కృష్ణ తన ఇంటికి, తన సవచరుల ఇంటికి మాత్రమే సిసి రోడ్లు వేసుకోవడం వివక్ష కాదా? అని సర్పంచ్ సింహాచలం ప్రశ్నించారు. తాము మాత్రం పంచాయతీలోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు నడుస్తామన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త**



104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ అన్నారు. ఆదివారం మారేడుమిల్లిలో 104 యూనియన్ సమావేశం జరిగింది. ఈసందర్బంగా పవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు ప్రజా సంజీవనిగా పేరు తెచ్చుకొన్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది మాత్రం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకూ నియామక పత్రాలు కానీ పే స్లిప్స్ కూడా ఉద్యోగులకు అందజేయ లేదన్నారు.. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులుతో సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.104లో ఫార్మాసిస్ట్ ని నియామకం చేయాలన్నారు. అప్పటివరకూ డి.ఈఓలకు డ్రగ్స్ నిర్వహణ బాధ్యతల నుండి తప్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ కోశాధికారి వరప్రసాద్, సభ్యులు నవీన్ , శ్రీనివాస్, రంప, చింతూరు డివిజన్ ల 21 మంది 104 సిబ్బంది పాల్గొన్నారు.

10-11pg8exHMNWJQE.qxd:10-11pg8exHMNWJQE.qxd 1/1/02 7:33 AM Page 1



# ఆధ్యాత్మిక రాజధానిగా ఉత్తరాఖండ్

## 25 యేళ్లలో అద్భుత ప్రగతి.. రజతోత్సవాల్లో ప్రధాని

## రూ.8,260 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ



**డెహ్రాడూన్, నవంబరు 9:** ఉత్తరాఖండ్‌కు అసలైన గుర్తింపు దాని ఆధ్యాత్మిక శక్తి. ఉత్తరాఖండ్ అనుకుంటే కొన్నేళ్ల లోనే ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగల దని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఉత్తరా ఖండ్‌లోని ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయొచ్చు అని అభిప్రాయపడ్డారు. దేశ విదేశాల నుంచి ప్రజలు ఆరోగ్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. ఔషధ మూలికలు, ఆయుర్వేద ఔషధాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోందన్నారు. గత 25ఏళ్లలో ఆరోమెటిక్ మొక్కలు, ఆయుర్వేద మూలికలు, యోగం, ఆరోగ్య పర్యాటకంలో ఉత్తరాఖండ్ అద్భుతమైన ప్రగతి సాధించిందని మోడీ వివరించారు.

ఆదివారం డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఉత్తరాఖండ్ రజతోత్స వాలలో ప్రధాని మోడీ పాల్గొని రూ.8,260 కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడుతూ, ఉత్తరాఖండ్ భారతదేశ ఆధ్యాత్మిక జీవితానికి గుండె చప్పుడు. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్, జగేశ్వర్, ఆది కైలాష్ ఇటువంటి తీర్థయాత్ర స్థలాలు మన భక్తికి చిహ్నాలు. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ పవిత్ర స్థలాలను దర్శించుకుంటారు. ఈ ఒక్క ఏడాదే 17 లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌ను సందర్శిం చారు. ఉత్తరాఖండ్‌పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా మారుతోంది అని ప్రధాని మోడీ అన్నారు.

ఉత్తరాఖండ్ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని వివరించారు. 25ఏళ్ల క్రితం రూ.4 వేల కోట్లు ఉన్న ఉత్తరాఖండ్ బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటిందని, ఇదే ప్రగతికి నిదర్శనమ న్నారు. అలాగే ఉత్తరాఖండ్‌లో ప్రవేశ పెట్టిన యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా నిలుస్తోంద న్నారు. మత మార్పిడి, అల్లర్లకు వ్యతిరేకంగా చట్టాలు సహా జాతీయ ప్రయోజనాల కోసం రాష్ట్రం సాహసోపేతమైన విధానాలను అవలంబి స్తోందని ప్రశంసించారు. అదేవిధంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేపట్టిన వోకల్ ఫర్ లోకల్ కార్యక్ర మాన్ని మోడీ ప్రశంసించారు. దీనివల్ల స్థానిక ఉత్ప త్తులకు జిఐ ట్యాగులు వచ్చాయన్నారు. బద్రి ఆవు నెయ్యి బాగా ప్రాచుర్యం పొందింద న్నారు. రాష్ట్రంలో తయారు చేసిన అనేక ఉత్పత్తులు ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయ న్నా రు. ఉత్తరాఖండ్ రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారిని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రజల పోరాటాలా తనకు స్ఫూర్తినిచ్చాయన్నారు.



# జపాన్‌లో తీవ్రస్థాయి భూకంపం

## రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతగా నమోదు

## భారత్‌లోని అండమాన్ నికోబార్ దీవుల్లో కూడా..

**టోక్యో, నవంబరు 9:** జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు.

భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహోకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది. ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది' అని ఆమె ప్రజలను హెచ్చరించారు. మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహోకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు. మరోవైపు భారత్‌లోని అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 5.4గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 90 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు తెలిపింది. అయితే, జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రకారం దీని తీవ్రత 6.07గా నమోదైంది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూ కంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూకంపం ధాటిని ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు.

# ఆర్గానిక్ ఎరువుల తయారీ

## వియత్నాం సంస్థతో వ్యవసాయ 'వర్సిటీ ఒప్పందం

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల సాగులో విచక్షణారహితంగా రసాయన ఎరువులను వినియోగిస్తున్నారు. దీంతో భూమితోపాటు, వాతావరణం, నీరు కలుషితం అవుతోంది. ఈ నేపథ్యంలో రసాయనిక ఎరువులు ముఖ్యంగా యూరియాకు ప్రత్యామ్నా యంగా ఆర్గానిక్ ఎరువులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ వ్యవ సాయ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే అత్యధిక నాణ్యత గల ఆర్గానిక్ ఎరువులను ప్రయోగాత్మకంగా రైతులకు చెంతకు తీసుకొచ్చేందుకు వియత్నాంకు చెందిన బయోవే ఇంటర్నేషనల్ ఆర్గానిక్ ప్రైవేటు సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి సంబంధించి త్వరలో రూ.5 కోట్ల వ్యయంతో ఆర్గానిక్ ఎరువులు తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీనికి సంబంధించిన వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరిస్తూ వ్యవసాయ మార్కెట్ యార్డులు, కూరగాయలు, గృహ తదితర వ్యర్థాలతో అధిక పోషక విలువలు గల ఆర్గానిక్ ఎరువులను తయారు చేస్తామన్నారు. రెండేళ్ల తర్వాత ఈ జీవ ఎరువులు ఉత్పత్తులు అన్నీ కోణాల నుంచి శాస్త్రవేత్తలు మదింపు చేసి రైతులకు పెద్ద ఎత్తున అందించనున్నట్లు వెల్లడించారు. జీవ వ్యర్థాలను జీవ ఎరువులుగా వినియోగించడం వల్ల పర్యావరణంలో కాలుష్యం తగ్గుతుందని చెప్పారు.

# దేశవ్యాప్తంగా టిజిసిఎస్‌బి దాడులు

## 81 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

## 754 కేసుల్లో నిందితులు, రూ.95 కోట్లు కాజేసిన వైనం

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) సైబర్ నేరగాళ్ల ఏరివేతకు మరోసారి దేశ వ్యా ప్తంగా దాడులు నిర్వహించింది. 25 రోజుల పాటు పలు రాష్ట్రాలలో అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని నిర్వహించిన దాడుల్లో దేశ వ్యాప్త ంగా 754 కేసుల్లో నిందితులుగా వున్న 81 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ నేరగాళ్లు అమాయకు ల నుంచి 95 కోట్ల రూపాయలను కాజే సినట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాలను టిజిసి ఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ ఆదివాకం మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో సైబర్ నే రాలపై ఉక్కుపాదం మోపే క్రమంలో రాష్ట్రంలో నేరాలకు పాల్పడిన నేరగాళ్ల భరతం పట్టేందుకు టిజిసిఎస్ బి ఈ దాడులు నిర్వహించింది. ఈ సం దర్భంగా 74 మంది పురుషులు, ఏడుగురు మహిళలు సైబర్ నేరాలకు పాల్పడిన నేపథ్యంలో అరెస్టయ్యారు. అరెస్టయిన వారిలో కేరళ నుంచి 21 మంది పురుషులు, ఏడుగురు మహిళలు, మహారాష్ట్ర నుంచి 23 మంది పురుషులు, ఎపి నుంచి 10 మంది పురుషులు, తమిళనాడు నుంచి ఏడు గురు పురుషులు, కర్ణాటక నుంచి 13 మంది పురుషులు వున్నారు. కాగా అరెస్టయిన వారిలో 17 మంది ఏజెంట్లు వున్నారు.

వీరిలో 34 కోట్ల 70 లక్షల 900 రూపాయలను ఆయా బ్యాంకుల నుంచి తప్పుడు ఖాతాలతో నగదు తీసుకున్న వారు కావడం గమనార్హం. 53 మంది మ్యూల్ ఖాతాలు కలిగిన వారున్నారు. వీరి వద్ద నుంచి 84 సెల్ ఫోన్లు, 101 సిం కార్డులు, 89 బ్యాంకు పాస్ పుస్తకాలు జప్తు చేశారు. కాగా నిందితుల్లో ఐడిఎఫ్‌సి సేల్స్ ఎగ్జిక్యూటివ్‌తో పాటు ఫెడరల్ బ్యాంకు ఉద్యోగి, బంధన్ బ్యాంకు మేనేజర్ కూడా వున్నారు. నిందితుల్లో పలువురు ఉన్నత విద్య ను చదివిన వారు వున్నారు. తెలంగాణలో నమోదైన 41 కేసుల్లో వీరంతా నిందితులుగా తేలింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అదనపు ఎస్‌పి బిక్షం రెడ్డి, డిఎస్‌పి సూర్య ప్రకాష్, హరికృష్ణ, ప్రసాద్ తదితరులను టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ అభినందిం చారు. కాగా అరెస్టయిన నిందితులకు రాష్ట్రంలో వున్న లోకల్ నేరగాళ్లతో గల లింకులను ఛేధించే పనిలో సైబర్‌క్రైం పోలీసులు ఉన్నారు.

# సింగరేణి కార్మికులకు రూ.50 లక్షల బీమా

## బ్యాంకర్లతో సిఎండి బలరామ్ చర్చలు



**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు బీమా అమలు చేయాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఒక్కో కాంట్రాక్టు కార్మికునికి రూ.50 లక్షల ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని బ్యాంకర్లను సింగరేణి సిఎండి ఎన్. బలరాం కోరారు. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లో వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలో తొలిసారిగా సింగరేణిలో అమలులోకి వచ్చిన ఈ పథకం నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోనూ అమలు చేయడంపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. కాగా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల వంటి కొత్త ప్రాజెక్టులకు రుణ సదుపాయం కల్పించాలని కోరగా బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. దీర్ఘకాల వాణిజ్య బంధానికి మెరుగైన ప్యాకేజీ అందిస్తామని హామీ ఇచ్చారు.

### సింగరేణి ప్రాంతాల్లో సిఎండి పర్యటన

సింగరేణి పరిధిలోని రామగుండం, శ్రీరాంపూర్ ఏరియాలతో పాటు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో సిఎండి బలరాం ఆదివారం పర్యటించారు. రామగుండం 1 ఏరియాలో జీడికే 5 ఓపెన్ కాస్ట్ గని నీ సందర్శించి ఉత్పత్తిని సమీక్షి ంచారు. ఈ ఓపెన్ కాస్ట్ గని కోసం నిర్మించిన బేస్ వర్క్ షాప్‌ను ప్రారంభించారు. తదు పరి శ్రీరాంపూర్ ఏరియాలోని ఐ కె ఓపెన్ కాస్ట్ గనిని పరిశీలించారు.

ఉత్పత్తి ప్రక్రియ రవాణా తదితర అంశాలను సమీక్షి ంచి, లక్ష్యాలను సాధించాలని నిర్దేశించారు. అలాగే నీటి బిందువు జలసింధువులో భాగంగా ఏర్పాటు చేసిన బలరామ జలధి మినీ చెరువును సందర్శించారు. ఆ తర్వాత సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్మించనున్న 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి భూమిపూజ సన్నాహకలపై చర్చించారు. అదే ప్రాంగణంలోప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన మిథునాల్ ప్లాంట్ ట్రయల్ రన్ పనితీరును అడిగిన తెలుసుకున్నారు. త్వరలో ప్రయోగత్మకంగా ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు.




వట్టినాగులపల్లిలో హెచ్‌సిఎల్ గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైక్లోథాన్ పోటీలను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ.

# నిత్య సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

## వట్టినాగులపల్లిలో హెచ్‌సిఎల్ సైక్లోథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 9, ప్రభాతవార్త :** నిత్యం సైక్లింగ్ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, పర్యావరణ పరిరక్షణ సైతం చేసిన వార మవుతామని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు. ఆదివారం వట్టి నాగులపల్లి ఉస్మాన్‌సాగర్ వద్ద ప్రభుత్వ సహకారంతో నిర్వహించిన హెచ్ సిఎల్ సైక్లోథాన్‌ను గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రకృతి, ప్రజలకు మేలు చేసే ఇలాంటి మంచి కార్య క్రమాలను నిర్వహించేందుకు మరింతమంది ముందుకు రావాల్సి న అవసరం ఉందన్నారు. సైక్లింగ్ వలన మనిషిలోని అన్ని అవయవాలకు సరైన వ్యాయా మం లభించి ఆరోగ్యం వృద్ధి చెందుతుందన్నారు. సైక్లింగ్ వలన కాలుష్యం వెలువడదని, దీంతో ప్రకృతి సైతం సురక్షితంగా ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన ప్రతినిధులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మునింద్ సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో సైక్లింగ్‌పై పెరుగుతున్న ఆసక్తికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. పోటీలలో 50 కిలోమీటర్ల విభాగంలో పంజాబ్‌కు చెందిన హార్షవీర్‌సింగ్, మహారాష్ట్రకు చెందిన పూజా బబన్ డనోల్ మొదటి స్థానంలో నిలిచారు. ప్రొఫెషనల్ రోడ్‌రేస్ 48 కిలోమీటర్ల పురుషుల విభాగంలో హార్ష వీర్‌సింగ్(పంజాబ్), నవీన్ జాన్ (కర్ణాటక), సూర్యతాతు (మహారాష్ట్ర), మహిళల విభాగంలో పూజాబబన్ డనోల్(మహారాష్ట్ర), స్వాతి సింగ్(ఒడిశా), హర్శితాజాఖా (రాజస్థాన్) విజేతలుగా నిలిచారు. ఈ కార్య క్రమంలో హెచ్‌సిఎల్ ప్రతినిధులు, సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటిపై వచ్చిన ఆరోపణలు..

# నిఘా వర్గాల ఆరా

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్‌ఎ మాగంటి గోపీనాథ్ మృతిపై ఆయన తల్లి, మొదటి భార్య సహా కుటుంబీకులు చేసిన ఫిర్యాదుపై ఓవైపు పోలీసులు విచారణ ప్రారంభించగా దీనిపై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. మాగంటి గోపీనాథ్‌పై జూబ్లీహిల్స్‌లో కొందరు ఆదివారం చేసిన ఆరోపణలపై పోలీసులు విచారణ చేబట్టగా నిఘా వర్గాలు అంతర్గతంగా సమాచారం సేకరిస్తున్నాయి. జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్‌ఎ మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంపై ఆయన కుటుంబీకులు చేస్తున్న ఆరోపణలు ఓవైపు సంచలనం రేపుతుండగా ఇందులోని నిజానిజాలను వెలికితీసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. జూబ్లీహిల్స్ నుంచి మూడుసార్లు ఎంఎల్‌ఏగా ఎంపికైన గోపీనాథ్ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడం తెలిసిందే. ఆయన ఎంఎల్‌ఏగా వున్నంత వరకు అనారోగ్యంతో మరణించే వరకు కుటుంబ విషయా ల గురించి ఎవరికీ పెద్దగా తెలియదనే చెప్పాలి. అయితే ఆయన చనిపోయాక జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నిక రావడం విదితమే. ఈ స్థానం నుంచి ఆయన రెండో భార్య సునీత బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేస్తుం డడం తెలిసిందే. అయితే హఠాత్తుగా గోపీనాథ్ మొదటి భార్య మాలినీ దేవి వా రి కుమారుడు తారక్‌తో పాటు ఆయన తల్లి మీడియా ముందుకు వచ్చి గోపీనాథ్ మరణంపై అనుమానాలు వున్నాయని ఏకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా విచారణకు డిమాండ్ చేశారు. దీనిపై గోపీనాథ్ తల్లి, మొదటి భార్య వారి కుమా రుడు ఆదివారం నాడు మరోసారి మీడియా ముందుకు వచ్చి బిఆర్‌ఎస్ నాయకులపై ఆరోపణలు చేశారు. గోపీనాథ్ మృతిపై విచారణ చేయాలని వా రు డిమాండ్ చేశారు. ఓవైపు వీరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడు తుండగానే ఫిలింనగర్‌లో గోపీనాథ్ బాధితులుగా చెపుకున్న కొందరు మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్‌ఏగా వున్న సమయంలో మాగంటి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. వీటిపైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, నిస్పక్షపాతంగా విచారణ చేయాలని వారు కోరారు. వీటన్నింటి నేపథ్యంలో నిఘా వర్గాలు గోపీనాథ్ మరణంతోపాటు ఆయన అనారోగ్య సమస్యలు, ఆసుపత్రిలో చికిత్స పొందిన వివరాలను ఆరా తీస్తున్నాయి.

# గోపీనాథ్ మరణం ఇంకా మిస్టరీయే..

## తల్లి మహానందకుమారి ఆరోపణ

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ కీలక పరిణా మం చోటుచేసుకుంది. తన కుమారుడైన మాగంటి గోపీనాథ్ మరణం మిస్టరీగా అనిపిస్తోందని ఆయన తల్లి మహానంద కుమారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎప్పుడు మృతిచెందారన్నది తల్లిగా తనకే తెలీదన్నారు. జూన్ 6వ తేదీన చనిపోయారా 8న చనిపోయారా? అన్నదీ సందేహంగానే ఉందని వివరించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చిన తర్వాతే గోపీనాథ్ మరణ వార్తను బయటకు చెప్పటం వెనక పరమార్థం ఏమిటో ఇప్పటికీ తెలియటం లేదన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో గోపీనాథ్ మొదటి భార్య మాలిని, ఆమె కుమారుడు తారక్‌తో కలిసి మహానంద కుమారి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మృతిపై ఆమె అనుమా నాలు వ్యక్తం చేశారు. గోపీనాథ్ 3 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై గొప్ప పేరు తెచ్చుకున్నారని, అలాంటి వ్యక్తి హాస్పిటల్‌లో ఉంటే ఒక్క రోజు కూడా తనను చూడటానికి టైమ్ ఇవ్వలేదని వాపోయారు. ఒక్క అటెండర్‌ను కూడా పెట్టలేదని గోపీనాథ్ జూన్ 8న చనిపోయారని కేటీఆర్ వచ్చిన అనంతరం గోపీనాథ్ మరణవార్తను బయటకు చెప్పారని ఆరోపించారు. లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో మొదటి భార్య, బిడ్డలు, తన పేరు కూడా లేదని మొదటి భార్య తో విడాకులు కూడా కాలేదని చెప్పారు. తాను గోపీనాథ్‌తో సునీత పెళ్లి చేయ లేదన్నారు. ఫ్యామిలీ సర్టిఫికెట్‌లో తమ పేరు లేదని వివరిం చారు. కేటీఆర్‌తో తనకు జరిగిన అన్యాయం గురిం చి చెప్పాలి అనుకుంటే ఆయన కూడా వినలేద న్నారు. ఇది డబ్బు సమ స్య కాదని మాకు గుర్తిం పు లేకనే ఇలా మీడియా ముందుకొచ్చామన్నారు. తల్లిగా ఎంతో బాధపడు




తున్నానని అన్నారు. సునీతకు టికెట్ ఇచ్చేట ప్పుడు కేటీఆర్ తనకు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు.

### మాకు గుర్తింపు లేదు : తారక్

తమకు లీగల్‌గా ఎలాంటి గుర్తింపు లేదని గోపీనాథ్ మొదటి భార్యకుమారుడైన తారక్ ఆవేదన వ్యక్తం చేశారు. 'అమ్మతో చట్టపరంగా విడాకులు కాలేదు. తారక్ అంటే ఎవరో తెలియ దన్న మాగంటి సునీత జూన్ 6వ తేదీన నాకు మొదటి సారి కాల్ చేశారు. ఎవరో తెలియకపోతే ఎందుకు ఫోన్ చేసినట్లు? గ్రాడ్యుయేషన్ దేకి రావాలని మానాన్న అనుకున్నారు. కానీ, ఇంతలోనే హఠాత్తుగా మృతిచెందారు. సునీత నాకు ఫోన్ చేసి నువ్వు ఇండియా రావాల్సి న అవసరం లేదు. రెజ్యూమ్ పంపితే కేటీఆర్ అంకుల్ కంపెనీస్‌లో జాబ్ ఇప్పిస్తామని చెప్పారని తెలిపారు. జూన్ 25వ తేదీన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అప్లై చేశారు. అప్పుడు అఫిడవిట్‌లో ఎవరి పేర్లు పెట్టారనేది నాకు తెలియదు. మా అమ్మ, నాన్నమ్మ, నా పేర్లను లీగల్ హెయిర్ సర్టిఫికెట్‌లో పెట్టాలి' అని కోరారు.

# మరో రూ.వెయ్యి కోట్ల రుణం

## రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ ఇండెంట్

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.వెయ్యి కోట్ల రుణానికి రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ఇందుకు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్లో వేలం వేయనున్నట్లు ఈ ప్రతిపాదనల్లో తెలిపింది. ఈ మొత్తాన్ని ఈ నెల 11వ తేదీ మంగళవారం నాడు నిర్వహించే ఈ వేలంలో పాల్గొని సేకరించనున్నట్లు వెల్లడించింది. ఓపెన్ మార్కెట్ రుణ సమీకరణలో భాగంగా ప్రభుత్వ సెక్యూరిటీ బండ్లను తనఖా పెట్టి 31 ఏండ్ల కాలానికి ఈ రూ.వెయ్యి కోట్లు తీసుకుంటామని ఆర్థికశాఖ ఇండెంట్ పెట్టినట్టు ఆర్బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.54,009 కోట్లు తీసుకుంటామని వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ నుంచి దాదాపు రూ.51,900 కోట్ల రుణ సమీకరణ చేసింది. వీటికి అదనంగా రుణం కావాలని మూడో త్రైమాసికం కింద రూ.9,600 కోట్లకు ప్రతిపాదనలు పంపించినట్టు రిజర్వ్ బ్యాంక్ క్యాలెండర్‌లో ప్రకటించింది. ఈ ప్రతిపాదనల్లో భాగంగా అక్టోబర్ 14 రూ.1,000 కోట్లు తీసుకోగా, ఈ నెల 4న మరో రూ.1,000కోట్ల రుణం పొందింది. తాజాగా ఈ నెల 11న మరో రూ.1,000 కోట్లు కావాలని ఇండెంట్‌లో పేర్కొంది.

# స్వీయ అవగాహనతోనే సైబర్ నేరాల అదుపు




సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి

## వాటి నివారణకు రాష్ట్రవ్యాప్త ప్రచారం: డిజిపి బి.శివధర్‌రెడ్డి

**హైదరాబాద్ (ముషీరాబాద్), నవంబరు 9, ప్రభాతవార్త:** సైబర్‌క్రైమ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండా లని, స్వీయ అవగాహనతోనే సైబర్ నేరాలు అదుపు చేయగలుగుతామని డిజీపీ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కవాడిగూడలోని జలవాయు విహార్ కమ్యూనిటీహాల్ నందు జాగృత్ హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్ నినాదంతో సైబర్ నేరాల నివారణకై చేపట్టిన సైబర్ క్రైమ్స్ అవగాహనా కార్యక్రమంను హైదరాబాద్ సీపీ వి.సి.సజ్జనార్‌తో కలసి డిజీపీ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సైబర్ సింబాలోగో, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించి, బ్యాడ్జీలను వాలెంటీర్లకు అందచేశారు. ఈ సంద ర్భంగా డీజీపీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ సాధారణ సమస్య కాదని, ఇది ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్‌కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే నేరాలు చేస్తున్నారని, ఎవరు ధనవంతులు, ఏ ప్రాంతంలో ఉంటారు, వారి వయస్సు వంటి అన్ని వివరాలు తెలుసుకుని, సులువుగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులు ప్రధాన లక్ష్యంగా మారుతున్నారని, వారిని ఫోన్లు చేసి భయపెట్టి, మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని, నేరాల నిరవారణకు సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

సైబర్ నేరాలను అదుపు చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో కనీసం ఒకరు సైబర్ మోసాల గురించి పూర్తిగా అవ గాహన కలిగి, సైబర్ సింబాగా ఉంటే సమాజం సురక్షి తంగా ఉంటుందని అన్నారు. సీపీ వి.సీ.సజ్జనార్ మాట్లా డుతూ సైబర్‌నేరాల బారిన పడి హైదరాబాద్ కమి షనరేట్ పరిధిలో ప్రతిరోజూ కనీసం కోటి రూపాయల వరకు పోగొట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల బలహీనతలను అంటే ఆశ భయం వంటి వాటిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు అనుమానాస్పద కాల్స్, లింక్స్, యాప్స్‌ను నమ్మవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడి యాలో అజ్ఞాత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచు కోవద్దని, సైబర్ మోసానికి గురైన వారు తక్షణమే 1930కి కాల్ చేసి, సమాచారం ఇవ్వాలని, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ (డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ డాట్‌సైబర్‌క్రైమ్‌డాట్ గావ్‌డాట్‌ఇన్) ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహనా కార్య క్రమంలో పాల్గొన్నవారితో సైబర్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అద నపు సీపీ(క్రైమ్స్) ఎం.శ్రీనివాస్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి.జోయల్ డేవిస్, డిసిపి (సైబర్‌క్రైమ్) ధార కవిత, అన్ని జోనల్ డిసిపిలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాటు బాంబు పేలి గాయాల పాలైన రెడ్డి రమేష్‌కు ఆర్థిక సాయం



విజయనగరం, నవంబర్ 9 ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కళాశీగా పని చేస్తున్న రెడ్డి రమేష్ నాటు బాంబు పేలుడులో తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను)కి సమాచారం అందించారు.



వెంటనే స్పందించిన శ్రీనివాసరావు, తన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ చేతుల మీదుగా మన్యం జిల్లా డాక్టర్ రామ్మోహన్ నాయుడు హాస్పిటల్‌లో చికిత్స బాధిత రమేష్‌కు ఆదివారం రూ.50,000ల ఆర్థిక సాయం అందించారు. సిరమ్మ మాట్లాడుతూ, రమేష్ పరిస్థితి చూసి ఎంతో చలించిపోయానని, అతనికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా యాదవ కార్తీక సమారాధన వనభోజనం మహోత్సవంకు ఏర్పాట్లు

విజయనగరం, నవంబర్ 9 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా యాదవ సంక్షేమ సంఘం, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా యాదవ కార్తీక సమారాధన వనభోజనం మహోత్సవం వేడుకలను భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యాదవ సంక్షేమ సంఘం, జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ యాదవ్ తెలిపారు. విజయనగరం నుంచి గొట్లాం వెళ్లే మార్గంలో ఆర్కే టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న మామిడి తోటలో వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంనకు రాష్ట్ర బీసీవై అధినేత బోడె రామచంద్ర యాదవ్ మరియు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు లాక వెంగళరావు, రాష్ట్ర పోరాట కమిటీ అధ్యక్షులు మేకల రాముల యాదవ్, ఎమ్మెల్సీ నత్తు శ్రీరాములు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల యాదవ నాయకులు, విజయనగరం జిల్లా నలుమూలల నుండి యాదవు కుల నాయకులు అందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ ఏర్పాట్లు చేయుచున్నారు కావున ఈ కార్యక్రమానికి యాదవులందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. భవాని భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు, శివమాల భక్తులచే ప్రత్యేక పూజా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తప్పెటగుళ్ళు కోలాటం, సంగిడి రాయి పోటీలు సంస్కృత కార్యక్రమా లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదవ్ వివాహ పరిచయ వేదిక కూడా ఏర్పాటు చేయడమైనది. కావున జిల్లాలో యాదవులందరూ ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకుంటారని కోరారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయమునకు నూతన ధర్మకర్తల మండలి



గరుగుబిల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త: పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసి యున్న స్వయంభు క్షేత్రం ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయమునకు నూతన ధర్మకర్తల మండలిని రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి ప్రతిపాదించిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియామక ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. మొత్తం 11మంది సభ్యులను నియమిస్తూ అందులో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు. ఈ దినం గౌరవ శాసన సభ్యులు ధర్మకర్తల మండలి బోర్డు నియామక ఉత్తర్వులు కాపీని పత్రిక ముఖంగా విడుదల చేసినారు. నూతనంగా నియమించబడిన ధర్మకర్మండలి బోర్డు చైర్మన్, సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నియమింపబడిన ధర్మకర్తల మండలి సభ్యులు అందరూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలో ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం జరుగుతుందని జగదీశ్వరి చెప్పితిరి. ఆలయ కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్, జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు, సంతోషపురం సర్పంచ్ అంబటి తవిటి నాయుడు, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అక్కెన మధుసూదనరావు, కాబోవు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, సంతోషపురం ఎంపిటిసి, సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీకృష్ణమూర్తి నాయుడు పాల్గొనిరి.

## మెడికల్ ప్రైవేటీకరణ ప్రజా వ్యతిరేక ఉద్యమాన్ని విజయవంతం చేయండి : జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



మెరకముడిదాం, నవంబర్ 8, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిర్వహించు ప్రజా వ్యతిరేక ఉద్యమం విజయవంతం చేయాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీని వాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నబంటుపల్లిలో వైస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల విశ్వే శ్వరరావు మిల్లు ఆవరణలో వైస్సార్ సీపీ పార్టీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మజ్జి శ్రీనివాసరావు పాల్గొని పార్టీ నేతలతో కలసి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యకర్తలను, నేతలను ఉద్దేశించి జడ్పీ అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడు తుందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే భాద్యత వైసిపి నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీ నేతలు తాడ్డి వేణుగోపాల రావు, శిరువూరు వెంకటరమణ రాజు, బూర్లె నరేష్ కుమార్, కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, సర్పంచులు పెనుమజ్జి అప్పలనారా యణ, అట్టాడ దేవదాస్, ఎంపీటీసీ చందక.చిరంజీవి నాయుడు, సర్పంచ్ ప్రతినిధులు పప్పల కృష్ణమూర్తి, ఎస్ సీతారామరాజు,బొత్స మోహన్ రావు, చిన బంటుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పల్లి కృష్ణమూర్తి నాయుడు, ఎస్ శ్రీనివాసరావు, గిడిజాల సింహాచలం,సరిది గోవింద పలువురు నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొప్పడాంలో ఉత్సాహంగా మన ప్రజలతో ఎమ్మెల్యే



నెల్లిమర్ల, నవంబర్ 9, ప్రభాతవార్త: బొప్పడం గ్రామపంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసు కుంటానని ఎమ్మెల్యే లోకం నాకు మాధవి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని బొప్పడాం గ్రామంలో జరిగిన "మన ప్రజలతో – మన ఎమ్మెల్యే" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బొప్పడాం గ్రామంతో పాటు ఆ పంచాయతీ మధుర గ్రామం బుచ్చన్నపేటలో పర్యటించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకట రమణ, కరుమజ్జి గోవిందరావు, అంబల్ల సత్యనారాయణ, అంబళ్ల అనసూయ, అంబల్ల అప్పలనాయుడు, పతివాడ గోవిందరావు, గదల అచ్చం నాయుడు, సర్పంచ్ అంబల్ల కిరణ్ కుమార్, కోరాడ రమేష్, దుర్గాసి శేఖర్, వివిధ శాఖల అధికారులు, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో కూటమి కళ్ళు తెరిపించాలి..



చీపురుపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం తో కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపుని చ్చారు. ఆదివారం చీపురుపల్లి మండలంలోని పేరుపి కరకాము పంచాయతీల పరిధిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజల నుండి సంతకాలను సేకరిస్తూ మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న దోపిడీ పైన ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసి ప్రైవేట్ వాళ్లకి కట్టబెట్టాలని తద్వారా సొమ్ము చేసుకోవాలని,కూటమినాయకులు చూస్తున్నారని జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, చీపురుపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు అన్నారు. సర్పంచ్ కోరాడ పృధ్వీరాజ్, జమ్ము సావిత్రి, ఎంపీటీసీ కరణం చిన్నం నాయుడు, గంగుబిల్లి తౌడూ,జమ్ము సునీల్, అప్పా రావు, ఇజ్జిపురపు అప్పల నాయుడు, మురళీ, రాజారావు, అప్పన్న, పతివాడ శ్రీను, పిసిని శ్రీను, మీసాల చంద్ర, మీసాల రమణ, పంచాయతీలో గల వైసీపీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## సందడిగా వైశ్యుల పిక్నిక్..

గజపతినగరం, నవంబర్ 9, ప్రభాతవార్త: గజపతినగరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మరుపల్లి గ్రామ సమీపాన గల ఓ తోటలో జరిగిన నియోజకవర్గ ఆర్యవైశ్యుల పిక్నిక్ సందడిగా జరిగింది. సంఘ పెద్దలు కొల్లా సాంబ మూర్తి, ఆరిశెట్టి రాజా, పూసర్ల మోహన్, బద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ పిక్నిక్ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పిఏసి సభ్యులు, మాజీమంత్రి పడాల అరుణ, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, ఏ. ఎం.సి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మక్కువ శ్రీధర్ గంట్యాడ శ్రీదేవి, శ్రీరామ్ రెడ్డి రామ్కుమార్ ,వైకుంఠ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయులు అరెస్ట్



కురుపాం, నవంబర్9 ప్రభాతవార్త. పేకాట ఆడుతున్న12 మందిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి. నారాయణరావు తెలిపారు. ఆదివారం కురుపాం మండలం పరిధి లోగల సింగుపురం గ్రామం పరిసర ప్రాంతంలో 12 మందిని పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి దగ్గర నుండి రూ.68, 920 నగదుని స్వాధీనం చేసుకొని సీజు చేసినట్లు తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎల్విన్ పేట సి. ఐ హరి ఆధ్వర్యంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం ఎస్ ఐ లు నారాయణరావు సిబ్బంది పాల్గున్నారు.

## ధాన్యం దళారీలకు అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారా?



మక్కువ నవంబర్ 9 ప్రభాతవార్త: మండలం శాంతేస్వరంలో రైతులు యంత్రాలతో కొయించి నూర్పు చేసి రోడ్డుపై ఆరబెట్టి నిల్వచేసుకోలేక వ్యాపారస్తులుకు అమ్ముకుంటున్న ధాన్యాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు పరిశీలించారు. గంగు నాయుడు మాట్లాడుతూ రైతులు ధాన్యం యంత్రాలతో కోయించి రోడ్లపై ఆరబెట్టి వ్యాపారస్తులకు అయిన కాడకి కమ్ముకుంటున్నారని ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకపోవడం రైతులపై నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఎందుకు ధాన్యం అమ్ముకుంటున్నారని రైతులని అడగ్గా తుఫాను హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో ఎండిన ధాన్యాన్ని అమ్ముకోకపోతే ఇళ్ల వద్ద దాచుకునే పరిస్థితి లేదని రోడ్లు పైనే ఉంచాలని, వుంచుకోలేక ఎంతో కొంత కు అమ్ముకోవాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని రైతులు తెలిపారని గంగు నాయుడు చెప్పారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను కదిలించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించండి : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



తెర్లాం, నవంబర్ 9, ప్రభాతవార్త: గ్రామాల్లో ప్రజలకు సైబర్ మోసాలపైన, వాట్సాప్ కాల్స్ పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదివారం జిల్లా పోలీస్ సూపర్ండెంట్ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఆదివారం తెర్లాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ చుట్టూ నిశతంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ కేసులలో నిల్వ ఉన్న మోటార్ సైకిల్‌ను వారికి తెలియజేసి సత్వరం పంపిణీ చేసే విధంగా చేయాలని పోలీస్ స్టేషన్ ఎస్సై సాగర్ బాబుకు తెలిపారు. ఎస్సై సాగర్ బాబు పనితీరుపై, పోలీస్ స్టేషన్ పరిశుభ్రంగా ఉన్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి, రూరల్ సీఐ కే.నారాయణ రావు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## కోనూరు రహదారిలో మొక్కలు తొలగింపు చర్యలు చేపట్టిన ఎస్ఐ



గరివిడి నవంబర్,9 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మండలం లోని కోనూరు రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను గరివిడి ఎస్సై బి.లోకేశ్వరరావు తొలగింపు చర్యలు చేపట్టారు. జెసిబి యంత్ర సాయంతో రహదారి కిరువైపులా మొక్కలు తొలగించి రహదారి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే జిల్లా ఎస్పీ సూచనలు మేరకు రోడ్డు ప్రమాదం జరిగే ప్రాంతాలలో ప్రమాదాలు నివారణ చర్యలు చేపడుతున్నామని ఎస్సై పేర్కొన్నారు. హెల్మెట్ విధిగా ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు.

## సందడిగా జనసైనికుల పిక్నిక్



లక్కవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త: లక్కవరపుకోట మండలం జన సైనికులు కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే వన భోజనాల కార్యక్రమం (పిక్ నిక్)ఎల్ కోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ కోట సమీపంలో గల ఖాశీ పట్టణం గ్రామ సమిపంలోగల నదీ పరివాహక ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పిక్నికు హాజరై సందడి చేస్తూ తమ ఐక్యతనుచాటు కున్నారని అలాగే జనసేన పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నట్లు అధ్యక్షులు ఫిరోజ్ తెలిపారు. జనసేన నాయకులు సూర్యనారాయణ, అయితే రెడ్డి శివాజీ, పరమేష్, రఘు, గుడిసె సతీష్, జామిరాజు, సీతారాంపురం రాజు, మండలంలోని ఇతర గ్రామాల జన సైనికులు పాల్గొన్నారు.

## జిన్నాం హైస్కూల్ విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ

### స్పాన్సర్ చేసిన సాయి సిద్ధార్థ కళాశాల



గజపతినగరం, నవంబర్ 9 (ప్రభాతవార్త): మండలంలోని జిన్నాం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు స్థానిక సాయి సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ సీరంరెడ్డి చంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో తయారు చేయించిన ఐడి కార్డులను జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఏ. రామారావు పంపిణీ చేశారు. స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపీసి రామారావు పాల్గొని 319 మంది విద్యార్థులకు ఐడి కార్డులు అందజేశారు. ఈ విధంగా ముందుకు వచ్చి తన ఉదారతను చాటుకున్న చంద్రశేఖర్ను ఏపీసీ రామారావు అభినందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొంచాడ సన్యాసినాయుడు, ఉపాధ్యాయులు రవిశంకర్, లాల్ బాబు, ఉపాధ్యాయులు, సర్పంచ్, ఎంపీటీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జగన్నాథ రావు



విజయనగరం, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బీసీ –ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా నెల్లిమర్ల తహసిల్దార్ కార్యాలయం ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ వివిఆర్ జగన్నాథ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయనగరంలో జిల్లా యూనిట్ కార్యవర్గ ఎన్నిక రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పక్కి భూషణ్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఎన్నికకు పరిశీలక్ల కులుగా రాష్ట్ర కోశాధికారి వై.శంకర్‌రావు ఎన్నికల అధికారిగా సంఘ లీగల్ అడ్వైజర్ పి.రామచంద్ర రావు వ్యవహరించారు. 15 శాఖలకు చెందిన 15 మంది నామినేషన్లు వేయగా, అందులో అధ్యక్షత స్థానానికి డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాథరావు (రెవెన్యూ), కార్యదర్శిగా ఎం.ఆదినారాయణ ((ట్రెజరీ) కోశాధి కారిగా ఎస్. బంగారు రాజు( రిజిస్ట్రేషన్), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఏ.బలరాం నాయుడు ( కో–ఆపరేటి వ్), ఆర్గనైజ్ సెక్రటరీగా బి.శ్రీనివాసరావు (ఎడ్యుకేషన్) ఉపాధ్యక్షులుగా పంచాయతీరాజ్ నుంచి. కె.నరేంద్ర (పంచాయతీ రాజ్), కారుకొండ.పాపారావు( ఫారెస్ట్) డాక్టర్ ప్రవీణ్ కుమార్ (ఏపీఎస్ఆర్టీసీ), ఎం.ఎస్‌గౌరీ దేవి (వెటర్నరీ). కె.పి నాయుడు (ఆర్ అండ్ బి), పంచాయతీ సెక్రెటరీ పి..శివరామకృష్ణ ఎన్నికయ్యారు. అలాగే జాయింట్ సెక్రటరీగా పతివాడ శ్రీనివాసరావు (పోస్టల్), బి.మోహన్ నాయుడు (బిఎస్ఎన్ఎల్), జ్యూడిషల్ నుండి సి.ఎన్ శేఖర్. వెంకటరావు (దేవాదాయ), ఎం.తాతయ్యలు (ఏపీఎస్ఆర్టీసీ కండక్టర్) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.బాలభాస్కర్, శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధ్యక్షులు డి.చక్రపాణి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఏపీజీఈఏ రాష్ట్ర సెక్రెటరీ ఎల్..వి. యుగందర్ హాజరయ్యారు. నూతన కార్యవర్గ ప్రతినిధులను అభినందించారు.

## ఉల్లాసంగా రామలింగేశ్వర దేవాంగ సంఘ వనభోజన కార్యక్రమం



గరివిడి నవంబర్,9 ప్రభాత వార్త: గరివిడి చౌడి రామలింగేశ్వర దేవాంగ సంఘ వనభోజన కార్యక్రమం ఉల్లాసంగా సాగింది. కుటుం బీకులు ఆటపాటలతో ఆద్యంతం కార్యక్రమం ఉత్సాహం జరిగింది. సిరి ఈవెంట్ క్లబ్ ట్రాక్ ఆర్కెస్ట్రా సంఘ సభ్యులను అలరించింది. 15 మంది కళాకారులు సిరి ఈవెంట్ క్లబ్ అధినేత ఉప్పు శ్రీనివాసరావు నేతృత్వంలో తమ ప్రతిభను ప్రదర్శించారు. సభ్యులు నృత్యాలతో వనబోజన మహోత్సవానికి కొత్త శోభ తెచ్చింది. కాగా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మాజీ ఎంపీపీ పైల బలరాం, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకట రావు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్. సురేష్, గరివిడి పట్టణ టిడిపి అధ్యక్షుడు తూట శ్రీను,జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని వనభోజన ఉత్సవాలు ఆత్మీయులు కలయికకు వేదికగా నిలుస్తాయన్నారు.

## సైబర్ క్రైమ్‌పై ఉక్కుపాదం



బొబ్బిలి నవంబర్ 9 ప్రభాతవార్త: సైబర్ క్రైమ్‌కు ఉక్కు పాదం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో ఉన్న పోలీస్ స్టేషన్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో గంజాయి తాగిన అమ్మిన రవాణా చేసిన వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. సైబర్ క్రైమ్ ఫై మేము తక్షణమే చర్యల చేపడతామని వాటిని అవగాహన కలిగి ఉండాలని ఫోన్ కాల్ వస్తే వారికి లొంగిపోకూడదని వెంటనే పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని అన్నారు. బొబ్బిలిలో పోలీసులు పనితీరు చక్కగా ఉందని అన్నారు ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించామని అన్నారు. తాగి డ్రైవింగ్ చేసిన వారిపై కఠిన శిక్షలు విధించేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు ఏడు సంవత్సరాల ఉన్న క్రైమ్ కేసులకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉందని అన్నారు దానిని తప్పక పాటించాలన్నారు .డిఎస్పి భవ్య రెడ్డి సిఐ కె సతీష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు మండలంలో దిబ్బ గుడ్డివలస గ్రామంలో పల్లె నిద్ర చేస్తామని అక్కడ ఉన్న సమస్యలపై స్పందించి చర్యల చేపడతామని అన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఎల్ కోటలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి పూజలు



లక్క వరపు కోట నవంబర్ 9 ప్రభాతవార్త: లక్క వరపు కోట మండల కేంద్రంలో గల గవర వీధిలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజా మందిర ఏర్పాటు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేశారు ఈ పూజా మందిరంలో ఆదివారం వైభవంగా పూజలు నిర్వహించి భక్తులకు భార్య అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు తరలి వెంకటరమణ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆరాధ్యయము ఆరాధ్య దైవమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మానవాళి మంచి కోసం భవిష్యత్తును ఊహించి ముందుగా చెప్పగలిగినగొప్ప గొప్ప తపస్వి అని అలాగే సమాజంలో పేరుకు పోయిన మూఢనమ్మకాలు మూఢాచార నిర్మూలన కోసం ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే "బొత్స" డిమాండ్



గజపతినగరం, నవంబర్ 9,ప్రభాతవార్త: తమ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈనెల 12 తేదీన ప్రైవేటీకరణకు నిరసనగా చేపట్టనున్న "ఉద్యమ ర్యాలీ" పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన నియోజకవర్గంలో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సిపిఐ, సిపిఎం పార్టీలతోపాటు పలు పార్టీల మద్దతుతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహిందుమార్, ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, కృష్ణార్జునులు, వెంకటరమణ, పి.ఎస్. ఎన్ మూర్తి, మండల సురేష్, ఫణీంద్రుడు, కర్రీ రామునాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాడాంలో పంట కోత ప్రయోగం

మెరకముడిదాం, నవంబర్ 9,ప్రభాతవార్త: మండలంలో బాడాంలో యూనిట్ ఇంచార్జ్ కళావతి ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగాలు చేపట్టారు. రైతులు విజినిగిరి వెంకటేష్, బలగ నరసింహ మూర్తి పంట పొలాల్లో సి.సి.ఇ.5 ఇంటు 5 విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేపట్టారు. ఐసిఆర్‌వి ఎస్.సుబ్బలక్ష్మి, సంతోషి, పరమేష్, రమేష్, సాయిరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 38 మంది ఎంపిక



నెల్లిమర్ల, నవంబర్ 9, ప్రభాతవార్త: మండలంలోని కొండ వెలగాడ గ్రామంలో ఈనెల 14వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే విజయనగరం జిల్లా జట్టు ఎంపికలు అదే గ్రామంలో ఆదివారం జరిగాయి. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో బాలబాలికల హాజరయ్యారు. వీరి ప్రతిభను పరీక్షించి 20 మంది బాలురను, 18 మంది బాలికలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి చల్లా రాము ఒక ప్రకటనలో తెలిపారు. వీరంతా వివిధ కేటగిరీలలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు, అంతర్జాతీయ పోటీల పతక గ్రహీత వల్లూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గొంగాడవలసలో రక్త పరీక్షలు



బొబ్బిలి నవంబర్ 9 ప్రభాతవార్త: మండలంలో గొంగాడవలస గ్రామంలో అతి తక్కువ ఖర్చుతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఆ గ్రామ యువకుడు గ్రామ సమితి ఆధ్వర్యంలో 5000 రూపాయలకు కావలసిన పరీక్షలు 1499కే చేశారు. ఆదివారం గ్రామంలో గొంగాడ శంకర్రావు ఆధ్వర్యంలో 87 టెస్టులు మొత్తం ప్రత్యేక ఆఫర్తో 1499 రూపాయలకే 60 మంది కి రక్త పరీక్షలు చేసి వారందరికీ రోగ నిర్ధారణ తెలియజేయడం ప్రత్యేక అభినందనలు గ్రామస్తులు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్ కే రంగారావు మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకటప్ప నాయుడు అభినందించారు.విశాఖకు చెందిన రెడ్డీస్ లిపి లేబరేటరీ ఆధ్వర్యంలో 87 టెస్ట్‌లు నిర్వహించడం ఆనందంగా ఉందని శంకర్రావు అన్నారు.

## వైభవంగా శ్రీ పరదేశమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



లక్కవరపుకోట నవంబర్ 9 ప్రభాతవార్త: మండలంలోని రంగారాయపురం గ్రామంలో గల గ్రామదేవత శ్రీ పరదేశమ్మ తల్లి ఆలయ 23వ వార్షికోత్సవం ఆదివారం ఆలయ నిర్వాహకులు నరసయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో క్రమం తప్పకుండా అమ్మవారి వార్షికోత్సవంతో పాటు వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్న ఆచారంగా నరసయ్య కుటుంబ సభ్యులుకరెడ్ల సురేష్ రామ్మూర్తి రాంబాబుతెలిపారు.

## ఒకే కుటుంబంలో నాలుగు ప్రతిభా పుష్కరాలు




దత్తరాజేరు, నవంబరు 9, ప్రభాతవార్త: మండలంలోని సికార్గంజి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములకు ఒకే సన్మాన సభలో ప్రతిభా పురస్కారాలు లభించాయని అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు దేవరపు ఈశ్వరరావు తెలిపారు విజయనగరం జిల్లా శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రతిభా పురస్కారాల్లో శ్రీకాకుళం జిల్లా కమిషనర్ పీవీడి ప్రసాద్ చేతుల మీదగా దేవరపు ఈశ్వరరావు దుర్గాప్రసాద్ సురేష్ లోకేష్ చెందిన ప్రతిభావంతులకు ప్రతిభా పురస్కారాలు అందుకున్నామన్నారు 2025 మెగా డీఎస్సీలో ఈశ్వరరావు మూడు ఉద్యోగాలు సాధించాడు ఇంటర్మీడియట్ లో దుర్గాప్రసాద్ 90 శాతం మార్కులతో ప్రతిభ కనబరిచాడు సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతిభ చూపిన సురేష్ కు సేవా పురస్కారం లభించింది లోకేష్‌కు 10వ తరగతిలో 90% మార్కులతో ప్రతిభను కనబరిచారు ఒకే కుటుంబంలో నలుగు రుకు ప్రతిభా పురస్కారం పొందడం గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు శాలివాహన సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు వీరికి అభినందనలు తెలియజేశారు.

## వినూత్న పద్ధతుల్లో పంటలు పండించాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



నెల్లిమర్ల, నవంబర్ 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి సెంచూరియన్ విశ్వవిద్యాలయం దోహదపడాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పా టు చేసిన రెండో రైతు సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రైతులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్నారని అది లాభసాటిగా మారేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని విశ్వవిద్యాలయం రైతులకు అందించాలన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ మట్టి లేకుండా వ్యవసాయం, గాలితో పంటలు పండించడం వంటి అత్యధిక విలువైన పంటలు సాగు చేయవచ్చని అన్నారు. విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజు మాట్లాడుతూ ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి నాలుగేళ్లలోనే మంచి కోర్సులను ప్రవేశపెట్టడమే గాకుండా రైతులను ఉపయోగపడేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ పరిణామమన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నేత లోకం ప్రసాద్ వివిధ ల్యాబ్ లను విద్యార్థుల స్టాళ్లను తిలకించి అభినందించారు. మంత్రి చేతుల మీదుగా సిటి స్కాన్ మోడల్ ల్యాబ్, ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతుల మీదుగా మరో రెండు ల్యాబ్‌లను ప్రారంభించారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి విశ్వవిద్యాలయం అమలు చేస్తాన్న కార్యక్రమాల గురించి వివరించారు.

## చిన్న చిన్న తగాదాలకు కోర్టులను ఆశ్రయించవద్దు! మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్



గజపతినగరం, నవంబర్ 9,ప్రభాతవార్త: గ్రామాల్లో తలెత్తిన చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్ల, కోర్టులను ఆశ్రయించకుండా, గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవడం ఉత్తమమని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ .విజయ్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కాలంరాజుపేట గ్రామంలో జాతీయ న్యాయసేవ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న భూ తగాదాలు, ఇతరత్రా తగాదాలకు పోలీస్ స్టేషన్ల, కోర్టులను ఆశ్రయించడం వల్ల సమయము వృధాతోపాటు, ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే ప్రశాంతమైన జీవనాన్ని కోల్పోవలసి వస్తుందన్నారు. న్యాయ సహాయం కోసం తమకు దరఖాస్తు చేస్తే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బాల్యం నుండే క్రమశిక్షణ గల జీవనాన్ని నేర్పించాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలకు తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే .కిరణ్ కుమార్ నాయుడు ,సర్పంచ్ గేదెల ఈశ్వరరావు ,న్యాయవాది సాయి శేఖర్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్న రామచంద్రరావు

రాజాం, నవంబర్ 09 ప్రభాతవార్త:
రాజాం మున్సిపాలిటీ కమిషనర్‌గా రామచంద్రరావు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన రేపల్లెలో శాని టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై రాజాంకు వస్తున్నారు. ప్రస్తుతం మేనేజర్‌గా పని చేస్తున్న శ్రీనివాసరావు ఎఫ్ఎసి కమిషనర్‌గా కొనసాగుతున్నారు.

## ఎమ్మెల్యే 'కొండ్రు'ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్

రాజాం, నవంబర్ 9 ప్రభాతవార్త



రాజాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న ఆకురాతి రామచంద్రరావు మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను తన నివాసం విశాఖలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఏ అధికారైన బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజకీయ నాయకులను కలవడం ఆనవాయితీ. కానీ రాజాం నూతన కమిషనర్ మాత్రం ముందుగా ఎమ్మెల్యేను కలవడంతో రాజాం పరిస్థితులు, అలాగే స్థితిగతులను తెలుసుకునే విధంగా అభివృద్ధి పథంలో ముందస్తు చర్యలు కొనసాగిస్తారని తెలుస్తుంది. రాజాం మున్సిపాలిటీ చాలా సమస్యలతో నిండి ఉంది. ఆ సమస్యలను అధిగమించే తరుణంలో కమిషనర్‌గా తాను బాధ్యతలను చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## తపాలాశాఖ అభివృద్ధి యూనియన్ బలోపేతానికి కృషి

### డివిజన్ సెక్రటరీ శ్రీనివాసరావు వెల్లడి



సీతంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త
తపాలాశాఖ అభివృద్ధి యూనియన్ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని మన్యం జిల్లా భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ సెక్రటరీ రణస్థలం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట సామాజిక భవనంలో బిపిఈఏ. పి3.పి4. జిడిఎస్ సంయుక్త ద్వితీయ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవలు మరింత విస్తృతం చేయడానికి ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాస్య సాధనకు అనుగుణంగా పోస్టల్ సేవలు సిబ్బంది మరింత మెరుగుపరచాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ప్రెసిడెంట్ సెక్రటరీ, ట్రెజరర్, అలమండ రవిబాబు, శివరాం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త:
మండలం దంత గ్రామానికి చెందిన సాకిపల్లి సుందరమ్మ (62) ఆదివారం ఉదయం బస్సు ఢీకొని మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మృతురాలు సుందరమ్మ తన ఇంటికివచ్చిన బంధువులకు బస్సును ఎక్కించేందుకు గ్రామంలో గల కొత్తమ్మతల్లి ఆలయం వద్దకు రాగా కొత్తపల్లి నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అక్కడకు చేరుకొని రిటర్న్ చేస్తున్న సమయంలో వెనుక ఉన్న సుందరమ్మను డ్రైవర్ గమనించకపోవడంతో సుందరమ్మను ఢీ కొనడంతో తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ప్రభుత్వ అసుపత్రికి చికిత్స కోసం తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలు భర్త సూర్యనారాయణ ఐదేళ్ళ క్రితం మృతి చెందగా వివాహితులైన ఇద్దరు కుమార్తెలు నీలవేణి, రాములమ్మలు ఉన్నారు. రాములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు.

## భక్తులకు అసౌకర్యం లేకుండా సులభతర దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త:
కార్తీకమాసం పర్వదినం మూడో సోమవారం సందర్భంగా జిల్లాలోని వివిధ శైవక్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో, భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా యంత్రాంగంలోని కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన దేవాలయాలైన శ్రీముఖలింగం, ఉమా రుద్ర కోటేశ్వరాలయం, శ్రీఎండల మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీకూర్మం, అరసవల్లి వంటి ప్రముఖ శైవ, వైష్ణవ క్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో, క్యూలైన్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, చిన్నపిల్లలతో వచ్చే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. భద్రత, రవాణా, ఆరోగ్య సేవలు, శానిటేషన్ వంటి అంశాల్లో పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, దేవాదాయ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి నిర్విరామంగా పని చేయాలని సూచించారు. గత సంవత్సరాల అనుభవాలను పరిగణలోకి తీసుకొని, ఎక్కడా భక్తులకు ఇబ్బంది కలగకుండా మరింత మెరుగైన భద్రత, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

## పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్‌లో ప్రత్యేకంగా సెల్‌ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు 'మీకోసం.ఏపీ.జివోవి.ఇన్' వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## వైకాపా ప్రజా ఉద్యమం పోస్టర్ విడుదల

వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త:



పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమంనకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాజీ ఎమ్మెల్యే వి.కళావతిలు ఆవిష్కరించారు. ఆదివారం పాలకొండలోని ఎమ్మెల్సీ విక్రాంత్ స్వగృహం ఆవరణలో పోస్టర్‌ను విడుదల చేశారు. 12వ తేదీన జరగబోయే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అంతా పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాష్, కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, దుప్పాడ పాపి నాయుడు, పల్లా భానుతోపాటు తూముల లక్ష్మణరావు, నల్లి శివప్రసాదరావు, కరణం బాబ్జి, కరణం నానిబాబు, రణస్థలం రాంబాబు, చింత సంగం నాయుడు, శాసపు రాజగోపాల్, కరణం చినబాబు, బెజ్జిపురపు అప్పారావు, పాలవలస అప్పలనాయుడు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాట్ బజార్ కట్టారు...వృధాగా వదిలేశారు

### ప్రభుత్వ ధనం రూ.60 లక్షలు వృధా?

సీతంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త




హాట్ బజార్ పేరుతో ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ రూ.60 లక్షల రూపాయలు మేర వృధా చేశారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గిరిజనులు పండించిన ఉత్పత్తులను హాట్ బజార్‌లో పెట్టి అమ్ముకోవడానికి వీలుగా ఐకెపి ఆధ్వర్యంలో 12 హాట్ బజార్లు మంజూరు చేశారు. ఒక్కొక్క హాట్ బజారుకు 5 లక్షల రూపాయలు వెచ్చించారు. వీటిని నిర్మించి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వీటిని వినియోగంలోకి తీసుకు రాని పరిస్థితి ఉంది. హాట్ బజార్లు ఎందుకు నిర్మించారో అర్థం కావడం లేదని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడానికి ఇలా భవనాలు నిర్మించి వృధా చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఎ అధికారులు హాట్ బజార్లు వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి బాలుడు మృతి

కవిటి, నవంబర్ 9 ప్రభాతవార్త
కవిటి మండలంలోని కొజ్జిరియా జంక్షన్ సమీపంలో కల్వర్టు వద్ద ఇచ్ఛాపురం మండలం రత్తకన్న వద్ద నుండి జమేదారుపుట్టుగకు ఇటుకల లోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వలన బోల్తా పడింది. అందులో ప్రయాణం చేస్తున్న కార్తీక్ దాస్(16) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి తీవ్ర గాయాల పాలవ్వగా, ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చెయ్యగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడుది ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా హింజిలిఘాట్ గ్రామం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కవిటి ఎస్సై రవివర్మ తెలిపారు.

## అబద్ధపు హామీలతో ప్రజలను నట్టేట ముంచిన చంద్రబాబు

### దిమ్మిడిజోల, కల్లాడ రచ్చబండ కార్యక్రమంలో తిలక్




టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త:
అబద్ధపు హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నట్టేట ముంచి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజక వర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నందిగాం మండలం దిమ్మిదిజోల, కల్లాడ గ్రామాల్లో సర్పంచ్ మడపాల సంజీవరావు, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, నందిగాం శ్యామసుందరరావుల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాడ తిలక్ మాట్లాడుతూ పేదవాడికి విద్య వైద్యం దూరం చేసేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను సైతం ప్రైవేటీకరణకు చేసి తెలుగుదేశం నాయకులు దోచుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలు పైన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు చేస్తున్న అన్యాయాలపైన, అచ్చన్నాయుడు వైసిపి కార్యకర్తలపై చేస్తున్న కక్షసాదింపు చర్యలు, ప్రజలకు పెడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి హయాంలో కొండలప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చక్రవర్తి,మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణ రావు,వైఎస్ఆర్సీపీ జిల్లా నాయకులు కురమాన బాలకృష్ణారావు,సర్పంచ్‌లు బార్నాన బాబురావు,జద్యాడ జయరాం,పోలాకి మోహనరావు, తమిరి దేవేంద్రరావు, రేగల కూర్మారావు,అంబోడి విష్ణు,కొల్లి శ్రీరాములు, పద్ద బుల్లినాయుడు,టొంప రామారావు, నందిగాం మహేష్, సలాన ఈశ్వరరావు, సలాన సంజీవరావు, బాలకృష్ణ, ముకుందరావు, కృష్ణారావు, కొల్లి సుందరరావు, బార్నాన జోగారావు, వజ్జల శ్యాంసుందర రావు, బార్నాన బాలకృష్ణ, సూరారపు పోలయ్య, రాంబాబు,నారాయణరావు లూసేశ్వరరావు, నీలాపురం వెంకటరమణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెయ్యమ్మ తల్లి సంబరాలు ప్రారంభం



సంతబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త
మండలంలోని గోవిందపురంలో శ్రీ రెయమ్మ తల్లి సంబరాలు మొదటి రోజు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు ఉదయం అమ్మవారి తిరువీధితో సంబరాలు ప్రారంభించి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి రథాలు ఊరేగింపుగా బయలు దేరి ఆలయంకు చేరుకున్నాయి. సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, ప్రసాదరెడ్డి ఇలవేల్పు రెయ్యమ్మ తల్లి సంబరాలు మూడు రోజులు పాటు జరిపిస్తారు. ఈ సంబరాలు సందర్భంగా అమ్మవారి ఆలయం, గ్రామంలో ప్రధాన వీధులు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు.

## కొట్టుగుమడలో ఆధ్యాత్మిక శోభ

### ఉదయ భాస్కర్ స్వామి ఆధ్వర్యంలో అంబలం పూజ



వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త
ఆధ్యాత్మిక పరిమళాలతో మండలంలోని కొట్టుగుమడ గ్రామం గుమగుమ లాడింది. ఎటు చూసినా అయ్యప్ప స్వామిశరణు ఘోషతో గ్రామమంతా మారు మ్రోగిపోయింది. శనివారం రాత్రి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ స్వామి ఆధ్వర్యంలో అంబలం పూజ ఎంతో ఘనంగా జరిగింది. వందలాదిమంది అయ్యప్ప మాలధారణ గావించిన భక్తులు ఏంతో ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో అంబలం పూజను నిర్వహించారు. ప్రత్యేకంగా అయ్యప్ప పూజా మందిరాన్ని నిర్మించి అతి రమణీయంగా పూలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అరటి తూములతో ఎంతో చక్కగా మలిచి ఒక ప్రత్యేక అకృతులుగా తీర్చి శోభాయమానంగా ప్రార్థనా మందిరాన్ని తయారు చేశారు. భక్తి భావాలతో భజనలు, ప్రత్యేకమైన దైవభక్తి గీతాలను ఆలపించారు. కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన అంబలం పూజకు గ్రామ ప్రజలతో పాటు మండలంలోని పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారంతా అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడమే కాకుండా, మాలాధారణ గావించిన ఉదయ భాస్కర్ స్వామికి తమ ఆశీస్సులను అందజేశారు.

## పేదలకు అన్న వితరణ

ఆముదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త



కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెట్టెక్కి వలసకు చెందిన గున్ను వెంకటప్పారావు జ్ఞాపకార్థం భార్య ధనలక్ష్మి పేదలకు, అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంతో పాటు పండ్లు, వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) మాట్లాడుతూ దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకోవాలని కోరారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉన్న పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో గుర్తింపునిస్తాయని అన్నారు. కృత్విక్ ఫౌండేషన్ ద్వారా చాలా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బొనిగి గోవిందమ్మ, బోనిగి హరీష్, రాము, ఆనంద్, అన్నిపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎన్నారై ఆనంద్ ఆర్థిక సాయం

కవిటి, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని బొరివంక పంచాయతీ పరిధిలో గల బొగిడియపుట్టుగ గ్రామంలో నిమ్మాషిన మ్మ అమ్మవారి మిగిలి ఉన్న గుడి నిర్మాణం కోసం బోరివంక గ్రామానికి చెందిన ఆనంద్ రౌలో శనివారం రూ.36,000 లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని స్థానిక ఎంపీటీసీ సభ్యులు దుద్ది సతీష్ కుమార్ ద్వారా గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. గ్రామ పెద్దలు వెంకటేష్, బాసు, శిల్పి తిరుపతి తదితరులు పాల్గొని ఆనంద్ రౌలో సేవా భావాన్ని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధి, దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా సాలిన ఢిల్లీ



ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త
భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడిగా సాలిన ఢిల్లీరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక వికెపి ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా కోశాధికారి వల్లంపాటి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పార్టీలోకి చేరిన వాసుదేవరెడ్డిని కండువా కప్పి ఆహ్వానించారు.

## సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త
సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అన్నారు. స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కళాశాల ప్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఒక్కరికి 24 గంటల సమయం ఉంటుందని, సమయాన్ని వినియోగం చేసుకునే వారు విజేతలుగా నిలిచి ఉన్నత శిఖరాలు చేరుకుంటారని అన్నారు. డిగ్రీలోనే ప్రణాళికలు వేసుకుని లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరరెడ్డి, ఇన్‌చార్జ్ రాము, ప్రిన్సిపాల్ కె.సందీప్, జల్లు జయప్రకాష్, కె.వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ అందరి బాధ్యత

ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త



సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాండవ సంతోష్‌కుమార్ అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, జిల్లా కోఆర్డినేటర్ వనజ ఆదేశాల మేరకు ఈ నెల 16 వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తేలుకుంచిలో వైద్యశిబిరం, ఐక్యతా దినోత్సవం, పాదయాత్ర ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థ పదార్థాలు



సరుబుజ్జిలి, నవంబర్ 9 ప్రభాతవార్త
మండలంలో గ్రామాలలో పేరుకుపోతున్న చెత్తా చెదారం, వ్యర్థ పదార్థాలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వ్యర్థ పదార్థాలు కుళ్ళి దాని నుండి వెలువడే వాయువు దుర్గంధంతో అనారోగ్యాలకు గురవుతున్నారు. పంచాయతీలో నిధులు లేక చెత్తను తీసుకుపోయే కూలీలు గత మూడు నెలల నుంచి పనిచేయకపోవడంతో గ్రామాల్లో చెత్త పేరుకుపోతుంది. చెత్త తీసుకుపోయే కూలీలు పని చేయకపోవడంతో చెత్త నుండి సంపద కేంద్రాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. అధిక విజయాలతో నిర్మించిన చెత్త నుండి సంపద కేంద్రాలలో ఎలాంటి వర్మీ కంపోస్ట్ లేవని దీని ప్రయోజనం వ్యర్థమని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ వీధుల్లోనూ రహదారి పక్కన ఈ చెత్తతో గ్రామ అభివృద్ధి లోపంకు తావు చూపుతున్నాయి. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీముఖలింగంలో ఘనంగా బాలి యాత్ర

జలుమూరు, నవంబర్ 9 ప్రభాతవార్త



దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి బాలి యాత్ర అంగరంగ వైభవంగా శనివారం జరిగినది. మంగళ వాయిద్యాల మధ్య భక్తులు పూర్ణకుంభంతో వంశధార నదీమ తల్లికి స్వాగతం పలుకుతూ పురోహితులు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించినట్లు ఈవో టీ.ఏడుకొండలు తెలిపారు. అనంతరం హారతి ఇచ్చారు. శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి, ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ కేంద్ర మంత్రివర్యులు కిల్లి కృపారాణి, మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాసు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణమనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక ఎమ్మార్వో జే.రామారావు, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, టెక్కలి డి.ఎస్.పి డి లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీష్, నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది, పేరాడ తిలక్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ధర్మాన సోదరులు, స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. బందోబస్తు విషయంలో తీర్థ ఘాట్ ప్రాంతాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా బందోబస్తు నిర్వహించారు. అచ్యుతాపురం వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, సిబ్బంది ఉదయం నుండే భక్తులకు వైద్య సేవలు అందించారు.



**కంచిలి మండలం పోలేరు పంచాయితీ గంగాధరపురం గ్రామంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. 60 మంది స్వాములు పాల్గొన్నారు.**

**ప్రభాతవార్త-కంచిలి**

10-11 pg 9.ff.qxdo/p:10-11 pg 9.ff.qxd 1/1/02 7:23 AM Page 1





## సహజంగా మెరవండి!

పండుగల వేళ, పెళ్లి సమయాల్లో అమ్మాయిలకు మోము కాంతులీనాలంటే.. ముఖానికి మేకప్ తప్పనిసరి. అలాగని అందరికీ ఒకే తరహా నప్పదు. ముఖ్యంగా కొట్టొచ్చినట్లు కనబడే రంగులు, జిగేల్మనిపించేలా ఐడ్స్, బోల్డ్‌గా తీర్చిదిద్దిన పెదాలను కొందరు మెచ్చుకున్నారు. ఇలాంటివారికి కనీస మేకప్ చక్కని ఎంపిక. అందంగా మందంగా ఉండే ఫౌండేషన్‌కి బదులు టింటెడ్ మాయిశ్చరైజర్ని ఎంచుకోవాలి. ముఖ్యంగా ముక్కు, చెంపలు, నుదురు వంటి చోట్ల తక్కువగా రాసి... తడి స్పాంజ్‌తో బ్లెండ్ చేయాలి. తర్వాత కళ్లకింద కన్సీలర్ కొద్దిగా రాసి అంతటా పరవాలి. ఆపై కళ్లకు సన్నగా ఐలైనర్ గీయండి. ఐషాడోగా న్యూడ్, లైట్ బ్రౌన్షేడ్లను వేస్తే కళ్లెంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. చివరిగా బుగ్గలపై పీచ్ బ్లష్, పెదాలకు న్యూడ్, పింక్, కోరల్ లిప్స్టిక్ లు వేస్తే చాలు. సింపుల్గా, సహజంగా మెరిసిపోతారు. □

## పప్పుల్ని ఎందుకు నానబెట్టాలంటే?

ముందు పప్పుల్ని, కాయధాన్యాల్ని ఎందుకు నానబెడతాం? బాగా నానితే త్వరగా ఉడుక.. అంటారా? ఇది కరక్టే కానీ.. దీనివల్ల ఇవి త్వరగా జీర్ణమవడంతో పాటు.. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి బాగా అందుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు. మరి, ఇంతకీ ఏ పప్పును ఎంతసేపు నానబెట్టాలి? ఎలా నానబెట్టాలి? వంటి విషయాల గురించి తెలుసుకుందాం.



కంది, పెసర, శెనగపప్పులతో పాటు రాజ్మా గింజలు, కాబూలీ శెనగలు.. మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటాం. అయితే వీటిని వండుకునే ముందు కొన్ని గంటల పాటు నానబెట్టడం మనకు అలవాటే నిజానికి ఈ ప్రక్రియ వల్ల అవి త్వరగా ఉడకడంతో పాటు జీర్ణ వ్యవస్థకూ మేలు నిపుణులు చెబుతున్నారు. నానబెట్టడం వల్ల వీటిలో ఉండే ఫైట్స్ అంటే ఎంజైమ్ యాక్టివేట్ అవుతుంది. ఇది పప్పుల్లోని పోషకాల్ని శరీరం సులభంగా గ్రహించేలా చేస్తుంది. అంతేకాదు.. నానబెట్టే ప్రక్రియ వల్ల వాటిల్లోని అమాయిలేజ్ అనే సమ్మేళనం యాక్టివేట్ అయి.. పప్పులు, కాయధాన్యాల్లోని చిన్న పిండి పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. చేసి.. అవి త్వరగా జీర్ణమయ్యేందుకు సహకరిస్తుందట. ఫలితంగా కడుపుబ్బరం.. జీర్ణ సమస్యలకు దూరంగా ఉండొచ్చు అంటున్నారు నిపుణులు.

**ఎంతసేపు నానబెట్టాలి?** పప్పులు, కాయధాన్యాలు.. ఇలా ఒక్కో రకాన్ని బట్టి దాన్ని నానబెట్టే సమయం ఉంటుందంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. . పెసలు, మినుములు.. వంటి ముడిపప్పుల్ని 8-12 గంటల పాటు నానబెట్టాలి. 3.పెసర, కంది, శెనగ, మినపప్పు.. వంటి వాటిని 6-8 గంటలు నాననివ్వాలి. ఇక రాజ్మా, శెనగలు, కాబూలీ శెనగలు.. వంటి కాయధాన్యాల్ని 12-18 గంటలు నానబెట్టడం మంచిది. ఇక ఇంత సమయం లేదనుకునేవారు రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే వండుకున్నా సరిపోతుంది. చాలావరకు పాలిష్ చేసిన పప్పులే మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ వీటిలో కృత్రిమ రంగులు, పురుగులు పట్టకుండా కొన్ని పౌడర్లు కలుపుతారు. ఇక మెరుపు కోసం కొన్నింటి నైలాన్, మఖ్మల్, లెదర్ పాలిష్ కూడా చేస్తారు! ఇలాంటివన్నీ ఆరోగ్యానికి హానికరం. కాబట్టి వీటిని నానబెట్టే ముందు, వండుకునే ముందు బాగా శుభ్రం చేసుకోవాలంటు న్నారు నిపుణులు. ఈ కోసం.. కావాల్సిన పప్పును గిన్నెలోకి తీసుకొని 34 సార్లు చేత్తో నలుపుతూ నీటితో కడగాలి. ఆపై అడుగున బోసిన జల్లెడ లాంటి వాటిలోకి ఈ పప్పును తీసుకొని.. కుళాయి నీటి కింద మరోసారి కడగాలి. ఇప్పుడు గిన్నెలో పప్పు తీసుకుని నీళ్లు పోసి నానబెట్టాలి. .. తిరిగి వండుకునే ముందు మరో రెండుమూడు సార్లు కడగడం వల్ల వాటిపై ఉండే రసాయనాలు, పాలిష్ తొలగిపోతాయి. □

## 'ఆక్సిజన్ ఉమన్'గా సాయం చేస్తూ..

**కష్టాలు, విషాదాలు కొందరిలో భయాన్ని నింపితే... మరికొందరిలో జాగ్రత్తను పెంచుతాయి. కానీ సీతాదేవి అలాకాదు. 'నాకు జరిగిన నష్టం మరెవరికీ జరగొద్దు' అని అనుకున్నారు. కాబట్టే, ఆక్సిజన్ ఉమన్ అయ్యారు. పేదలు, అనాథలకు సాయపడుతున్నారు.**

చిన్నప్పుడు ఫుట్‌పాత్‌పైనే ఉండేవాళ్లం. నాన్న రైల్వే కూలీ. ఆరుగురు పిల్లలు. తన సంపాదనే మాకు ఆధారం ఒక్కోరోజు తినడానికి తిండిలేక నీళ్లు తాగి కడుపు నింపుకునేవాళ్లం. అలాంటి స్థితిలో ఉన్నా చుట్టూ ఉన్నవాళ్లకి సాయం చేసేది అమ్మ. అది చూస్తూ పెరిగిన నాకూ సాయం అలవాటుగా మారింది. మాది చెన్నై అమ్మ. నానమ్మ చదువుకున్నారు. దీంతో మమ్మల్నీ చదువుకోమని ప్రోత్సహించారు. కాబట్టే దూరవిద్య ద్వారా బీకాం పూర్తిచేశాను. తరవాత మా ఇంటి పరిస్థితులు మారినా వీధిలో ఆకలితో పడుకోవడం ఎంత నరకమో నాకు తెలుసు. కాబట్టే, 2002లో స్టేట్ విజన్ పేరుతో ట్రస్ట్ ప్రారంభించి... పేదలు, ఫుట్‌పాత్లపై నివసించేవారికి ఆహారం అందిస్తాం. వేడుకలు జరిగే చోటుకు వెళ్లి ఆహారం సేకరించడమే కాదు... కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు చేశాం. దీనికోసం సరకులు, విరాళాలు సేకరిస్తున్నాం.

**రోజంతా ఆస్పత్రి ముందే! ..** ఇలా సాగుతున్న మా సేవని దారి మార్చింది. అమ్మ కోవిడ్ బారిన పడింది. ప్రభుత్వాసు పత్రికి తీసుకెళ్తే ఎంత ఎదురు చూసినా బెడ్ దొరికింది. మరో ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు ఆక్సిజన్ దొరక్క ప్రాణాలు కోల్పోయింది. అమ్మ మరణాన్ని తట్టుకోలేక పోయా. ఆ పరిస్థితి మరెవరికీ రావొద్దు అనిపించింది. అందుకే ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సం ట్రేటర్లు సిద్ధం చేసుకున్నా. ఓ ఆటోలో వాటిని ఉంచుకుని అమ్మ చనిపోయిన ఆసుపత్రి ముందే ఉంచా. శ్వాస ఆడక ప్రాణాపాయ స్థితిలో వచ్చే రోగులకు ఇద్దరు వాలంటీర్ల సాయంతో రోజూ ఆక్సిజన్ అందించే దాన్ని. దీనికి రూపాయి కూడా బాధితుల నుంచి తీసుకోలేదు. ఇలా వందలమందిని కాపాడగలిగారు. వాళ్లందరిలో నాకు మా అమ్మే కనిపించేది ఎమర్జెన్సీకి మరో ఆటోని ఏర్పాటు చేశా. రోగులు ఎవరు సాయమడిగినా ఆ ఆటోలో కదిలేదాన్ని చచ్చుబడి చనిపోయిన వారిని శ్మశానానికీ తరలించేదాన్ని. అయినవాళ్లు భయపడితే స్వయంగా ఖననం చేసిన సందర్భాలు బోలెడు. దేశమంతా ప్రయాణిస్తూ వ్యాక్సిన్పైనా ప్రచారం కల్పించా. 'ఆటో అక్క'గా నేను చాలామందికి సుపరిచితమే.

**ఎప్పటికైనా సాధిస్తా ..** క్యాన్సర్ వంటివాటి బారిన పడ్డవారికి చికిత్సతోపాటు సరైన ఆహారమూ ముఖ్యమే. వారికి వైద్యపరమైన సాయంతోపాటు పిల్లలు, మహిళలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాం. అనాథలు, దివ్యాంగులు, నిరాశ్రయ మహిళలు, వృద్ధుల కోసం మూడు ఇళ్లను కలిగి ఉన్నారు. మా ఇంట్లో పిల్లలు 18ఏళ్లు వచ్చే వరకు ఉండవచ్చు. విద్య, ఉద్యోగావకాశాల విషయంలో వారికి సాయం చేస్తున్నాం. చెన్నై కమిషనర్ సాయంతో 'కావల్ కరంగల్' ప్రాజెక్ట్ కింద మతిస్థిమితం లేనివ్యక్తులు, అనారోగ్యం బారిన పడినవారు, నిరాశ్రయ వృద్ధులు, తప్పిపోయిన పిల్లలను పోలీసులు సాయంతో కాపాడి కార్పొరేషన్ ఆధీనంలో ఉండే ష్టాటర్ హోమ్ చేరుస్తుంది. పోలీసులతో కలిసి... తప్పిపోయిన వారిని వారి కుటుంబాల చెంతకు చేర్చడం, రాత్రిపూట ఆపదలో ఉన్నామంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఆశ్రయించే వారిని కాపాడటం వంటివీ చేస్తున్నాను. పేద విద్యార్థుల కోసం చెన్నైలో వలంటీర్ల సాయంతో తొమ్మిది ట్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇసున్నారు. నాకంటూ కొంత భూమి ఉంది. అందులో ఓ ఇంటిని నిర్మించాలి. సాయమడుగుతూ వచ్చిన ప్రతి ఒక్కరికీ నావంతుగా సాయపడాలన్నది నా లక్ష్యం. త్వరగా దాన్ని సాధించాలి. దీని కోసమే పెళ్లినీ కాదనుకున్నా. □




## కార్తిక ఫలశ్రుతి

కార్తీక మాసము ఉత్తమ మైనదని, అధికఫల దాయకమని, హరిహరాదులకు ప్రతికరమైనదని, కార్తీకమాస వ్రతము వలన ఎంతో మేలు కలుగుతుందని కార్తీక పురాణం చెబుతుంది. "ఈ మాసములో ధాన్యము, ఫలము, బంగారము, గృహము, కన్యా దానములు చేస్తే ఎంతో పుణ్య ములభిస్తుంది. ఈ నెల రోజులు ధనవంతుడైనా బీదవాడైనా సదాహరినామస్మిస్తూ, పురాణాలు వింటూ,



పుణ్యతీర్థములను సేవిస్తూ, ధర్మాలు చేసిన యెడల, వారికి పుణ్యలోకమబ్బును పుట 100 మంచి పురాణాలలో ఉన్నాను. మాసమంతా 30 రోజులు ధనం, ధాన్యం, ఫలం ఎవరైతే చేతనైతే దాన్ని పేదలకు దానం చేయాలని ఉంది. ఏ ఇంట్లోనైనా వివాహం కావలసిన యువతులుంటే ఇంటి పెద్దలకు వారి వివాహ విషయమై జాగ్రత్తపడి ఈ మాసంలో వారి వివాహం జరిపిస్తే మంచి జరుగుతుందని ప్రోత్సహిస్తుంది, సూచిస్తుంది. పేదలు, ధనికులు అందరూ ఈ మాసమంతా హరి నామస్మరణ చేశారు. దీని వల్ల మనసులోని లౌకిక వ్యవహారాల గందరగోళం సమసిపోయి మానసిక శాంతి కల్గుతుందని వేరేచెపాల్సిన పనేముంది? పుణ్య తీర్థాల దర్శనము ఎంత ప్రయోజకరమో శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పాడు కదా. వీటన్నిటివల్ల పుణ్యం వస్తుందని ఉంది. వేరే లోకాలు న్నాయో లేదో గాని అవన్నీ పాటిస్తే ఈ లోకమే స్వర్గంగా మారదా? పురాణ ఉద్దేశం మనుషులు మారాలన్నదే. □


## పాటించేద్దాం..



అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసేటప్పుడు కొద్దిగా ఉప్పు, నూనె వేసి మిక్సీ చేయాలి. అలానే రుబ్బాక కొద్దిగా నిమ్మరసం, పసుపు కలిపి ఫ్రిడ్జ్‌లో పెట్టుకుంటే ఎక్కువ రోజులు పాడవ్వకుండా ఉంటుంది. పప్పులు త్వరగా పురుగు పట్టకుండా ఉండాలంటే నిల్వ ఉంచిన డబ్బాలో నాలుగైదు వెల్లుల్లి రెబ్బలను సగానికి కట్ చేసి వేసుకోవాలి. □


## ఉసిరి దీపానికి స్టాండ్

కార్తికం శివుడికి ఇష్టమైన మాసం. అందుకే నెలంతా దీపాలు వెలిగించి స్వామిని కొలుస్తారు. శివమహాపురాణం ప్రకారం ఉసిరిని ఈశ్వర స్వరూపంగా భావిస్తున్నారు. అందుకే సకల శుభాలూ కలగాలని ఉసిరి దీపాన్ని వెలిగిస్తారు. ఈ కాయ లక్ష్మీదేవికీ అత్యంత ఇష్టమైనదే. అమ్మవారితోపాటు మహావిష్ణువు అనుగ్రహం కూడా పొందొచ్చనీ ఉసిరి దీపాన్ని పెడతారు. అయితే కాయ ఓ పట్టాన నేలమీద నిలవదు, దొర్లుతుంది. పైనా కింద కోసినా కొన్నిసార్లు ఇబ్బందే. దీనికి చెక్ పెడుతూ వచ్చినవే ఈ 'ఆమ్లా దియా స్టాండ్స్' కాయ నిలిచేలా భిన్న రూపాల్లో వస్తోంటే... కొన్ని పువ్వుల్లా ఉంటాయి. వీటికి ఉంటే సన్నని కాడకి కాయని గుచ్చితే సరిపోతుంది. ఏ కంగారు లేకుండా దీపం కింద పడుతుందన్న భయం పూజ చేసుకోవచ్చు. ఇంకేం మెచ్చిన డిజైని తెచ్చేసుకోండి మరి. □









# తెర



## 'రమణి కళ్యాణం' టైటిల్ లాంచ్

దీప్శిక, సూర్య వశిష్ట ప్రధాన పాత్రల్లో విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రమణి కళ్యాణం'. ఈరోజు చిత్రబృందం అధికారికంగా టైటిల్ లుక్‌ను లాంచ్ చేశారు. కిరణ్ అబ్బవరం, వశిష్ట, విజయ్ ఆంటోని, జి.వి. ప్రకాశ్ కుమార్, సామ్ సి.ఎస్, రంజిత్ జేయకొడి వంటి ప్రముఖులు టైటిల్ ని లాంచ్ చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రానికి సూరజ్ ఎస్ కురుప్ మ్యూజిక్ అందిస్తున్నారు. అరవింద్ తిరుకోవెల డీవోపీ, రవితేజ గిరిజాల ఎడిటర్. యువరాజ్ తేజ కాంద్రకోట, రామ్ జగదీష్, విజయ్ ఆదిరెడ్డి స్క్రీన్ ప్లేని అందిస్తున్నారు.

నటీనటులు: దీప్శిక, సూర్య వశిష్ట, శ్రీనివాస్ రెడ్డి, శ్యామతదితరులు.

## హీరోయిన్ని టార్గెట్ చేసింది ఆ వ్యక్తే!



యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్, కొన్ని రోజులుగా తాను ఎదుర్కొంటున్న ఒక సమస్యగురించి మాట్లాడుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్ సారాంశం ఏమిటంటే.. ఎవరో కొందరు గత కొన్ని రోజులుగా తన మార్ఫింగ్ ఫోటోలను పోస్ట్ చేస్తూనే ఉన్నారని, పైగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనికితోడు తనకు తెలిసిన వ్యక్తులను కూడా ఆ పోస్ట్‌లకు ట్యాగ్ చేశారని ఆమె రాసుకొచ్చింది. ఐతే, ఈ పోస్ట్‌లు చేస్తున్న వ్యక్తి గురించి తాజాగా క్లారిటీ వచ్చింది. తమిళనాడుకు చెందిన ఓ 20 ఏళ్ల అమ్మాయి దీని వెనుక ఉందని, ఆ అమ్మాయి అనేక నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సృష్టించి, అనుపమను లక్ష్యంగా చేసుకుందని తెలుస్తోంది. ఈ విషయం పై అనుపమ కేరళ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు ఆ అమ్మాయిని చాలా త్వరగా గుర్తించారు. ఐతే, ఆమె వయస్సు కేవలం 20 ఏళ్ళు కారణంగా.. ఆమె పేరును వెల్లడించకూడదని అనుపమ పోలీసులను కోరడం విశేషం.

## సంచలనంగా మీసాల పిల్ల సాంగ్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల 50 మిలియన్ల వ్యూస్ క్రాస్ చేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలుగు సినిమా మ్యూజిక్‌కి కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. హిట్‌మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం పండగ వాతావరణంలో, కుటుంబమంతా కలిసి చూసేలా ఉండే ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. మెగాస్టార్ చిరంజీవి తన సిగ్నేచర్ చార్మ్, ఎక్స్‌ప్రెషన్స్, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. ముఖ్యంగా నయనతారతో ఉన్న సీన్స్‌లో ఆయన టైమింగ్ ఫ్యాన్స్‌ని అలరించింది. ఉదిత్ నారాయణ్, శ్వేతా మోహన్ వోకల్స్ కట్టిపడేశాయి. ఆకట్టుకునే హుక్‌లైన్ తో ఈ సాంగ్‌ను సోషల్ మీడియాలో వైరల్ సెన్సేషన్‌గా మార్చేశాయి. సాహూ గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నిర్మిస్తున్న "మన శంకరవర ప్రసాద్ గారు" 2026 సంక్రాంతికి గ్రాండ్‌గా విడుదల కానుంది.

## నీల గా వస్తోన్న అనుష్క శెట్టి..

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి నటించిన మలయాళ చిత్రం కథనార్ త్వరలో రిలీజ్ కానుంది. జైసూర్య హీరోగా వస్తున్న ఈ చిత్రంలో అనుష్క నీల పాత్రలో నటిస్తోంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన క్యారెక్టర్ పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంటోంది. భారీ బడ్జెట్‌తో 3డీ టెక్నాలజీతో తెరకెక్కుతున్న ఈ సినిమాను 18 నెలల పాటు 212 రోజులు షూట్ చేసినట్టు టీమ్ తెలిపింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లిష్ సహా 15 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్న ఈ చిత్రం పౌరాణిక కథాంశంతో విశేష ఆకర్షణగా మారింది. అనుష్క శెట్టి నటించిన 'కథనార్ల'మూవీ 15 భాషల్లో విడుదల(ఫోటోలు) దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి అనుష్క శెట్టి మరోసారి భారీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## 'ఇరువురు భామల కౌగిలిలో'ప్రారంభం



దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో అచ్యుత్ చౌదరి దర్శకత్వంలో దీపా ఆర్ట్స్ శ్రీనివాస గౌడ్ నిర్మాతగా ఎంతో అట్టహాసంగా అతిరథ మహారథుల సమక్షంలో హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైన చిత్రం 'ఇరువురు భామల కౌగిలిలో'. పూజా కార్యక్రమాల అనంతరం దర్శకులు కె.రాఘవేంద్రరావు స్క్రిప్ట్‌ను నటీనటులు, దర్శక, నిర్మాతలకు అందచేశారు. 'కమిటీ కుర్రాళ్లు' ఫేమ్ త్రినా ద్ వర్మ హీరోగా, వైష్ణవి కొల్లూరు, మలినా హీరోయిన్లుగా అక్షర గౌడ కీలకపాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో ఎంతోమంది ప్రముఖ నటులు నటించనున్నారు. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరో హీరోయిన్లపై నిహారికా కొణిదెల క్లాప్‌నివ్వగా ప్రముఖ దర్శకులు బి.గోపాల్ కెమెరా స్విచాన్ చేశారు. ఫస్ట్‌షాట్‌కి ప్రముఖ దర్శకులు ఎ కోదండరామిరెడ్డితో పాటు నిర్మాత, కెమెరామెన్ ఎస్ గోపాల్‌రెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనున్న ఈ చిత్ర ఓపెనింగ్‌కి కమిటీ కుర్రాళ్లు దర్శకుడు యధు వంశీతో పాటు ఆ సినిమాలో నటించిన నటీనటులందరూ పాల్గొన్నారు. టిల్లు స్క్వేర్ దర్శకుడు మల్లిక్‌రామ్, దితరులు ఓపెనింగ్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ చిత్రానికి సంగీతం: శీను భీట్స్, డిఒపిఉ: శశాంక్ శ్రీరామ్, మాటల రచయిత- శ్రీధర్ సీపాన, ఎడిటర్- రాఘవేంద్ర వర్మ, లైన్ ప్రొడ్యూసర్- సౌజన్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- సాయిరామ్ దేవర్ల, ప్రొడక్షన్ డిజైనర్- షర్మిలా కొప్పిశెట్టి, కాస్ట్యూమ్స్- ప్రణతి, పి.ఆర్.ఓ-:శివమల్లాల, నిర్మాత- శ్రీనివాస గౌడ, దర్శకత్వం- అచ్యుత్ చౌదర.

## 'కలివి వనం'21న రిలీజ్

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్ గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర ట్రైలర్‌ను సీనియర్ జర్నలిస్టులు రవిచంద్ర, ఫణి, కేశవ చారి, సినీ జోష్ రాంబాబు, శివ మల్లాల, రాధా కృష్ణ ట్రైలర్ నవంబర్ 21 డేట్ రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరంచిత్ర నటుడు సమ్మెట గాంధీ మాట్లాడుతూ.. పరిసరాల మీద అంటే అడవిలో చెట్లు మనకు ఎంత ఉపయోగపడతాయన్న దాని మీద ఈ సినిమా చాలా బాగా తీశారు. మ్యూజిక్ డైరెక్టర్ మదీన్ ఎస్.కె మాట్లాడుతూ -ఏ ఎక్స్పెక్టేషన్ లేకుండా ఈ సినిమాకు వచ్చిన ప్రేక్షకులందరికీ ఈ సినిమా 100 నచ్చుతుందని ఆశిస్తున్నాను.

